ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

రాజమహేంద్రవరం fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

27-10-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 269 పేజీలు: 12 వెల: 8.00

మహారాష్ట్రలో పోటీకి 'ఆప్' దూరం

చట్టబద్ధతలేని భారతీయులను వెనక్కి పంపిన అమెరికా

5లో

## పెరిగిన ఉల్లి దిగుబడి



### గతేడాదికంటే మరింత అధికం

### సాంకేతిక సమస్యను త్వరగా పరిష్కరించాలి

### మార్కెటింగ్ అధికారులతో మంత్రి అచ్చెన్నాయుడు సమీక్ష

**సచివాలయం. అక్టోబరు 26. ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలలో క్రయవిక్రయాలు జరుగు ఈ నామ్ నందు గత వారం రోజులుగా సాంకేతిక సమస్య కారణంగా టెండరు జరుపుటకు ఇబ్బంది పరిస్థితుల దృష్ట్యా మార్కెటింగ్ శాఖ ఉన్నతాధి కారులతో రాష్ట్ర వ్యవసాయ మరియు మార్కెటింగ్ శాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు సమీక్షించి టెండరు విధానములో నెలకొన్న సాంకేతికసమస్యను పరిష్క రించి రైతులకు ఇబ్బంది లేకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కర్నూలు జిల్లాలో ఉల్లి గడ్డల పంట గత సంవత్సరం కంటే అధిక ఎకరాల్లో సాగు చేసి ఉన్నారని, ఆశించిన స్థాయిలో వర్షాలు కురవడంతో పంట దిగుబడి కూడా అధికంగా ఉందన్నారు. గత పది రోజులనుండి వర్షవిరామ పరిస్థితుల ప్రభావం వల్ల ఉల్లి పంటను ఎకకాలంలో పంట దిగుబడు లను కర్నూలు మార్కెట్ మార్డుకు అమ్ముకోటానికి అధిక సంఖ్యలో పంటను తీసుకు వచ్చారు. అయితే సాంకేతికసమస్య తలెత్త >>2

# టిడిపి ఓ రాజకీయ వర్సిటీ

### రాష్ట్ర వ్యాప్తంగా సభ్యత్వ నమోదును ప్రారంభించిన సిఎం చంద్రబాబు

### రూ. లక్ష చెల్లిస్తే పార్టీలో శాశ్వత సభ్యత్వం

### సభ్యులకు బీమా 2 నుంచి 5 లక్షలకు పెంపు

### కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమాలు



శనివారం టిడిపి సభ్యత్వ నమోదు చేసుకున్న చంద్రబాబు

**విజయవాడ,అక్టోబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ రాజకీయ విశ్వవిద్యాలయం వంటిదని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు, సిఎం చంద్రబాబునాయుడు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించారు. ఎన్టీఆర్ చిత్ర పటానికి నివాళులర్పించి తన సభ్యత్వాన్ని సిఎం చంద్రబాబు పునరుద్దరించుకున్నారు. రూ.లక్షకట్టిన వారికి శాశ్వత సభ్యత్వం అందించనున్నారు. రూ.100 చెల్లించి సభ్యత్వం తీసుకొన్న వారికి గతంలో రూ.రెండు లక్షలుగా ఉన్న ప్రమాద బీమాను రూ.5లక్షలకు పెంచారు. సభ్యత్వ కార్డు కలిగిన వ్యక్తి చనిపోయిన రోజే అంత్య క్రియలకు రూ.10వేలు అందించనున్నారు. కార్యకర్తల కుటుంబాలకు విద్య,వైద్యం,ఉపాధి కోసం పార్టీ సాయం అందిస్తోంది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ అనేక మంది నాయకులను రూపొందించిన తెలుగుదేశం పార్టీ అన్నారు. తెలుగు రాజకీయ నాయకుల మూలాలు తెలుగుదేశం పార్టీలోనే ఉన్నాయన్నారు. రాజకీయ కార్యకర్తల కోసం శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామ న్నారు. కార్యకర్తలను నాయకులుగా తీర్చిదిద్దేందుకు అనునిత్యం పని చేస్తున్నామన్నారు. వారి సంక్షేమం కోసం ముందుకువెళ్తామన్నారు. రాజకీయ కక్షలకు బలైన సంఘటనలు చాలా చూసా >>2

## వివిధ గ్రామ పంచాయతీలు, పట్టణాల్లో
# వీధి దీపాలకు రూ. 150 కోట్లు

### సమర్థ ఇంధన వినియోగంపై సిఎం చంద్రబాబు సమీక్ష

### 55వేల అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యుత్ స్టౌల వినియోగానికి నిర్ణయం



శనివారం ఎనర్జీ ఎఫిషియన్సీ కార్యక్రమాలపై సమీక్షలో సిఎం చంద్రబాబు


**విజయవాడ అక్టోబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఎనర్జీ ఎఫిషియన్సీ కార్యక్రమాలపై ఆ సంస్థ ప్రతినిధులు, అధికారులతో సిఎం చంద్ర బాబు నాయుడు సచివాలయంలో సమీక్ష చేశారు. రాష్ట్రంలోని వివిధ గ్రామ పంచాయతీల్లో వీధి దీపాల నిర్వహణకు రూ.100 కోట్లు పట్టణ ప్రాంతాలకు రూ.50 కోట్ల ను విడుదల చేయాలని సిఎం ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించారు. ఇంధన వాడకాన్ని తగ్గించేందుకు నూరు శాతం ఎల్ఇడి దీపాలను వినియోగించేలా చర్యలు తీసుకో వాలని అన్నారు. గత ప్రభుత్వం గ్రామ పంచాయతీలను పూర్తిగా నిర్వీర్యం చేయడంతో పాటు వీధి దీపాలు నిర్వహణకు చెల్లించాల్సిన బకాయిలను చెల్లించలేదన్నారు. సాంకేతికతను వినియోగించి వీధి దీపాల నిర్వహణను మానిటరింగ్ చేసి విద్యుత్ ఆదాకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎల్ఇడీ దీపాలు వినియోగించడం ద్వారా విద్యుత్ మిగులను 30 నుండి 60 శాతం వరకూ పెంచ వచ్చని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. గత తెలుగు దేశం హయాంలో చేపట్టిన బెస్ట్ పాలసీలను మళ్లీ అమల్లోకి తెచ్చి ఇంధన సామర్థ్యంలో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో ఉంచాలన్నారు.

రాష్ట్రంలోని 55వేల అంగన్వాడి కేంద్రాల్లో వంట గ్యాస్ వినియోగాన్ని తగ్గించేందుకు ఎలక్ట్రిక్ ఇండక్షన్ స్టౌలు వినియోగించాలని అందుకోసం ఎనర్జీ ఎఫిసియెన్సీ సర్వీసెస్ లిమిటెడ్ ద్వారా సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించారు. వీధి దీపాల నిర్వహణతో పాటు సమర్థ విద్యుత్ వినియోగానికి సంబంధించి నివేదిక ఇచ్చేందుకు ఆర్థికశాఖ, ఇంధన శాఖతో పాటు ఇఇఎస్ఎల్ ప్రతినిధులతో కూడిన ముగ్గురు సభ్యుల కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అంతకు ముందు ఎనర్జీ ఎఫిషియెన్సీ సర్వీసెస్ లిమిటెడ్ సిఇఒ విశాల్ కపూర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎనర్జీ ఎఫిషియెన్సీ అంశాలకు సంబంధించి వివిధ అంశాలను సిఎంకు వివరించారు. ఇఇఎస్ఎల్‌తో ప్రభుత్వం అవగాహనా ఒప్పందం రాష్ట్రంలో 1.5 లక్షల గృహాలకు ఎనర్జీ ఎఫిషియెంట్ ఉపకరణాలతో విద్యుత్ అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇఇఎస్ఎల్ సంస్థతో అవగాహనా ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఎనర్జీ ఎఫిషియెన్సీ సర్వీసెస్ లిమిటెడ్ >>2

# 'చెత్త సమస్య'కు త్వరలో పరిష్కారం

### పన్నువేసి చెత్త తొలగించని గత ప్రభుత్వం: సిఎం చంద్రబాబు

**విజయవాడ అక్టోబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అతిపెద్ద సమస్యగా ఉన్న చెత్త తొలగింపు ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చెయ్యాలని సిఎం చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వం చెత్తపై పన్ను వేసి చెత్త తొలగించని కారణంగా 83 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త మిగిలిందని దీన్ని వచ్చే జూన్ నాటికి పూర్తిగా తొలగించాలని సిఎం ఆదేశించారు. వేస్ట్ టు ఎనర్జీ చెత్తనుంచి సంపద కేంద్రాలను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెచ్చి చెత్త సమస్యకు పరిష్కారం చూపాలని సిఎం అధికారులను ఆదేశించారు. సాలిడ్ వేస్ట్ లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్రక్రియ పక్కాగా జరగాలని ఆ మార్పు రాష్ట్రంలో ప్రతి చోటా కనిపించాలని సిఎం అధికారులను ఆదేశించారు. వచ్చే గాంధీ జయంతి నాటికి సాలిడ్ లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్ గాడిలో పడాలని ఆదేశించారు. రాష్ట్రంలో టిడిఆర్ బాండ్లలో జరిగిన అక్రమాలపై సమగ్ర సమాచారం సేకరించాలని ఆదేశించారు. ఇప్పటికే వెలుగు చూసిన ఘటనపై మరింత సమాచారం సేకరించడంతో పాటు ఇతర కార్పొరేషన్‌లలో జరిగిన అక్రమాలను సైతం బయటకు తీయాలని ఆదేశించారు. అర్బన్ లోకల్ బాడీలలో మొత్తం 50 లక్షల గృహాలు ఉండగా ఇప్పటి వరకు 30 లక్షల ఇళ్లకు నీటి కుళాయి సౌకర్యం ఉందని మరో 7.5 లక్షల ఇళ్లకు అమృత్ పథకం కింద కుళాయి ద్వారా నీరు ఇచ్చేందుకు పనులు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు. అయితే అమృత్ పథకం ద్వారా మరో 7.5 >>2



## 'సరస్వతి పవర్' భూములపై సర్వే

### డి.సిఎం పవన్ ఆదేశం

### జగన్-షర్మిల ఆస్తుల వివాదంతో తెరపైకి వచ్చిన సరస్వతి పవర్

**విజయవాడ అక్టోబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్ - షర్మిల ఆస్తుల పంపకం వ్యవహారంలో సరస్వతి పవర్ సంస్థ పేరు తెరపైకి వచ్చింది. పల్నాడు జిల్లా దాచేపల్లి వద్ద ఈ సంస్థకు చెందిన 1515 ఎకరాల భూముల్లో అటవీ భూములు కూడా ఉన్నాయని కథనాలు వచ్చాయి. దీనిపై రాష్ట్ర డిప్యూటీ సిఎం, అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ స్పందించి, సరస్వతి పవర్ సంస్థకు చెందిన భూముల్లో ఎంతమేర అటవీ భూములు ఉన్నాయో పూర్తి వివరాలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. పవన్ అదేశాల నేపథ్యంలో, నేడు అధికార యంత్రాంగం రంగంలోకి దిగింది. పల్నాడు జిల్లా దాచేపల్లి మాచవరం మండలాల్లోని సరస్వతి పవర్ సంస్థకు చెందిన భూముల్లో అధికారులు సర్వే చేపట్టారు. దాచేపల్లి డీఆర్వో ఆధ్వర్యంలో అటవీశాఖ సిబ్బంది ఈ సర్వేలో పాల్గొన్నారు. సర్వే అనంతరం అటవీశాక అధికారులు సమగ్ర నివేదిక రూపొందించి మంత్రి పవన్ కల్యాణ్‌కు సమర్పించనున్నారు.

## శ్రీవారి దర్శనంలో
# కొత్త సంస్కరణలు!

### సర్వదర్శన టైమ్‌స్లాట్‌తోనే సామాన్యభక్తులకు త్వరిత దర్శనం

### ఆ దిశగా టిటిడి అడుగులు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి క్షణకాలదర్శనానికి దేశం నలుమూలలనుండి తరలివస్తున్న సామాన్య భక్తులకు మరింత త్వరితగతిన స్వామివారి దర్శనం చేయించాలనే దిశగా టిటిడి అధికారులు కార్యాచరణ రూపొందించేందుకు ఆలోచన చేస్తున్నారు. ఇప్పటికే రోజువారీగా జారీచేస్తున్న సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లను కూడా కొంతమేరకు పెంచి సామాన్యభక్తులు సమయానికి తిరుమలకు చేరుకుంటే సకాలంలో దేవుని దర్శనం చేసుకునేలా చూడనున్నారు. ఇందుకు అనుగుణంగా టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఎప్పటికప్పుడు తిరుమలలోని క్యూకాంప్లెక్స్‌ల క్యూలైన్లు, ఆలయం వెలుపల క్యూలైన్లను తనిఖీ చేయడం, భక్తులకు సౌకర్యాలపై ఆరా తీయడం చేస్తున్నారు. నిరంతరం పర్యవేక్షణద్వారానే భక్తులకు మెరుగైన సేవలందించగలమనే ఉద్దేశ్యంతో అధికారులు పనితీరు సాగిస్తున్నారు. ఇప్పటికే తిరుమలేశుని భక్తులకు సంతృప్తికరంగా, సకాలంలో స్వామివారి దర్శనం చేయించాలనేది శ్రీవారి పట్ల అత్యంత భక్తివిశ్వాసాలున్న సిఎం చంద్రబాబునాయుడి ఆలోచన. తిరుమల పవిత్రతను కాపాడుతూ భక్తులు గోవింద నామస్మరణ తప్ప మరే లాంటి నామాన్ని ఉచ్చరించరాదనే ఆదేశాలు ఇచ్చారు. టిటిడి అధికారులు కూడా అందుకనుగుణంగానే పనితీరు సాగిస్తున్నారు. ఇప్పటికే రోజువారీగా 80వేలమందికి పైగా భక్తులకు స్వామివారి దర్శనం చేయిస్తున్నారు. గత వారంరోజులు తిరుమలకు చేరుకుని ఏడుకొండల వెంకన్నను దర్శించుకున్న భక్తుల సంఖ్యను గమనిస్తే శనివారం సాయంత్రం వరకు 49వేలమంది భక్తులకు మహాలఘులో స్వామిారి దర్శనం చేయించారు. శుక్రవారం 25వతేదీ 56,510మంది భక్తులు, గురువారం 24న 61,004మంది, బుధవారం 23న 64,447మంది, 22న మంగళవారం 64,359మంది, 21న సోమవారం 64, 894 మంది, 20న ఆదివారం 73,926 >>2




శనివారం రాయ్‌పూర్‌లోని జగన్నాథ ఆలయాన్ని సందర్శించిన రాష్ట్రపతి ముర్ము

# ఓ రాజకీయ వర్సిటీ

>> మన్నారు. వారి సంక్షేమం కోసం ముందుకు వెళ్తున్నాం, రాజకీయ కక్షలకు బలైన సంఘటనలు చాలా చూసామన్నారు. తెలుగుదేశం పార్టీ పనైపోయిందన్న వాళ్ల పనైపోయిందన్నారు. పార్టీయే శాశ్వతం, తెలుగుదేశం పార్టీ ముందు ఆ తరువాత అన్నట్లుగా తెలుగుజాతికి గుర్తింపు వచ్చిందన్నారు. కార్యకర్తలకు మనోభావాలు గౌరవించే పార్టీ టిడిపి సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు ప్రమాద బీమా పెట్టిన పార్టీ ఇదన్నారు. జాతీయ స్థాయిలో తెలుగుదేశం పార్టీ పోషించిన కీలక పాత్రలు మరే పార్టీకి సాధ్యం కాలేదన్నారు.

నేను 1995 సిఎంనే కానీ, 2014 సిఎంను కాదు, ఈ సారి కచ్చితంగా రాజకీయ పరిపాలనే చేస్తా, రాజకీయ ముసుగులోన తప్పు చేసిన వారిని ఉపేక్షించేది లేదన్నారు. క్యాడర్ నుంచి వస్తున్న నుంచి వస్తున్న విమర్శలను అర్ధం చేసుకోగలను, రాష్ట్రంలో ఎక్కడ ఇసుక దందా జరిగినా తిరుగుబాటు చేయండి, నేను అండగా ఉంటానన్నారు. జగన్ విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నామన్నారు.

# పెరిగిన ఉల్లి దిగుబడి

>> దంతో టెండరు ప్రక్రియలో జాప్యం జరిగింది. ఫలితంగా కాటాలు వేయుటకు మరియు లోడింగ్ చేయుటకు సమయం ఎక్కువ పడుతుంది. దీంతో వ్యవసాయ మంత్రి ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా సంయుక్త కలెక్టర్ ఆధ్వర్యంలో మార్కెటింగ్ శాఖ, ఉద్యాన శాఖ, వ్యాపారుస్తులు, కమీషన్ ఏజెంట్లు మరియు లారీరవాణా సంఘంతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో రైతుల యొక్క పంట దిగుబడులకు ఎటు వంటి సమస్య కలగకుండా పంట దిగుబడులు మరియు సమయం సరళీకృతం చేయడంతో పాటు లారీ రవాణా సంఘం త్వరగా అధిక సంఖ్యలో లోడింగ్ చేయుటకు వాహనములను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఇతర మార్కెట్ కమిటీల నుండి సిబ్బందిని కర్నూలు మార్కెట్ కమిటీ నందు పనిచేయుటకు చర్యలు తీసుకున్నారని మార్కెటింగ్ శాఖ అధికారులు తెలిపారు.


శనివారం న్యూఢిల్లీలో రక్షణమంత్రి రాజ్‌నాథ్‌తో భేటీ అయిన హర్యానా ముఖ్యమంత్రి నయాబ్ సైనీ

# వీధి దీపాలకు రూ. 150 కోట్లు

>> రాష్ట్రంలో ఎనర్జీ ఎఫిషియెన్స్ పెంచేందుకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎనర్జీ ఎఫిషియన్సీ కార్పొరేషన్ లిమిటెడ్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. ఇఇఎస్ఎల్, హౌసింగ్ కార్పొరేషన్‌తో సమన్వయంతో అదనంగా మరో 9 లక్షల ఇళ్లకు విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

ఈ సమావేశంలో రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ రాష్ట్ర మున్సిపల్ శాఖమంత్రి పి.నారాయణ, ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ రాష్ట్ర మున్సిపల్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్ పిఆర్ అండ్ ఆర్డి ముఖ్య కార్యదర్శి శశి భూషణ్ కుమార్ ఆర్థికశాఖ కార్యదర్శి జానకి, సిఎం కార్యదర్శి ప్రద్యుమ్న, ఎండి జెన్కో చక్రధర్ బాబు, ఎపి ఎనీర్జ ఎఫిషియెన్సీ సర్వీస్ లిమిటెడ్ సిఇఒ విశాల్ కపూర్ ఇతర ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణలో మొదలైన చలి

## పలుచోట్ల పగటిపూట 30 డిగ్రీలకు తక్కువగా ఉష్ణోగ్రతలు, రాత్రి వేళ 20 నుంచి 22 డిగ్రీలుగా నమోదు

## రాబోయే రోజుల్లో మరింత తగ్గే వీలుందంటున్న అధికారులు

**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో చలి కాలం మొదలయ్యింది. మూడు రోజుల క్రితం వరకు ఉత్తరాది రాష్ట్రాల నుంచి వీచిన వేడి గాలులతో పాటు వాతావరణ మార్పుల కారణంగా రాష్ట్రంలో పగటి పూట ఎండ వేడిమి 33 డిగ్రీలను మించడం తెలిసిందే. కొన్నిచోట్ల ఉష్ణోగ్రతలు 35 డిగ్రీల వరకు కూడా నమోదయ్యాయి. ఇదే సమయంలో ఉక్కపోత ఎక్కువగా వుండడంతో ప్రజలు వేడి వాతావరణంలో అల్లాడి పోయారు. ఒక రకంగా చెప్పాలంటే చలి కాలంలో వేసవి వాతావరణంలా వుండేది. అయితే ఈ ఏడాది చలికాలం కాస్త ఆలస్యంగా ప్రవేశించిందని చెప్పాలి. సాధారణంగా దసరా పండగ తరువాత అంటే అక్టోబర్ మొదటి వారంలోనే రాష్ట్రంలో చలికాలం మొదలవడం జరుగుతుంది. అయితే ఈసారి కాస్త ఆలస్యంగా నాలుగవ వారంలో చలికాలం వచ్చింది.

చలికాలం ప్రభావం వల్ల రాష్ట్రంలో వేడి గాలుల ప్రభావం దాదాపు తగ్గింది. రాత్రి వేళలో, తెల్లవారుజామున చలిగాలుల కారణంగా వాతావరణం ఒక్కసారిగా చల్లబడడంతో అన్నిచోట్ల అహ్లాదకర పరిస్థితులు నెలకొన్నాయి. శనివారం నాడు హైదరాబాద్‌లో పగటిపూట 30 డిగ్రీల ఉష్ణోగ్రత వుండగా రాత్రి వేళ 22 డిగీలుగా వుంది.

నిన్నమొన్నటి వరకు పగటి పూట ఎండ వేడి 35 డిగ్రీల వరకు వుండగా రాత్రి వేళ 25 డిగ్రీల వరకు వుండేది. రాబోయే రోజుల్లో చలి ప్రభావం వల్ల వాతావరణం మరింత చల్లబడే వీలుందని అధికారులు తెలిపారు. ఈ ఏడాది తెలంగాణలో చలి ప్రభావం ఎక్కువగా వుండే వీలుందని వారంటున్నారు. కాగా గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది చలి ప్రభావం ఎక్కువగా వుండే వీలుంటుందని అధికారులు చెబుతున్నారు. గతంలో తెలంగాణలో అనేకచోట్ల పది డిగ్రీలకు తక్కువగానే నమోదైన ఉదంతాలున్నాయి.

ముఖ్యంగా ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలో చలి ప్రభావం బాగా కనిపించింది. హైదరాబాద్‌లోనూ పది డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదైన సందర్భాలు వున్నాయి. కాగా తెలంగాణలో ఉష్ణోగ్రతలు బాగా తగ్గడానికి ఉత్తరాది నుంచి వస్తున్న శీతల గాలులకు తోడు రాష్ట్ర వ్యాప్తంగా పచ్చదనం పెరగడంతో పాటు నీటి వనరులు పుష్కలంగా వుండడం ఒక కారణంగా నిపుణులు చెబుతున్నారు. నగరంలోని ఓయుతో పాటు సెంట్రల్ వర్సిటీ, రాజేంద్రనగర్, మొయినాబాద్, వికారాబాద్‌లలో చలి ప్రభావం కాస్త ఎక్కువగా వుందని చెప్పాలి. ఇక్కడ పచ్చదనం మరింతగా వుండడం చలి పెరగడానికి కారణంగా చెబుతున్నారు.

మరోవైపు రాష్ట్రంలో చలికాలం మొదల వడంతో విద్యుత్ వినియోగం బాగా పడిపోయింది. గురువారం వరకు విద్యుత్ వినియోగం బాగా వుండగా శుక్రవారం నుంచి ఇది బాగా తగ్గిందని విద్యుత్ అధికారులు చెబుతున్నారు. ఎసిల వినియోగం దాదాపు తగ్గిందని, ఫ్యాన్ల వినియోగం కూడా తగ్గుతుందని అధికారులు చెబుతున్నారు.

# 'చెత్త సమస్య'కు త్వరలో పరిష్కారం

>> లక్షల ఇళ్లకు కూడా కుళాయి కనెక్షన్ ఇచ్చేలా పనులు పూర్తి చేయ్యాలని సిఎం సూచించారు. తిరుపతి, రాజమండ్రి, కాకినాడ, నెల్లూరులో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్స్ టెండర్లు ఇతర ప్రక్రియ వెంటనే పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని సిఎం ఆదేశించారు. అదే విధంగా టిడ్కో ఇళ్ల ప్రాజెక్టు స్థితిగతులపైనా అధికారులు సిఎంకు వివరించారు. ఈ ప్రాజెక్టును సక్రమంగా పూర్తి చేసేందుకు అవసరమై నిధుల కేటాయింపునకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని దీనిపై ప్రత్యేకంగా సమీక్ష చేసి నిర్ణయాలు తీసుకుందామని సీఎం అన్నారు. పట్టణ ప్రాంతంలో ఇంకా ఇళ్ల నిర్మాణం ఏ మేర చేపట్టాలి లబ్దిదారుల ఎందరు ఉంటారు అనే విషయంలో నివేదిక రూపొందించాలని సీఎం అన్నారు.

వేస్ట్ మేనేజ్మెంట్ అర్బన్ ప్లానింగ్ వంటి విభాగాల్లో డ్రోన్లను సమర్ధవంతంగా ఉపయోగించుకుని ఫలితాలు రాబట్టాలని సీఎం సూచించారు. పిపిపి పద్దతిలో పార్కులు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు చేపట్టాలని సిఎం సూచించారు.

# తెలంగాణలో ఐఎఎస్ అధికారిపై ఫిర్యాదులు

**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లాలో గతంలో పనిచేసి ప్రస్తుతం పశు సంవర్ధక శాఖలో వున్న ఐఎఎస్ అధికారి అమోయ్ కుమార్‌పై ఫిర్యాదు చేసేందుకు బాధితులు బషీర్‌బాగ్ లోని ఎన్‌ఫోర్స్ మెంట్ డైరక్టరేట్ కార్యాలయానికి క్యూ కడుతున్నారు. శనివారం నాడు పది మందికి పైగా బాధితులతో పాటు వారి వెంట మరికొందరు వచ్చి ఈడీ అధికారులకు తమకు జరిగిన అన్యాయంపై ఫిర్యాదు చేశారు. అమోయ్ కుమార్ కలెక్టర్‌గా వున్న సమయంలో వట్టినాగులపల్లిలోని శంకర్ హిల్స్ ప్లాట్‌లో జరిగిన గోల్‌మాల్ వ్యవహారంపై ఇక్కడి ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు శనివారం నాడు ఈడీ అధికారులకు సవివరంగా ఫిర్యాదు చేశారు. అప్పట్లో ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకుని తమకు అంతకు ముందే కేటాయించిన ప్లాట్లను తిరిగి ఎకరాలుగా మార్చి అడ్డగోలుగా రిజిస్ట్రేషన్ చేశారని, ఈ క్రమంలో రాత్రికిరాత్రి తప్పుడుపత్రాలు సృష్టించారని బాధితులు వాపోయారు. తాము 40 ఏళ్లుగా పొజిషన్‌లో వుంటే పోలీసులతో వెళ్లగొట్టే ప్రయత్నం చేశారని వారు ఆరోపించారు. సర్వే నంబర్ 111 నుంచి 179 వరకు 460 ఎకరాల భూమి వుందని వీటిపై 3300 మంది ప్లాట్ యజమానులు వుంటున్నారని, దాదాపు 30 వేల కో ట్ల రూపాయల విలువైన ఈ భూములను అన్యాయంగా ఇతరులకు ధారాదత్తం చేశారని వారు వా పోయారు.

# తెలంగాణలో బెటాలియన్ కానిస్టేబుళ్ల ప్రత్యక్ష ఆందోళన

**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** తెలంగాణ స్పెషల్ పోలీసు బెటాలియన్లలో వారం రోజులకు పైగా కానిస్టేబుళ్ల ఇతర సిబ్బంది చేస్తున్న ఆందోళన మరింత ఉధృతమయ్యింది. ఇప్పటి వరకు కానిస్టేబుళ్లు, ఇతర సిబ్బంది కుటుంబీకులు ఆందోళన చేయగా శనివారం నాడు వరంగల్ జిల్లా మామునూర్ నాలుగవ బెటాలియన్ వద్ద కానిస్టేబుళ్లు యూనిఫాం ధరించి నిరసనకు దిగారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న తమ కుటుంబీకులు, ఆడపడుచులతో నల్లగొండ జిల్లా అన్నెపర్తి వద్ద ఒక సివిల్ ఎస్ఐ అమర్యాదగా మాట్లాడడంపై వారు ఆందోళనకు దిగడంతో కొద్దిసేపు ఉద్రిక్తతలు నెలకొన్నాయి. స్థానిక కమాండంట్ కార్యాలయం వద్ద కానిస్టేబుళ్లు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బైటాయించారు. తమ డిమాండ్ల సాధనకు శాంతియుతంగానే తాము ఆందోళన చేస్తున్నామని, ఈ విషయంలో ఎవరి ఒత్తిడి లేదని, తమ వెనుక ఎలాంటి రాజకీయ శక్తులు లేవని ఆందోళన చేబట్టిన సిబ్బంది తెలిపారు. కాగా ఆందోళన చేసిన వారితో కమాండంట్ సహా ఇతర అధికారులు మా ట్లాడి వారి సమస్యలను వినడంతో పాటు వీటిని ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు. ఉన్నతాధికారుల హామీ మేరకు జవాన్లు తమ ఆందోళనను విరమించారు. కాగా మామనూర్‌తో పాటు అన్నెపర్తి బెటాలియన్ వద్ద కూడా కొందరు ఆందోళన చేబట్టారు. ఇక్కడ బందోబస్తు కోసం వచ్చిన సివిల్ ఎస్ఐ ఒకరు ఆందోళన చేసిన మ హిళల పట్ల అమర్యాదకరంగా వ్యాఖ్యలు చేయడం, దురుసుగా ప్రవర్తించిన ఉదంతంపై ఆందోళనకారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏక్ స్టేట్ ఏక్ పోలీసు విధానా న్ని అమలు చేయాలని కానిస్టేబుళ్లతో పాటు ఇతర హోదాలో పనిచేస్తున్న తమ వారికి నిబంధనల మేరకు సెలవులు మంజూరు చేయాలని, అధికారుల ఇళ్లలో పాచీ పనులు చేయించరాదని, వెట్టిచాకిరి నుంచి, ఆర్డర్లీ వ్యవస్థ నుంచి తమ వారికి విముక్తి కల్పించాలని వారు కోరారు. దీంతో పాటు రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం వద్ద గల ఆక్టోపస్ బెటాలియన్ వద్ద కూడా శనివారం నాడు జవాన్ల కుటుంబీకులు ఆందోళన చేబట్టారు. ఈ సందర్భంగా ఆందోళన విరమింప చేసేందుకు మహేశ్వరం పో లీసులు నానా కష్టాలు పడాల్సి వచ్చింది. సిరిసిల్లాలోని 17వ బెటాలియన్ , మంచిర్యాల జిల్లా వద్ద గల బెటాలియన్ వద్ద కూడా జవాన్ల కుటుంబీకులు నిరసనకు దిగారు.

# తెలంగాణలో పెరగనున్న విద్యుత్ ఛార్జీలు

## విద్యుత్ భారం వెయ్యికోట్ల పైనే!

**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** తెలంగాణలో త్వరలో కరెంట్ చార్జీలు మోత మోగనున్నాయి. రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు సవరించాలని పంపిణీ సంస్థలు ప్రతిపాదించాయి. ఇందువల్ల వివిధ కేటగిరీలకు చెందిన వినియోగదారులపై దాదాపు 1,000 కోట్ల రూపాయల మేర భారం పడనుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి గృహోపయోగ కనెక్షన్లకు నెలకు 300 యూనిట్లు దాటి ఎక్కువ యూనిట్లు కరెంటు వాడితే స్థిర ఛార్జిని 10 రూపాయల నుండి 50 రూపాయలకు పెంచాలని నిర్ణయించాయి. ఇందువల్ల అదనంగా సుమారు 328 కోట్ల రూపాయల మేర ఆదాయం వస్తుందని అంచనా వేశాయి. అలాగూ హైటెన్షన్ వినియోగదారులకు 11 కెవీ కనెక్షన్ స్థాయిలోనే 33 కెవీ, 132 కెవీ కనెక్షన్లకు విద్యుత్ చార్జీలను పెంచి వసూలు చేయనున్నట్లు తెలిపాయి.

ఈ ప్రతిపాదలనపై ఇప్పటికే తెలంగాణ విద్యుత్ నియంత్రణ కమిషన్ విచారణను కూడా పూర్తి చేసింది. ఈ నేపథ్యంలో ఇతర రాష్ట్రాలతో కరెంటు చార్జీలను పోలుస్తూ విద్యుత్ పంపిణీ సంస్థలు తాజాగా మరో నివేదికను అందచేశాయి. ఇక్కడి కంటే మహారాష్ట్ర, కర్నాటక, ఉత్తరప్రదేశ్, తమిళనాడులో స్థిర చార్జీలు అధికంగా వసూలు చేస్తున్నాయని తెలిపాయి. ఇక లోటెన్షన్ వాణిజ్య కేటగిరీ కనెక్షన్లకు తెలంగాణలో ప్రస్తుతం 70 రూపాయలు వసూలు చేస్తుండగా, దాన్ని 150 రూపాయలు పెంచి ప్రతిపాదించాయి. ఇక హెచ్‌టి పరిశ్రమల కనెక్షన్లకు సంబంధించి రాష్ట్రంలోని ఈ సర్వీసులకు 11 కెవీకి యూనిట్‌కు 7.65 రూపాయలు, 33 కెవీకి 7.15 రూపాయలు, 132 కెవీకి 6.65 రూపాయలు చొప్పున విద్యుత్ పంపిణీ సంస్థలు ప్రస్తుతం వసూలు చేస్తున్నాయి. ఇకపై ఈ మూడు కేటగిరీలకు యూనిట్ కరెంటుకు 7.65 రూపాయలకు పెంచనున్నట్లు పేర్కొన్నాయి. హెచ్‌టి వాణిజ్య కనెక్షన్ల స్థిర ఛార్జి విషయంలో రాష్ట్రంలో ప్రస్తుతం 475 రూపాయలు వసూలు చేస్తుండగా, దాన్ని 500 రూపాయలకు పెంచనుంది. ఇలా హెచ్‌టి చార్జీల పెంపుతో 700 కోట్ల రూపాయల మేర అదనంగా ఆదాయం వస్తుందని తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ అంచనా వేశాయి.

# శ్రీవారి దర్శనంలో కొత్త సంస్కరణలు!

>> మంది భక్తులు దేవుని దర్శనం చేసుకున్నారు. ఈ గణనీయమైన భక్తుల సంఖ్యను పరిశీలిస్తే భారీ వర్షాలు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు కొనసాగుతున్నాయి. దీంతో కొండకు చేరుకునే భక్తుల సంఖ్యకూడా కొంత ఎక్కువగానే ఉన్నారు. అయితే తిరుమలలో 60వేలమంది కంటే తక్కువ భక్తులు ఉంటే లఘుదర్శనం అమలుచేసే వెసలుబాటు ఉంటుంది. కానీ టిటిడి ఆలయ అధికారులు పాతపద్దతిలో సులభంగా క్యూలైన్లు మార్చడం తలనొప్పిగా భావిస్తూ భక్తులు నామ మాత్రంగా ఉన్నా మహాలఘునే అమలుచేసేస్తున్నారు. దీనివల్ల సామాన్యభక్తులు ఏదో క్షణకాలం పాటు ఇష్టదైవాన్ని, వడ్డీకాసులవాడిని దర్శనం చేసుకున్నామనే సంతృప్తి మిగుల్చుకుంటున్నారు. రోజువారీగా తిరుపతిలోని ఆఫ్‌లైన్ కౌంటర్లలో 25వేల వరకు టైమ్‌స్లాట్ టోకెన్లు జారీచేస్తున్నారు. కాలినడక భక్తులకు 15వేల దివ్యదర్శనం టోకెన్లు పొందుతున్నారు. అయినా భక్తులు సంఖ్య టోకెన్ల కోసం ఎక్కడా తగ్గడంలేదు. శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్ధం తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య పెరిగిందని టిటిడి అధికారుల గణాంకాలు. రోజువారీగా 80వేలమంది వరకు వస్తున్న భక్తుల రద్దీకి తగ్గట్లు మరింత వేగంగా, సౌకర్యవంతంగా స్వామివారి దర్శనం చేయించేందుకు చూడనున్నారు. సమయనిర్దేశిత సర్వదర్శనం టోకెన్లు, కాలినడక భక్తులకు సౌలభ్యంగా దివ్యదర్శనం టోకెన్లు ద్వారానే సకాలంలో త్వరితగతిన శ్రీవారి దర్శనం చేయించే వెసలుబాటు ఉంటుందని భావిస్తున్నారు.

దీనివల్ల తిరుమలకు చేరుకుని గదులు పొందే భక్తుల సంఖ్య కూడా తక్కువగానే ఉంటారు. సాధారణరోజుల్లోనే భక్తుల సంఖ్య మోస్తరుగా ఉంటే వారాంతం, ప్రత్యేక పర్వదినాల్లో లక్షవరకు చేరుతున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 27-10-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
ఏకాదశి పూర్తి
మఖ మ.12.23
వర్జ్యం : రా.9.23-11.11
దు.సా.4.10-4.56
శుభసమయం : ఉ.7.30-8.30, (2)5.50-6.30
రాహుకాలం – సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. సేవకార్యక్రమాలపై ఆసక్తి చూపుతారు.

**వృషభం:** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. గృహం, వాహనాలు కొనుగోలు యత్నాలు కలిసి వస్తాయి.

**మిథునం:** వృత్తి, వ్యాపారాలలో ఎదురైన చికాకులు కొంతవరకు తొలగుతాయి. ఉద్యోగులు ఉన్నతహోదాలు పొందుతారు.

**కర్కాటకం :** రాజకీయ, కళారంగాల వారికి యోగదాయకం. ఆరోగ్య సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి.

**సింహం:** కాంట్రాక్టులు దక్కించుకొంటారు. సంతానానికి నూతన విద్యా, ఉద్యోగావకాశాలు పొందుతారు.

**కన్య :** సోదరులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. కోర్టుకేసుల నుండి బయటపడతారు. ఆకస్మిక ప్రయాణాలు.

**తుల :** తండ్రి ద్వారా ఆస్తిలాభం పొందుతారు. ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. పలుకుబడి పెరుగుతుంది.

**వృశ్చికం:** సంఘంలో గౌరవం పొందుతారు. దీర్ఘకాలిక సమస్యల నుండి బయటపడతారు.

**ధనుస్సు:** స్థిరాస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**మకరం:** సభలు, సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు. బంధువుల నుండి కీలక సమాచారం అందుకొంటారు.

**కుంభం:** దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం కొంత ఊరట చెందుతారు. ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి.

**మీనం :** మీ ప్రతిభా పాటవాలు వెలుగులోకి వస్తాయి. కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకొంటారు.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

THE GOVERNMENT OF BODOLAND
Results of 26/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:17
1st Prize Rs.100000/- 442780
2nd Prize Rs.7000/- 89917
3rd Prize Rs.3500/-
33909 42857 51498 54892 56644
61693 68413 72129 89594 93295
4th Prize Rs.200/-
0207 1428 1842 2449 3145
5766 7240 8912 9380 9540
5th Prize Rs.100/-
0473 0563 1044 1938 2666
3498 5182 7660 9394 9645
6th Prize Rs.50/-
0411 1275 3550 4877 7035 8853
0488 1377 3637 4931 7156 8982
0540 1447 3652 4961 7306 9032
0577 1502 3735 4966 7752 9165
0643 1751 3799 5306 7762 9205
0722 1863 3885 5544 7766 9239
0833 1951 3899 5571 7893 9278
0843 1982 3979 5614 7896 9320
0910 2124 4004 5678 8218 9328
0954 2601 4033 5977 8347 9432
1176 2675 4058 6008 8391 9513
1190 2745 4094 6028 8425 9607
1197 2772 4201 6165 8449 9692
1219 3185 4592 6243 8521 9742
1223 3242 4765 6834 8616 9817
1268 3453 4818 6860 8739
1269 3541 4829 7017 8833

KUIL SERIES Dr No:17
1st Prize Rs.100000/- 275588
2nd Prize Rs.7000/- 10227
3rd Prize Rs.3500/-
04568 06528 11511 21124 25714
25998 69360 75194 83570 84374
4th Prize Rs.200/-
0070 1926 3806 4101 5418
5595 6524 7231 7912 9234
5th Prize Rs.100/-
0015 0449 1520 2161 2420
4846 5324 6719 7068 8384
6th Prize Rs.50/-
0074 1910 3729 5242 7738 8873
0139 2002 3812 5244 7760 8874
0173 2043 3827 5292 7809 9126
0192 2116 3915 5321 7944 9130
0334 2572 4018 5422 7949 9131
0339 2629 4282 5473 8093 9229
0506 2686 4290 5856 8143 9308
0512 2950 4478 5879 8164 9335
0675 2993 4674 6037 8168 9423
0735 3036 4678 6139 8281 9472
0880 3167 4764 6205 8533 9526
0900 3196 4774 6616 8593 9592
1211 3238 5086 6720 8596 9660
1334 3360 5100 7190 8694 9714
1471 3579 5143 7276 8726 9762
1731 3598 5202 7315 8767
1743 3682 5240 7621 8855

KUMARAN SERIES Dr No:17
1st Prize Rs.100000/- 524596
2nd Prize Rs.7000/- 43425
3rd Prize Rs.3500/-
44945 47902 54657 57145 68145
77035 80117 84959 89827 98887
4th Prize Rs.200/-
0515 1307 1355 1624 2527
3829 4160 6797 8979 9357
5th Prize Rs.100/-
1544 1867 3528 3917 6364
7318 8264 9135 9450 9558
6th Prize Rs.50/-
0011 1781 3697 5716 7274 9065
0110 1935 3723 5983 7548 9110
0312 1982 3754 6012 7710 9113
0447 2192 3791 6017 7734 9152
0550 2241 3900 6024 7809 9207
0725 2348 4023 6129 7854 9340
0743 2583 4233 6183 7909 9378
0819 2625 4461 6215 7968 9419
1060 2740 4538 6267 8250 9438
1211 2793 4895 6427 8428 9621
1268 2978 5045 6495 8482 9630
1372 3094 5055 6501 8530 9661
1390 3272 5152 6513 8578 9700
1506 3500 5464 6633 8587 9794
1740 3547 5637 6784 8641 9962
1751 3584 5654 6796 8689
1764 3646 5665 7269 8698

SINGAM SERIES Dr No:17
1st Prize Rs.100000/- 698051
2nd Prize Rs.7000/- 58357
3rd Prize Rs.3500/-
04803 08668 19544 26975 32392
44090 47605 63307 80704 86805
4th Prize Rs.200/-
0040 2112 3645 6102 6520
6866 8285 8426 8715 9787
5th Prize Rs.100/-
0548 0582 1231 1444 3470
4195 4654 4680 6673 7999
6th Prize Rs.50/-
0049 2002 3494 5619 7057 8507
0170 2058 3551 5736 7252 8906
0178 2065 3635 5898 7414 9128
0211 2083 3844 6106 7445 9246
0249 2109 3975 6113 7497 9302
0590 2247 4170 6260 7498 9400
0615 2285 4209 6290 7535 9419
0834 2405 4502 6392 7548 9451
0937 2496 4697 6413 7851 9472
1177 2558 4844 6490 7868 9480
1198 2630 4912 6527 7875 9641
1391 2743 4998 6665 7899 9689
1576 2769 5106 6789 8034 9741
1619 3020 5141 6820 8085 9768
1773 3119 5168 6838 8305 9827
1834 3243 5176 6977 8333
1980 3378 5260 7025 8392

ROSA SERIES Dr No:17
1st Prize Rs.100000/- 492401
2nd Prize Rs.7000/- 65926
3rd Prize Rs.3500/-
14448 49928 53693 59772 74390
82444 82662 83904 85715 97763
4th Prize Rs.200/-
0248 0446 1531 2387 2441
2965 4602 4761 7238 8771
5th Prize Rs.100/-
0366 2163 3021 3476 3616
5055 5069 5819 5920 6444
6th Prize Rs.50/-
0023 2008 3545 5327 7229 8874
0241 2112 3848 5390 7246 8922
0337 2187 3906 5494 7376 9042
0645 2356 4005 5514 7670 9110
0715 2374 4143 5532 7751 9245
0805 2521 4151 5669 7838 9353
0885 2555 4304 5834 7946 9380
0921 2605 4324 5846 8087 9436
0982 2613 4383 6187 8129 9768
1156 2630 4531 6220 8325 9795
1326 2853 4702 6348 8357 9813
1352 3000 4822 6522 8650 9837
1372 3115 4893 6556 8653 9914
1394 3135 5006 6600 8708 9915
1423 3269 5086 6982 8716 9987
1458 3437 5104 7066 8803
1497 3483 5148 7176 8854

VISHNU SERIES Dr No:17
1st Prize Rs.100000/- 473194
2nd Prize Rs.7000/- 85232
3rd Prize Rs.3500/-
01145 08143 17841 21321 37578
51522 67194 89130 95461 97842
4th Prize Rs.200/-
0087 1671 1777 3923 5845
7499 8378 9869 9925 9982
5th Prize Rs.100/-
1196 1655 2646 4358 4709
4814 7745 8568 8856 9997
6th Prize Rs.50/-
0028 1553 3163 4976 6572 7982
0231 1592 3324 4995 6678 8127
0256 1696 3329 5065 6682 8178
0349 1701 3343 5191 6733 8504
0468 1758 3488 5320 6815 8592
0506 1831 3495 5403 6999 8626
0602 1861 3519 5488 7146 8788
0705 1943 3807 5565 7217 8792
0717 2103 3852 5761 7364 9039
0745 2149 4030 5829 7424 9257
0830 2371 4083 5866 7516 9263
1050 2386 4239 5880 7749 9313
1180 2593 4278 6057 7757 9346
1229 2664 4333 6110 7818 9928
1303 2665 4463 6190 7821 9963
1339 2926 4696 6210 7931
1537 3013 4936 6370 7970

THE GOVERNMENT OF BODOLAND
Results of 26/10/2024
M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:17
1st Prize Rs.100000/- 518589
2nd Prize Rs.7000/- 45546
3rd Prize Rs.3500/-
04212 42927 72387 78846 81224
87236 87620 92228 95866 97307
4th Prize Rs.200/-
0611 3367 3768 5350 6296
6582 7493 7784 8252 9621
5th Prize Rs.100/-
0215 0236 2173 2592 2626
2670 5192 6835 7009 9685
6th Prize Rs.50/-
0026 2039 3848 5147 6847 8214
0235 2382 3901 5164 6973 8450
0309 2392 3979 5240 7036 8461
0594 2404 3985 5334 7176 8752
0635 2573 4233 5381 7282 8898
0796 2720 4300 5454 7315 9007
1289 2842 4358 5466 7421 9070
1290 3084 4516 5629 7563 9111
1443 3097 4584 5676 7592 9133
1481 3183 4621 5724 7760 9172
1505 3249 4800 5987 7771 9324
1558 3261 4892 6015 7785 9698
1618 3298 4893 6100 7874 9705
1639 3487 4898 6239 7889 9739
1807 3629 4915 6375 7938 9906
1833 3696 5109 6803 8192
1970 3797 5110 6834 8196

ABBLE SERIES Dr No:17
1st Prize Rs.100000/- 947916
2nd Prize Rs.7000/- 77616
3rd Prize Rs.3500/-
09657 30372 36906 43215 55915
57500 62451 68107 77645 88699
4th Prize Rs.200/-
0108 1456 2172 3629 5821
5865 6630 7322 8600 8857
5th Prize Rs.100/-
2340 3019 3152 3653 6680
6945 7895 7934 8372 9207
6th Prize Rs.50/-
0094 2419 4332 5578 6771 8078
0178 2463 4363 5861 6871 8081
0279 2607 4400 5896 6938 8240
0379 2656 4519 6003 7052 8263
0390 2676 4592 6024 7263 8750
0501 2886 4597 6167 7328 8773
0588 2925 4636 6271 7355 8811
1133 3143 4668 6318 7435 8841
1145 3224 4875 6324 7455 9111
1182 3227 4954 6421 7530 9130
1194 3236 4966 6441 7606 9293
1198 3465 5064 6498 7689 9463
1510 3536 5093 6505 7744 9512
1541 3958 5149 6573 7752 9524
1574 4026 5203 6609 7833 9566
1941 4075 5298 6633 7947
2384 4301 5365 6641 8035

SWARNALAXMI SERIES Dr No:17
1st Prize Rs.100000/- 532318
2nd Prize Rs.7000/- 87419
3rd Prize Rs.3500/-
19458 19889 21797 32783 43179
54582 65246 65812 76738 98708
4th Prize Rs.200/-
0647 1580 1975 2001 2103
2176 2824 5006 8151 8923
5th Prize Rs.100/-
0366 0421 0635 1372 1844
3826 3854 6256 7493 7603
6th Prize Rs.50/-
0143 1584 3287 5160 6954 8735
0192 1731 3361 5278 6991 8737
0222 1823 3522 5284 7209 8738
0357 1983 3540 5638 7301 8759
0451 2016 3962 5664 7380 8767
0697 2322 4101 5687 7686 8877
0885 2478 4132 5845 7713 8929
0980 2532 4155 5962 7770 9190
0995 2573 4283 6174 7943 9455
1020 2607 4499 6367 8076 9490
1073 2670 4537 6402 8116 9626
1094 2773 4617 6648 8226 9640
1114 2944 4735 6795 8396 9679
1150 2987 4826 6799 8523 9925
1277 3055 4835 6863 8625 9964
1356 3078 4836 6879 8656
1454 3273 5104 6942 8701

THANGAM SERIES Dr No:17
1st Prize Rs.100000/- 631224
2nd Prize Rs.7000/- 51076
3rd Prize Rs.3500/-
09865 21847 37821 54161 62098
84783 87883 88138 92438 99273
4th Prize Rs.200/-
0330 1643 2592 2717 3153
3647 6376 6417 6719 6990
5th Prize Rs.100/-
0783 2963 4586 4652 5694
6694 6716 7947 8738 9888
6th Prize Rs.50/-
0002 1266 2833 4541 6152 8342
0043 1324 2840 4553 6464 8352
0217 1389 3066 4611 6493 8504
0244 1419 3100 4824 6507 8567
0266 1536 3152 4964 6556 8576
0520 1594 3223 5213 6796 8716
0529 1608 3224 5302 6802 8765
0608 1737 3251 5315 6824 8827
0708 1771 3402 5333 6994 8973
0806 1888 3476 5387 7046 8986
0833 2094 3505 5434 7175 9169
1001 2121 3812 5546 7350 9646
1008 2160 4102 5708 7626 9648
1026 2401 4252 5828 7634 9781
1044 2549 4318 5946 7693 9903
1066 2565 4330 6097 7709
1156 2599 4486 6120 8298

NALLANERAM SERIES Dr No:17
1st Prize Rs.100000/- 781638
2nd Prize Rs.7000/- 95547
3rd Prize Rs.3500/-
00527 07474 18983 25528 29468
52369 55426 67545 87466 99015
4th Prize Rs.200/-
0148 0253 2322 3690 4433
4527 6416 7927 8788 8850
5th Prize Rs.100/-
1060 1189 4373 4765 5290
6614 7219 7996 8441 8567
6th Prize Rs.50/-
0309 1507 3162 5144 6804 8056
0395 1633 3491 5251 7071 8107
0461 1754 3508 5314 7123 8254
0491 1799 3629 5343 7246 8372
0523 1818 3711 5420 7284 8411
0551 2172 3717 5729 7317 8560
0707 2179 3733 5863 7352 8832
0754 2353 3786 5973 7477 8889
0790 2483 3846 6012 7482 9118
0856 2507 4045 6076 7551 9409
0873 2703 4051 6153 7606 9596
1079 2707 4234 6179 7700 9627
1172 2716 4542 6429 7776 9700
1244 2784 4680 6458 7779 9830
1344 2876 4854 6490 7847 9925
1421 2914 5051 6596 7886
1495 3012 5101 6710 8001

LION SERIES Dr No:17
1st Prize Rs.100000/- 218199
2nd Prize Rs.7000/- 42773
3rd Prize Rs.3500/-
18956 29453 42148 53314 53603
64386 75569 86626 97204 97480
4th Prize Rs.200/-
1031 4743 5069 5145 5361
5706 6031 6363 8012 8757
5th Prize Rs.100/-
0017 0464 2202 3391 4829
5080 6818 7245 7247 8575
6th Prize Rs.50/-
0220 1721 3283 4945 6504 8574
0354 1816 3295 4994 6566 8674
0484 1820 3339 5208 6707 8933
0594 1903 3496 5244 6811 8952
0649 2020 3508 5351 6863 8964
0693 2129 3696 5499 7294 8965
0803 2151 3775 5638 7374 9069
0820 2164 3808 5671 7375 9099
0824 2177 4003 5690 7543 9214
0862 2423 4219 5831 7590 9384
1026 2565 4220 6202 7681 9520
1125 2788 4308 6206 7720 9648
1127 2817 4339 6254 7766 9720
1290 2945 4719 6261 7856 9770
1338 2970 4790 6369 8061 9947
1394 3105 4937 6380 8228
1586 3204 4939 6384 8413



## టెంకాయతోపు సమీపంలో ఘోర ప్రమాదం

## రెండు లారీలు ఢీ

### - డ్రైవర్ సజీవ దహనం

**పెళ్లకూరు, అక్టోబర్ 26 ప్రభాతవార్త** తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం టెంకాయతోపు సమీపంలోని జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. కొరియర్‌తో వెళుతున్న లారీ మరో లారీని ఢీకొన్న ఈ ప్రమాదంలో లారీడ్రైవర్ సజీవన దహనమయ్యాడు. వివరాలిలా ఉన్నాయి. కర్ణాటకలోని హోసూర్ నుంచి కోల్‌కతాకు వెళుతున్న కొరియర్ లారీ పూతలపట్టు నుంచి రాజమండ్రికి కూల్‌డ్రింక్స్‌తో వెళుతున్న మరో లారీని వెనుకవైపు ఢీకొంది. ఈ ప్రమాదంలో కొరియర్ లారీలో మంటలు చెలరేగాయి. దీంతో కొరియర్ లారీ డ్రైవర్ ఫిరోజ్ (27) సజీవ దహనమయ్యాడు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పెళ్లకూరు ఎస్ఐ నాగరాజు సంఘటన స్థలానికి చేరుకున్నారు. అగ్నిమాపక శాఖ సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలను అదుపు చేశారు. అయితే అప్పటికే లారీడ్రైవర్ ఫిరోజ్ మంటల్లో చిక్కుకొని మృతిచెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో 78,905 మంది ఓటర్లు




దక్షిణ మధ్య రైల్వే చిత్రపటం

**గుంతకల్లు రైల్వే,అక్టోబరు 26,ప్రభాతవార్త** రానున్న డిసెంబరులో జరుగనున్న రైల్వే కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలలో తెలుగు రాష్ట్రాలలోని దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో మొత్తం 78,905మంది రైల్వే సిబ్బంది(ఓటర్లు) తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. డిసెంబరు 4,5,6వ తేదీల్లో జరుగనున్న రైల్వే రాహస్య బ్యాలట్ ఎన్నికలు-03లో జోన్ పరిధిలోని సికింద్రాబాద్ డివిజన్‌లో 21,178మంది ఓటర్లు ఉండగా, విజయవాడ డివిజన్‌లో 17,583మంది, గుంతకల్లు డివిజన్‌లో 14,453మంది, హైదరాబాద్ డివిజన్‌లో 6,814మంది, నాందేడ్ డివిజన్‌లో 5,252మంది, గుంటూరు డివిజన్‌లో 4,502మంది, జోనల్ ప్రధాన కేంద్రమైన రైల్ నిలయంలో 2,950మంది, లాలాగూడ వర్క్‌షాపులో 2,829మంది, గుంటుపల్లి వర్క్‌షాప్‌లో 1,998మంది, తిరుపతి సిఆర్ఎస్ వర్క్‌షాప్‌లో 1,346మంది చొప్పున మొత్తం డివిజన్‌లు, వర్క్‌షాపులలో కలిపి 78,905మంది రైల్వే సిబ్బంది(ఓటర్లు) తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

## ఐఎఎస్ అధికారి అమోయ్‌కుమార్‌పై కొనసాగుతున్న ఫిర్యాదులు

**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లాలో గతంలో పనిచేసి ప్రస్తుతం పశు సంవర్ధక శాఖలో వున్న ఐఎఎస్ అధికారి అమోయ్ కుమార్‌పై ఫిర్యాదు చేసేందుకు బాధితులు బషీర్‌బాగ్ లోని ఎన్‌ఫోర్స్ మెంట్ డైరక్టరేట్ కార్యాలయానికి క్యూ కడుతున్నారు. శనివారం నాడు పది మందికి పైగా బాధితులతో పాటు వారి వెంట మరికొందరు వచ్చి ఈడీ అధికారులకు తమకు జరిగిన అన్యాయంపై ఫిర్యాదు చేశారు. అమోయ్ కుమార్ కలెక్టర్‌గా వున్న సమయంలో వట్టినాగులపల్లిలోని శం కర్ హిల్స్ ప్లాట్‌లో జరిగిన గోల్‌మాల్ వ్యవహారంపై ఇక్కడి ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు శనివారం నాడు ఈడీ అధికారులకు సవివరంగా ఫిర్యాదు చేశారు. అప్పట్లో ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకుని అమోయ్ కుమార్ అనేక అక్రమాలకు పాల్పడ్డారని, 200 ఎకరాలను రియల్టర్లకు అక్రమ రిజిస్ట్రేషన్ చేశారని వారు తమ ఫిర్యాదులో తె లిపారు. తమకు అంతకు ముందే కేటాయించిన ప్లాట్లను తిరిగి ఎకరాలుగా మార్చి అడ్డగోలుగా రిజిస్ట్రేషన్ చేశారని, ఈ క్రమంలో రాత్రికి రాత్రి తప్పుడు పత్రాలు సృష్టించారని బాధితులు వాపోయారు. తాము 40 ఏళ్లుగా పొజిషన్‌లో వుంటే పోలీసులతో వెళ్లగొ ట్టే ప్రయత్నం చేశారని వారు ఆరోపించారు. సర్వే నంబర్ 111 నుంచి 179 వరకు 460 ఎకరాల భూమి వుందని వీటిపై 3300 మంది ప్లాట్ యజమానులు వుంటున్నారని, దాదాపు 30 వేల కో ట్ల రూపాయల విలువైన ఈ భూము లను అన్యాయంగా ఇతరులకు ధారాదత్తం చేశారని వారు వా పోయారు. ఈ గోల్‌మాల్‌లో ఒక్క అమోయ్ కుమార్ మాత్రమే నిందితుడు కాదని ఆయన వెంట మరి కొందరు పెద్దల పాత్ర వుందని, వానిపైనా విచారణ చేయాలని బాధితులు ఈడీ అధికారులకు ఫిర్యాదు చేశారు.

## నాడు టిడిపిని ఓడించడానికి ప్రయత్నించారు.. నేడు ఆన్‌లైన్లో సభ్యత్వానికి దరఖాస్తులు చేస్తున్నారు

### శ్రీకాళహస్తి రాష్ట్రంలోనే నంబర్ వన్ కావాలి!

### ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి




సభ్యత్వ నమోదు ప్రచారంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 26 ప్రభాతవార్త:** ఇటీవల జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఓడించటానికి వ్యూహాలు పన్నిన వారు, శత విధాలా ప్రయత్నించిన వారు నేడు ఆన్‌లైన్లో తెలుగుదేశం సభ్యత్వం కోసం దరఖాస్తులు చేసుకోవటం గమనించదగ్గ విషయం అని శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి అన్నారు. పార్టీ ఆదేశాల మేరకు శనివారం ఆయన పార్టీ సభ్యత్వనమోదు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న పార్టీ తెలుగుదేశం అన్నారు. రాష్ట్రంలోనే సభ్యత్వ నమోదులో శ్రీకాళహస్తి మొదటి స్థానంలో ఉండాలని ఆయన పిలుపు నిచ్చారు. ప్రతి ఇంటిపై తెలుగుదేశం జెండా ఎగరాలని పిలుపు నిచ్చారు. పార్టీ సభ్యత్వం రూ.100 చెల్లించి చేరితో అలాంటి వారికి ఆపద సమయంలో రూ.5లక్షల ఆర్థిక వెసులుబాటు కల్గుతుందని వివ రించారు. నేడు ప్రతి ఒక్కరికి వైద్య సదు పాయాలు అవ సర మౌతు న్నాయని తెలిపారు. కాబట్టి ప్రమాద భీమా ద్వారా తెలుగుదేశం పార్టీ ఆదుకుంటుందని సుధీర్‌రెడ్డి వివరించారు.

**సభ్యత్వం కోసం వైకాపా శ్రేణులు ఉత్సాహం:** శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజల నాడిని చూసిన వైకాపా నాయకులు తెలుగుదేశం సభ్యత్వం కోసం ప్రాకులాడుతున్నారని ఉత్సాహం చూపుతున్నారని వివరించారు. నియోజక వర్గంలో ఐదేళ్ళ పాటు అత్యూత్సాహంతో తెలుగుదేశం నాయకుల మీద అక్రమ కేసులు నమోదు చేసారు. నేడు ఆన్‌లైన్లో తెలుగుదేశం సభ్యత్వం కోసం దరఖాస్తు చేసుకున్నారని వివరించారు. సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేసుకుంటూ తాము అధికార పార్టీ అనుయాయులమని అధికారులను, ప్రజల్ని మభ్య పెట్టెందుకు ప్రయత్నిస్తున్నారని అలాంటి ప్రమాదకర పరిస్థితిని పార్టీ గుర్తిస్తుందన్నారు. సభ్యత్వ నమోదులో పార్టీ అధిష్టానం జాగ్రత్తగా వ్యవహరిస్తుందని సుధీర్‌రెడ్డి అన్నారు. వైకాపా నాటకాలాడుతూ తాము అధికార పార్టీ అని చెప్పుకుంటూ ఇసుక అక్రమ రవాణా, మద్యం, భూకుంభకోణాల కేసుల నుంచి తప్పించు కొనుటకు ప్రయత్నిస్తూ తెలుగుదేశం పార్టీకి అవినీతి మరకలు అంటిస్తున్నారని ఈ ప్రమాదాలను గుర్తించాలని సుధీర్‌రెడ్డి కోరారు. కార్యక్రమాల్లో పట్టణ పార్టీ అధ్యక్షుడు విజయ కుమార్ నాయుడు, చెంచయ్య నాయుడు, చలపతి నాయుడు, జయచంద్రనాయుడు, కంఠారమేష్ పాల్గొన్నారు.

## కర్నూలు కార్యాలయంలో రాష్ట్ర విద్యుత్ ప్రణాళికపై చర్చ

### లక్ష్యాలను కమిటీకి వివరించిన ప్రధాన కార్యదర్శి విజయానంద్

**విజయవాడ అక్టోబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర విద్యుత్ సమన్వయ ఫోరమ్ సమావేశం విద్యుత్ నియంత్రణ మండలి-కర్నూలు కార్యాలయంలోని సమావేశ మందిరంలో చైర్మన్ జస్టిస్ సి వి నాగార్జున రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆర్థిక సంవత్సరం 2024-25 నుండి 2028-29 వరకు అమలు చెయ్యబడే రాష్ట్ర విద్యుత్ ప్రణాళికపై చర్చ జరిగింది. విజయానంద్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ఇంధన శాఖ మరియు సి ఎం డి/ ఏ పి ట్రాన్స్కో రాష్ట్ర విద్యుత్ ప్రణాళిక యొక్క ముఖ్య ఉద్దేశ్యాలను లక్ష్యాలను కమిటీ కి వివరించారు. ఈ రాష్ట్ర విద్యుత్ ప్రణాళికను ప్రభుత్వం ఇప్పుడు ఇవ్వబోయే ప్రతిష్టాత్మకమైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ లోని ముఖ్య అంశాలను కూడా పరిగణలోకి తీసుకుని కావలసిన మార్పులు చేయాలని రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి చైర్మన్ జస్టిస్ నాగార్జున రెడ్డి సూచించారు. రాష్ట్ర విద్యుత్ ప్రణాళికపై ఈ కొత్త సమీకృత స్వచ్ఛ ఇంధన పాలసీ యొక్క ప్రభావం చాలా ఉండగలదని దానివల్ల ప్రస్తుత ప్రణాళికను పున:సమీక్షించాల్సిన అవసరం ఎంతైనా వుంది అని చైర్మన్ చెప్పారు. రాష్ట్రము లోని విద్యుత్ పంపిణీ సంస్థలు ప్రతి సంవత్సరం డిసెంబర్ నెల చివరికల్లా తదుపరి ఆర్థిక సంవత్సరానికి అమలు అయ్యే కాస్ట్ డేటా కు నియంత్రణ మండలి యొక్క అనుమతి, నిబంధనల ప్రకారం తీసుకోవాలసి వుందని తెలిపారు. పొరుగు రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రంలో విద్యుత్ పరికరాల అంచనా వ్యయాలు ఎక్కువగా ఉన్నాయని వాటిని అదుపు చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని చైర్మన్ ఆదేశించారు. ప్రతి విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలో విద్యుత్ నియంత్రణ మండలి తరపున ఒక ప్రత్యేక అధికారి నియమించాలని వారు సంస్థ పరిధిలో లైన్లు, ఉప కేంద్రాలు తనిఖీ చేసి , భద్రతా చర్యల నిమిత్తం తగు సూచనలు సలహాలు చేస్తారని వాటిని కమిషన్ ఆదేశాలు గా భావించి పంపినీ సంస్థలు అమలు చెయ్యాల్సి వుంటుందని చైర్మన్ వెల్లడించారు. పంపిణీ సంస్థలు వినియోగదారుల సేవయే పరమావధిగా భావించి పూర్తి అంకిత భావంతో పని చెయ్యాలని నియంత్రణ మండలి ఎప్పుడూ పంపిణీ సంస్థలను మెరుగైన వినియోగదారుల సేవలు అందించే విషయంలో బలోపేతం చేస్తుంటుందని చైర్మన్ తెలిపారు. విద్యుత్ నియంత్రణ మండలి నుంచి ఠాకూర్ రామ సింగ్ మెంబర్ టెక్నికల్ పి వెంకట రామ రెడ్డి మెంబెర్ ఫైనాన్స్ , చక్రధర్ బాబు ఎం డి జెన్కో పంపిణీ సంస్థల సీఎండీ లు పట్టం షెట్టి రవి , సంతోష్ రావు, జేఎండీ ఏ పి ట్రాన్స్కో కీర్తి చేకూరి , కేంద్ర ప్రభుత్వ సంస్థలైన ఎన్ టి సి, సెకి ప్రతినిదులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## రైల్వేలో ముగిసిన కార్మిక సంఘాల నామినేషన్ల గడువు

### - నామినేషన్లు దాఖలు చేసిన ఆరు కార్మిక సమాఖ్యల అనుబంధ సంఘాలు

### - ధరావత్తు రూపంలో రైల్వేకు రూ.3లక్షల ఆదాయం

**గుంతకల్లు రైల్వే,అక్టోబరు 26,ప్రభాతవార్త** దేశవ్యాప్తంగా రానున్న డిసెంబరు 4,5,6వ తేదీల్లో జరుగనున్న రైల్వే కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలలో నామినేషన్ల గడువు ముగిసేనాటికి దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో మొత్తం ఆరు కార్మిక సంఘాలకుగాను ఆరు నామినేషన్లు దాఖలు అయ్యాయి. దీంతో డిపాజిట్లు రూపేన మొత్తం రూ.3లక్షలు రైల్వే ఖజానాకు రాబడి వచ్చింది. అఖిల భారత రైల్వే కార్మిక సమాఖ్య అనుబంధ సంస్థ దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ ఒకటి, నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ రైల్వేమెన్ కార్మిక అనుబంధ సంస్థ దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ ఒకటి, భారతీయ రైల్ మజ్దూర్ సంఘ్ అనుబంధ సంస్థ దక్షిణ మధ్య రైల్వే కార్మిక సంఘ్ ఒకటి, ఎంఐఆర్‌యుటి అనుబంధ సంస్థ ఇండియన్ రైల్వే ట్రాక్ మెయింటైనర్ యూనియన్ ఒకటి, ఐఆర్ఎంయు తరుపున రైల్వే మజ్దూర్ యూనియన్ ఒకటి, హెచ్ఎంకెపి తరుపున ఆర్‌యుఎం ఒకటి చొప్పున మొత్తం ఆరు కార్మిక సంఘాల నుంచి ఆరు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఒక్కో నామినేషన్ దాఖలుకు ధరావత్తుగా రూ.50వేలు చొప్పున ఆరు నామినేషన్లకు రూ.3లక్షలు ఎన్నికల్లో పోటీ చేసే కార్మిక సంఘాల అభ్యర్థులు ధరావత్తును చెల్లించారు.

## నేటి నుంచి ముత్యాలమ్మ జాతర

**గురజాల, అక్టోబరు 26 ప్రభాతవార్త:** గురజాల నగర పంచాయతీలో కొలువైన గ్రామ దేవత శ్రీముత్యాలమ్మ తల్లి కొలుపుల జాతర మహోత్సవం ఆదివారం నుంచి గురువారం వరకు వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి సభ్యులు శనివారం తెలిపారు. ఆదివారం బియ్యం కొలతతో ఉత్సవాలను ప్రారంభించ నున్నట్లు చెప్పారు. గురువారం శిడిమానుతో ఉత్సవాలు ముగుస్తాయన్నారు. ప్రజలు అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కమిటి సభ్యులు కోరారు.

# ఉమ్మడి అనంతపురం జిల్లా సాగునీటిపై ఐక్య పోరాటాలు

### - సిఎం చంద్రబాబుకు సమస్యలు నివేదించాలని నిర్ణయం

### - మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యే దృష్టికి సమస్యలు

### - సాగునీటిపై సిపిఎం చర్చా వేదికలో తీర్మానాలు

**అనంతపురం, అక్టోబర్ 26 ప్రభాతవార్త బ్యూరో** ఉమ్మడి అనంతపురం జిల్లాలో జిల్లా సాగునీటి వనరుల అభివృద్ధి కోసం జిల్లా మేధావులు, మీడియా ప్రతి నిధులతో స్థానిక ఎన్జీఓ హోంలో శనివారం సిపిఎం చర్చా వేదిక నిర్వహించింది. సాగుఈనటి సమస్యల సాధన కోసం రాజకీయాలకు అతీతంగా కలిసివచ్చే పార్టీలు, రైతు సంఘాలు, ప్రజా సంఘాలు, ఇతర వర్గాలతో కలిసి పాలక ప్రభుత్వపంఐ ఒత్తిడి తెచ్చే విధంగా ఐక్య పోరాటాలు నిర్వహజంచాలని సమావేశం నిర్వహించింది. సాగునీటి సమస్యలపై జిల్లా మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలను కలిసి వివరించాలని సమావేశంలో వ్యక్తులు అభిప్రాయపడ్డారు. సిపిఎం నేతలు రాంభూపాల్, నల్లప్ప అధ్యక్షతన జరిగిన ఈ చర్చా వేదికలో ఈ క్రింది తీర్మాణాలు ఆమోదించారు. తీర్మాణాలు ఇలా ఉన్నాయి.. హెచ్ఎల్‌సీ ఆధునీకరణ పనులు సంవత్సరంలోపు పూర్తి చేయాలి, తుంగభద్ర డ్యాంకు కొత్తగేట్లను అమర్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కర్ణాటక ప్రభుత్వంతో చర్చలు జరపాలి, 6,300 క్యూసెక్కుల సామర్థ్యంతో హంద్రీనీవా కాలువ వెడల్పు చేయాలి, పంట కాల్వలు నిర్మాణం చేపట్టాలి, భైరవానితిప్ప ప్రాజెక్టుకు హంద్రీనీవా నీరు ఇవ్వాలి, యాడికి కాల్వ పూర్తి చేసి సాగునీరు ఇవ్వాలి, సుబ్బరాయ సాగర్ రిజర్వాయర్‌కు నీరు విడుదల చేయాలి, పిఎబిఆర్‌కుడికాలువ ద్వారా చెరువులు నింపాలి, చెరువులు కుంటల పరిరక్షణ సంవత్సరం ప్రణాళిక రూపొందించి నిధులు కేటాయించాలి. చర్చ వేదికలో భవిష్యత్ కార్యాచరణ ఇలా తీర్మానించారు. వాటి వివరాలు ఉన్నాయి. ఈ నెల చివరిలోపు రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రిని కలిసి బడ్జెట్ ప్రతిపాదనల్లో జిల్లా సాగునీటి పనుల కోసం నిధులు కేటాయించానలి కోరడం, వచ్చే నెల మొదటి వారంలో జిల్లాలోని ఎంఎల్ఏ, ఎంపిలను కలిసి వినతిపత్రం ఇవ్వడం, వచ్చే నెల మొదటి వారంలో రాష్ట్ర ముఖ్యమంత్రిని జిల్లా మేధ్యావులు, మీడియా ప్రతినిధుల బృందం కలవడం, రైతులతో ప్రాజెక్టు వారీగా కమిటీలు వేయడం చర్చ వేదికలో రాజకీయ పార్టీలు, ప్రజా రైతు సంఘాలు, మేధావులు, జర్నలిస్టులు పాల్గొన్నారు. చర్చ వేదికలో పాల్గొన్న వారిలో వి.రాంభూపాల్, డాక్టర్ గేయానంద్, ఎస్ఎం.బాషా, మానవ హక్కుల వేదిక చంద్రశేఖర్, సత్యబోస్, భానుజా, వికె.రంగారెడ్డి, లాయర్ అబ్దుల్ రసూల్, తరిమెల అమర్‌నాథ్‌రెడ్డి, గోవిందరాజులు, శ్రీనివాసరావు, భోగేశ్వర్‌రెడ్డి, రాహుల్, తిరుపాల్, ప్రభాకర్ ఫర్టిలైజర్ ప్రభాకర్‌రెడ్డి, ఓ.నల్లప్ప, బాలరంగయ్య, నాగేంద్ర, చంద్రశేఖర్‌రెడ్డి, కృష్ణమూర్తి, రామిరెడ్డి, ఆర్‌వి.నాయుడు, నాగమణి, చంద్రిక, రాయుడు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం నేత రాంభూపాల్

## నిర్మాణాలు లే అవుట్లు ఆన్ లైన్ అనుమతుల పోర్టర్‌లో మార్పులు

**విజయవాడ అక్టోబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** నిర్మాణాలు లే అవుట్లు ఆన్ లైన్ అనుమతుల పోర్టర్‌లో మార్పులు చేస్తున్న ప్రభుత్వం. సర్వర్ డేటా బదలాయింపులో భాగంగా పలు రోజుల పాటు సేవలు నిలిపివేత. వచ్చే నెల 4వ తేదీ వరకూ అందుబాటులో ఉండని ఎపిడిపిఎంఎస్ పోర్టల్ సేవలు. ప్రస్తుతం అమెజాన్ వెబ్ సర్వీసెస్ లో ఉన్న డేటాను స్టేట్ డేటా సెంటర్ కు బదలాయిస్తున్నాం. మైగ్రేషన్ లో భాగంగానే వెబ్ సైట్ నిలిపివేత. తిరిగి వెబ్ సైటన అందుబాటులోకి వచ్చిన తర్వాత భవన లే అవుటక్లకు యధావిధిగా ఆన్‌లైన్‌లో అనుమతులు జారీ చేస్తాం.

ప్రజలు, బిల్డర్లు, డైవల పర్స్, ఇంజినీర్లు గమనించాలని కోరుతున్నాం.

# తిరుమల సమాచారం

## పనులు వేగవంతం చేయండి

### -ఎస్వీమ్యూజియం సందర్శనలో అదనపు ఇఒ చౌదరి



**తిరుమల,అక్టోబర్ 26ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల ఆలయం తరహాలో భక్తులు ఎస్వీమ్యూజియం సందర్శించి అనుభూతిపొందేలా తీర్చిదిద్దుతున్న పనులను త్వరగా పూర్తిచేయాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అన్నారు. శనివారం ఎస్వీమ్యూజియం సందర్శించి పనులను, ఇక్కడ విగ్రహాలు, పురాతన వస్తువులు భక్తుల సందర్శనార్థం ఏర్పాటుచేస్తున్న వాటిని పరిశీలించారు. అంతా బావుందని, ఈ పనులు త్వరగా పూర్తిచేసి భక్తులకు అందుబాటులో తీసుకురావాలన్నారు. ఈ తనిఖీల్లో టిటిడి మ్యూజియం అధికారిణి విజయలక్ష్మి, డిప్యూటీ ఇఒ ఆశాజ్యోతి, ఇఇ 1 సుబ్రమణ్యం, పిఆర్ఒ నీలిమ పాల్గొన్నారు.

## ప్రజలందరిపై వెంకన్న ఆశీస్సులుండాలి శ్రీవారి సేవలో ప్రముఖులు



**తిరుమల,అక్టోబర్ 26ప్రభాత వార్త ప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలకు శుభాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు ప్రముఖులు తెలిపారు. శనివారం కేంద్రమంత్రి శోభక రందలాజీ, యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, సినీనటి ఐశ్వర్యరాజేశ్ ఉదయం తిరుమలకు చేరుకుని ఆలయంలోనికి వచ్చారు. విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో వెంకన్నను దర్శించుకుని తీర్థప్రసాదాలుఅందుకున్నారు.

## తిరుపతిలో మరో స్టార్‌హోటల్‌కు బాంబు బెదరింపు

### - నిశితంగా తనిఖీలు చేసిన బిడిటీమ్



**తిరుపతి,అక్టోబర్ 26ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ యాత్రాస్థలంతిరుపతిలో మరో సారి ఓ స్టార్ హోటల్‌కు బాంబు బెదిరింపు ఈ మెయిల్ రావడంతో యాజమాన్యం హడలిపోయారు. ఉన్నపళంగా శనివారం ఉదయం ఈ సంఘటన చోటుచేసుకోవడంతో తిరుపతిజిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు ఆదేశాలతో తిరుపతి అడిషనల్ ఎస్పీ రవిమనోహరాచారి, తిరుపతి డిఎస్పీ జొన్నలగడ్డ వెంకటనారాయణ, సిఐలు రామ్‌కిశోర్, శ్రీనివాసులు తమతమ సిబ్బందితోబాటు బాంబుడిస్పోజల్ టీమ్‌లతో లీలామహల్‌కూడలి సమీపంలోని ఆ హోటల్‌లోపల, వెలుపల నిశితంగా తనిఖీ చేశారు. ఎక్కడా కూడా బాంబులు లేవని తేల్చారు. తిరుపతిలో భద్రత విభాగం మరింత అప్రమత్తమైంది. అయితే ఇదే సమయంలో హోటళ్ళకు బాంబు బెదిరింపు ఈమెయిల్స్ వస్తుండటంతో హోంశాఖ మరింత తీవ్రస్థాయిలో తిరుపతి, తిరుమలలో భద్రతను పెంచేందుకు చూడాలని పలువురు యాత్రికులు కోరుతున్నారు. ఇప్పటికే రెండురోజుల క్రిందట తిరుపతిలోని ఐదు హోటళ్ళకు బాంబుబెదిరింపు ఈ మెయిల్స్ వచ్చిన విషయం విదితమే. హోటళ్ళకు, లాడ్జీలకు వస్తున్న యాత్రికులపై మరింతగా నిఘా ఉంచాలని, సిసికెమెరాలు నిశితంగా పర్యవేక్షిస్తూ ఉండాలని ఎస్పీ సుబ్బరాయుడు అధికారులను ఆదేశించారు.

## సొంతంగా నెయ్యితయారీకి సిద్ధమవ్వాలి

### - ఎస్వీగోశాల తనిఖీల్లో టిటిడి ఇఒ శ్యామలరావు



**తిరుమల,అక్టోబర్ 26ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడికి అవసరమైన స్వచ్ఛమైన నెయ్యిని సొంతంగా సమకూర్చుకునే దిశగా సిద్ధంకావాలని, అందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని టిటిడి ఇఒ శ్యామలరావు అధికారులకు ఆదేశించారు. టిటిడి ఎస్వీగోశాలను శనివారం ఆయన తనిఖీ చేశారు. ఇక్కడ పుష్పాలతో అగరబత్తీల తయారీ, నెయ్యిప్లాంట్ పనులు, ఫీడ్‌మిక్సింగ్ యూనిట్‌ను పరిశీలించారు. అగరబత్తీలకు మంచి డిమాండ్ ఉండటంతో మరింత నాణ్యతతో ఉండాలని సూచించారు. ఈ తనిఖీల్లో జెఇఒ గౌతమి, సిఇ సత్యనారాయణ, ఎస్ఇలు జగదీశ్వర్‌రెడ్డి, మనోహరం, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## భక్తులను సురక్షితంగా గమ్యస్థానాలకు..

### - రవాణా విభాగంలో ఆయుధపూజలు



**తిరుమల,అక్టోబర్ 26ప్రభాతవార్తప్రతినిధి:** భక్తులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడంలో టిటిడి రవాణావిభాగం సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అభినందించారు. ప్రతి ఏడాది విజయదశమి తరువాత టిటిడి రవాణావిభాగంలో వాహనాలకు పూజలు చేసి ఆయుధపూజ జరిపించడం ఆనవాయితీ. శనివారం తిరుమలలోని రవాణా విభాగంలో, స్థానిక వర్కుషాపులో వాహనాలను పుష్పగుచ్చాలు, అరటితోరణాలతో అలంకరించారు. సురక్షితంగా వాహనాలు నడిపి భక్తులకు సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో రవాణావిభాగం జిఎం శేషారెడ్డి ,డిఐ భాస్కర్, విఎస్ఒ సురేంద్ర, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తిరుపతిలోని రవాణా విభాగంలో టిటిడి ఇఒ శ్యామలరావు, జెఇఒ గౌతమి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వాహనాలను సుందరంగా అలంకరించారు.

## బొగ్గు గనుల సంప్రదింపుల సంఘం సభ్యుడిగా ఎంపి రవిచంద్ర

**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** కేంద్ర బొగ్గు, గనుల శాఖ సంప్రదిం పుల సంఘం సభ్యునిగా తెలంగాణ ఎంపి వి రవిచంద్ర నియమితులయ్యారు. ఈ సంప్రదింపుల సంఘానికి ఛైర్మన్‌గా కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్‌రెడ్డి వ్యవహరిస్తారు.

ANANTAPURAMU MUNICIPAL CORPORATION
e-PROCUREMENT - Tender Notice

| Sl. No | Tender Notice No | 118/2024-25/ to 131/2024-25 /NCAP/ General Funds/SE/EE |
|---|---|---|
| 1. | Scope of work | S&D VT Pump, Induction Motor, Llaying of CC Roads & Drains, S&D of LED Lights Engaging Security Guards, S&D of Lime & Providing of Display Screen etc., |
| 2 | No. of Works | 14 Nos. (Short Tender - 8 Nos, 14 Days- 6 Nos |
| 3. | Estimate Cost Ranging | Rs. 1.75 to 200.00 Lakhs |

Note : The details of tender may be seen on e - procurement market Place available @ https://tender.apeprocurement.gov.in

sd/- Commissioner, Municipal Corporation, Anantapuramu

రాష్ట్రంలో ధాన్యం అమ్ముకునేందుకు రైతులకు ఆదిలోనే కష్టాలు ప్రారంభమయ్యాయి. కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో జాప్యం, గోనెసంచులు, కాంటాలు,తేమకొలిచే యంత్రాలు, సన్నరకాల గుర్తింపునకు అవసరమైన పరికరాలు, రవాణా,హమాలీలు తదితర సమస్యలు రైతులను వెంటాడుతున్నాయి.దీనికి తగినట్లుగా వాతావరణంలోమార్పు చోటు చేసుకోవడంతో రైతులు తమ ధాన్యాన్ని కల్లాల్లోనే తక్కువ ధరలకు తెగనమ్ముకుంటున్నారు. వరి వేసి కోసి 20 రోజులు దాటినా ఇంతవరకూ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించ లేదని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చెందుతున్నారు.అక్కడక్కడా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినా వాటి వద్దకూడా పూర్తి స్థాయిలో గన్నీ బ్యాగ్‌లు, తేమ కొలిచే యంత్రాలు వంటివాటిని ఏర్పాటు చేయకపోవడంతో ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగడంలేదు. దీంతో వడ్లను కల్లాలు, వ్యవసాయ మార్కెట్ యార్డులు, రోడ్లపై ఆరబోసుకుని వాటికి కాపలాకాస్తున్నారు. వర్షంపడితే ఎక్కడ ధాన్యం తడిసిపోతుందోనన్న ఆందోళనలతో దళారులను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదునుగా దళారులు, వ్యాపారులు రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో దళారులు నేరుగా కల్లాల్లో ధాన్యం కొనుగోలుకు దిగుతున్నారు. ధాన్యానికి 5కిలోల వరకు కడ్తా తీస్తుండడంతో రైతులు నష్టపోతున్నారు. దీంతోపాటు రవాణా, కూలీ రేట్లను కలుపుకొని ధాన్యం కొనుగోలు చేసే సమయంలో క్వింటాలుకు సుమారు 400 రూపాయల నుండి వెయ్యి రూపాయల వరకూ రైతులు నష్టపోవాల్సిన పరిస్థితి తప్పడంలేదు. ఈ విధంగా ఈ నెల మొదటివారం నుండి నిజామాబాద్, ఖమ్మం, ఆదిలాబాద్, జనగామ, సిద్దిపేట్, వరంగల్ తదితర జిల్లాల్లో దళారులు జోరుగా ధాన్యం కొనుగోలు చేస్తున్నారు.వివిధ కారణాలు చెప్పి క్వింటాలుకు 4 నుండి 5 కిలోల వరకూ తరుగు తీస్తున్నారు.

# ధాన్యం కొనుగోలు కష్టాలు

**సిహెచ్ వి వి రఘుబాబు**

తెలంగాణలో ధాన్యం కొనుగోళ్ల సమస్యలు నానాటికీ పెరుగుతున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు, అకాల వర్షాలు, వరదలు, తెగుళ్లను తట్టుకుని బయటపడ్డ, పండిన పంటను విక్రయించడం అన్నదాతలకు విషమ పరీక్షగా మారింది. ప్రస్తుతం మబ్బులు, వర్షాలు భయపెడుతుండటంతో రైతులు వరి మాసూళ్లను చేసి కొనుగోళ్ల కోసం పడికాపులు కాస్తున్నారు. వానాకాలం మార్కెటింగ్ సీజను ప్రారంభమై దాదాపు నెల రోజులు అవుతున్నా సరిపడా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో రైతాంగానికి ఆదిలోనే ఆటంకాలు ఎదురవుతున్నాయి. మరోపక్క కొనుగోలు చేసిన కేంద్రాల్లో ధాన్యం అమ్ముకునేందుకు సౌకర్యాలు, యంత్రాలు, పరికరాలు లేక రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇదే సమయంలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని దించుకునేందుకు మిల్లర్లతో పౌర సరఫరాల సంస్థ ఒప్పందం చేసుకోలేదు. కానీ ఇంత వరకూ ఎటువంటి ఒప్పందం లేదు. దీంతో కోతలు కోసిన ధాన్యాన్ని కల్లాలు, రోడ్ల మీదే రాశులుగా పోసి ఎదురుచూపులు చూస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా వానాకాలం సీజనులో 60.8 లక్షల ఎకరాల్లో వరిసాగు చేశారు. ఆసిఫాబాద్ జిల్లాలో 45వేల ఎకరాల్లో పూర్తిస్థాయిలో సన్నరకం ధాన్యాన్ని సాగుచేశారు.అలాగే రాష్ట్రంలోని మంచిర్యాల, మహబూబాబాద్,సూర్యాపేట్, నల్లగొండ, జగిత్యాల, కామారెడ్డి,నిజామాబాద్, పెద్దపల్లి తదితర జిల్లాల్లో వరిసన్నరకాలను అత్యధికంగా సాగు చేశారు.మొత్తంగా 60.8లక్షల ఎకరాల్లో సాగైన వరికి 146.70లక్షల టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా. ఇందులో 91 లక్షల టన్నుల మేర కొనుగోలు కేంద్రాలకు వస్తుందని అంచనా. ఇక ఈ ధాన్యంలో 50లక్షల టన్నుల మేర సన్నరకం ఉంటుందని భావిస్తోంది. ఇక మహబూబ్‌నగర్, ఖమ్మం, కామారెడ్డి, నల్లగొండ, భువనగిరి, సూర్యాపేట్, కరీంనగర్, నిజామాబాద్ వంటి జిల్లాల్లో ముందస్తుగా వరి సాగు చేయడంతో ఇప్పటికే 75 శాతం కోతలు పూర్తయ్యాయి. ఈ మార్కెటింగ్ సీజన్‌లో రాష్ట్రంలో 7,250 ధాన్యం కొనుగోలు కేంద్రాలు అవసరం అవుతాయని అంచనా. ఇందుకు గోనె సంచులు, తేమ కొలిచే పరికరాలు, తూకం తూసే యంత్రాలు తదితర వాటిని సమకూర్చాల్సి ఉంటుంది. అయితే ఇప్పటి వరకూ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 2,600 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ 25 రోజుల్లో కొనుగోలు చేసింది దాదాపు 30 వేల టన్నులు మాత్రమే. ధాన్యం కొనుగోలు నిమిత్తం ముందుగానే అందుకు అవసరమైన వస్తువులను సమకూర్చాల్సి ఉండగా, ఇప్పటికీ అవి అందుబాటులోరాకి రాలేదు. కొనుగోలుకు అవసరమైన వస్తువుల కోసం మార్కెటింగ్‌శాఖ ద్వారా ఇప్పుడు టెండర్లు పిలవడం అధికారుల పనితీరుకు అద్దం



పడుతోంది. హాకా సంస్థ సుమారు 90 వేల టార్పాలిన్ల కొనుగోలుకు ఈ నెల 22న టెండర్లు పిలిచింది. ఇక ప్యాడీక్లీనర్లు, టార్పాలిన్లు, వేయింగ్ మిషన్లు, తేమ కొలిచేయంత్రాలు, సన్న గింజనలు కొలిచే కాలిపర్స్ పరికాల కొనుగోలుకు ఆగ్రోస్‌సంస్థ ఈనెల 10న టెండర్లు పిలిచింది. ఈ టెండరు ప్రక్రియ నవంబరు నెలలో కాని పూర్తయ్యే పరిస్థితులు లేవు. ధాన్యం కొనుగోళ్లకు ముఖ్యంగా గోనె సంచులకు సివిల్ సప్లై సంస్థ 5న 7 కోట్ల పాత గన్నీ సంచులకు టెండర్లు పిలిచింది. ఇప్పటి వరకూ ఇది పూర్తి కాలేదు. అవి ఎప్పుడు వస్తాయి, కొనుగోలు కేంద్రాలకు ఎప్పుడు చేరతాయనేది అధికారులకే తెలియాలి. ఈ సీజనులో దాదాపు 22 కోట్ల గన్నీ సంచులు అవసరం అవుతాయని అంచనా. అయితే ఇందులో 7 కోట్లు పాత గన్నీ సంచుల కాగా, మిగిలినవి కొత్తవి కావాల్సి ఉంది. కానీ పాత గన్నీ సంచులకే టెండర్లు పిలిచారు. మరోపక్క గ్రామాల్లో కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు స్థలసమస్య వేధిస్తోంది. అరకొరకగా ఉన్న స్థలంలో ధాన్యం ఆరబోసేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మార్కెటింగ్ అధికారులు సరఫరా చేయకపోవడంతో ధాన్యం తడిసి పోకుండా టార్పాలిన్లను కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతులకు అందించడం లేదు. దీనికి తగినట్లుగా గోనె సంచులు, లారీల సమస్య ఏటా వేధిస్తోంది. ధాన్యం కొనుగోళ్లకు సంచుల కొరత లేదంటూనే క్షేత్ర స్థాయిలో మాత్రం రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు సంచులే లేవనే నెపంతో వారంలో ఓ రోజు కొనుగోళ్లు నిలిపివేస్తున్నారు. లారీల కొతర కారణంగా కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలను తరలించకపోవడంతో వర్షాలకు తడుస్తున్నాయి. మరోపక్క నల్లగొండ, ఆదిలాబాద్, ఖమ్మం, సిద్దిపేట్, మహబూబ్‌నగర్ తదితర జిల్లాల్లో కొనుగోలు కేంద్రాలను సరిపడా ప్రారంభించకపోవడంతో రైతులు దళారులు, మిల్లుల బాట పడుతున్నారు. దీన్ని ఆసరాగా చేసుకున్న కొన్ని మిల్లుల వద్ద అప్పుడే దోపిడీ మొదలైంది. కేంద్రం నిర్ణయించిన ధాన్యం మద్దతు ధర గ్రేడ్ ఎ రకాలకు క్వింటాలు రూ.2,320, సాధారణ రకాలకు రూ.2,300 గా ఉంది. సన్నాలకు ప్రభుత్వం రూ.500 బోనస్ నిర్ణయించడంతో ఈ రకాలకు క్వింటాలుకు రూ.2,800 చెల్లించాల్సి ఉంటుంది. అయితే తేమ శాతం ఎక్కువగా ఉందంటూ పలు మిల్లులల్లో కనీస మద్దతు ధర చెల్లించకుండా దోపిడీ చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాల సమస్యలతో రైతులు మిల్లర్లు, దళారులను ఆశ్రయిస్తుంటే వారు మాత్రం తేమ శాతం పేరుతో క్వింటాకు 1,700వేల రూపాయల నుండి 1,900 రూపాయలకు కొనుగోలు చేస్తున్నారు. అలాగే ప్రభుత్వ కేంద్రాల్లో సన్న ధాన్యం కొనుగోళ్ల ప్రారంభం కాకపోవడంతో అప్పుల బాధలు తట్టుకోలేక పలువురు రైతులుసన్న ధాన్యం కూడా బోనస్ లేకుండానే అమ్ముకుంటున్నారు. ఫలితంగా రైతులు క్వింటాలుకు దాదాపు 400 రూపాయ నుండి వెయ్యి రూపాయల వరకూ నష్టపోతున్నారు. ఇదే సమయంలో మెదక్, గజ్వేలు సిద్దిపేట, చేర్యాల, నంగునూరు, దుబ్బాక తదితర ప్రాంతాల్లో ధాన్యం కొనుగోళ్ల వ్యవహారం గందరగోళంగా తయారైంది. కేంద్రాలు తెరిచినా ఇంకా మిల్లుల ఎంపికపై స్పష్టత రాకపోవడంతో కొనుగోళ్లు ముందుకు సాగడం లేదు. పంట చేతికొచ్చినా ప్రభుత్వ కేంద్రాల్లో కొనుగోళ్లు లేకపోవడంతో రైతులు దళారుల బారిన పడుతున్నారు. వర్షాలు గుబులు పుట్టిస్తుండటంతో ఆరబెట్టిన ధాన్యాన్ని కాపాడుకునేందుకు నానా యాతనలు పడుతున్నారు. మెదక్ జిల్లా గజ్వేల్ మార్కెట్ యార్డులో ఈ నెల 3వ తేదీన కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసినా ఇక్కడ ఇప్పటివరకూ ఒక సంచైనా కొనలేదు. మెదక్ జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని పంపించేందుకు జిల్లాలో సుమారు 140 మిల్లుల వరకూ సీఎంఆర్ కోసం ఎంపిక చేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ధర తక్కువైనా వ్యాపారులకు విక్రయించుకుంటున్నారు. తేమ, సంచులు, హమాలీల పేరుతో కోతలు వేస్తూ వారు కొంటున్నారు. నిర్మల్ జిల్లాలో రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యం తరలించేందుకు ముందుగానే రవాణా వాహనాల టెండర్లను ఖరారు చేయాల్సి ఉండగా, దాన్ని జాప్యం చేయడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఆలస్యంగా టెండర్ల ప్రక్రియను చేపట్టడంతో అందులో వివాదాలు రావడంతో ఈ వ్యవహారం కోర్టుకు చేరింది. ఇలా ధాన్యం అమ్ముకునేందుకు రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. ●

# ఇక ‘తన’ కోసం!

కేరళ

**ఎ.వి.వి ప్రసాద్**

మొత్తానికి ఎన్నికల బరిలోకి దిగారు ప్రియాంకగాంధీ. కాంగ్రెస్ శ్రేణులు నిజానికి చాలా కాలం నుంచే ఆమె రాకకోసం ఎదురుచూస్తున్నాయి. ఏ ఎన్నికలు జరిగినా ఆమె పోటీ చేస్తారనే ప్రచారం కూడా విస్తృతంగా జరుగుతోంది.కానీ చివరికి ప్రచారానికే పరిమితమై ఎన్నికల రాజకీయాలకు దూరంగా ఉంటూవస్తున్నారు. నానమ్మ శ్రీమతి ఇందిరాగాంధీ పోలికలు ప్రియాంకలో ఎక్కువగా ఉన్నాయనీ, బరిలోకి దిగితే విజయావకాశాలు అధికంగా ఉంటాయనీ కాంగ్రెస్ సీనియర్ నేతలు సైతం ఆమెకు హితబోధ చేస్తూనే వచ్చారు. ముఖ్యంగా గత లోక్‌సభ ఎన్నికల్లో ఆమె కచ్చితంగా పోటీ చేయవచ్చనే అంతా భావించారు.అయితే చివరికి రాహుల్ ఒక్కరే రెండు స్థానాల నుంచి పోటీ చేశారు. ఆ రెండింటిలో ఒకటి వదులుకోవలసి రావడంతో, ఆయన వదిలిన వయనాడ్ నుంచి ఇప్పుడు ప్రియాంక పోటీ చేస్తున్నారు.సోదరుడైన రాహుల్‌గాంధీ వయనాడ్ నుంచి రెండుసార్లు అత్యధిక మెజారిటీతో విజయం సాధించడంతో అదే నియోజకవర్గం ఉప ఎన్నికకు పోటీచేస్తున్న ప్రియాంకకు కూడా విజయం నల్లేరుపై నడకలాసాగిపోవచ్చు.మళ్లీ అత్యధిక మెజారిటీతోనే ఆమెకూడా విజయం సాధించవచ్చు. కానీ ఆమె విజయం కాంగ్రెస్‌కు ఎంత వరకు ఉపకరిస్తుందనే అంశంపైనే తరువాతి పరిణామాలు ఆధారపడి ఉంటాయి.ఏప్రిల్‌లోజరిగిన లోక్‌సభ ఎన్నికలముందు రాహుల్ రెండు దఫాలుగా జరిపిన సుదీర్ఘ భారత్ జోడోయాత్ర వల్ల కాంగ్రెస్ కొన్నిసీట్లయితే పెరిగాయిగాని, కూటమి కట్టినా అధికారానికి అల్లంత దూరంలోనే ఆగిపోవలసి వచ్చింది. రాహుల్‌ని ప్రధానిగా చూడాలని శ్రీమతి సోనియాగాంధీ ఇంతవరకు అనేక ప్రయత్నాలు చేసినా అవి నెరవేరనే లేదు. ఇప్పుడు ప్రియాంక బరిలోకి దిగారుగనుక,ఆమెఇందిరమ్మ పోలికతో ఉన్నారనే ప్రచారం ఇప్పటికే బాగా జరిగింది కనుక అది కాంగ్రెస్ భవిష్యత్తుపైతప్పక తగినంత ప్రభావం చూపుతుందనే అనుకోవాలి. ఇంతకాలం కాంగ్రెస్ కోసం ఓట్లడిగాను, ఇప్పుడు నా కోసం ఓట్లడగడానికి వచ్చా’నంటూ నామినేషన్ సందర్భంగా జరిపిన అతిపెద్ద ర్యాలీలో ఆమె ప్రజలనుద్దేశించి అన్న మాటలు కూడా ఫలితాలపై ప్రభావం చూపుతాయనే అనిపిస్తుంది. ‘17 యేళ్ల వయసులో తొలిసారి నా తండ్రి రాజీవ్ గాంధీ కోసం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నాను. తర్వాత తల్లి, అన్న, ఇతర కాంగ్రెస్ నేతలకోసం 35యేళ్లుగా ప్రచారం చేస్తూనేఉన్నాను,నా కోసం నేను ప్రచారం చేయడం ఇదే మొదటిసారి.వయనాడ్ ప్రజలకు ప్రాతినిధ్యం లభించే అవకాశం రావడాన్ని ఓ వరంగా భావిస్తున్నా’నంటూ ఆమె చేస్తున్న ప్రచారం చూస్తుంటే ప్రజలలోఅది అమితమైన ప్రభావాన్ని చూపించగలదనేఅనిపిస్తుంది.



ప్రియాంక గాంధీ

రాహుల్‌గాంధీకి రాజకీయాలలో వెన్నంటి ఉంటూ ఆయనప్రధాని కావాలని ప్రియాంక కూడా చాలా కలలు కన్నారు. అయితే ఇక ఆయనకంటే ఆమెకే ప్రధాని అవకాశాలు మెరుగుపడ్డాయని కాంగ్రెస్ శ్రేణులు భావిస్తున్నట్లుగా చెబుతున్నారు. గతంలో ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలి, అమేధి నియోజకవర్గాలు కాంగ్రెస్ పార్టీకి కంచుకోటలుగా ఉంటే, ఆ జాబితాలో ఇప్పుడు వయనాడ్ కూడా చేరిందని చెప్పవచ్చు.ఉత్తర భారతంలోరాహుల్, దక్షిణాది నుంచి ప్రియాంక ఎన్నికల రాజకీయాల్లో కొనసాగితే రెండు ప్రాంతాలలోను కాంగ్రెస్ మళ్లీ పుంజుకొనే అవకాశాలున్నాయి. 2019లో ప్రియాంక ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన తర్వాత ఆమె రాయ్‌బరేలి నుంచి పోటీ చేస్తారని ఎక్కువగా అనుకొన్నారు. ఒక దశలో వారణాసి నుంచి ప్రధాని మోడీపై పోటీచేస్తారనే ప్రచారం కూడా జరిగింది.తర్వాత 2022లో జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తగినంత ప్రభావం చూపలేకపోయింది. అప్పుడే ఆమెప్రత్యక్ష రాజకీయాలలోకి రావాలంటూ దేశవ్యాప్తంగా పోస్టర్లు కూడా వెలిశాయి. చివరకు సవాళ్లు,ప్రతిసవాళ్ల మధ్య ఆమె ఇంత కాలానికి ఎన్నికల గోదాలోకి దిగి అదృష్టాన్ని పరీక్షించుకొంటున్నారు.కాంగ్రెస్ కంచుకోటఅమేధిలో రాహుల్ 2019లో ఓడిపోయినా, వయనాడ్ అఖండ విజయాన్ని అందించింది. గత ఏప్రిల్ ఎన్నికల్లోనూ ప్రజలు ఆయననే అక్కున చేర్చుకొన్నారు. ఇప్పుడు ఉప ఎన్నికలో ప్రియాంక బరిలోకి దిగడంతో వయనాడ్ తమకుఎంతోప్రత్యేకమని కాంగ్రెస్ చెబుతున్నట్లుగా అనిపిస్తుంది. అయితే ఈ నియోజకవర్గాన్ని కాంగ్రెస్ నుంచి తప్పించడానికి ఇదే సమయమని బిజెపి కూడా భావిస్తోంది.అందుకే కావొచ్చు. స్థానికంగా మంచి పేరున్న, విద్యావంతురాలైన నవ్యాహరిదాస్‌ను బిజెపి రంగంలోకి దింపింది. తొలుత ప్రముఖ తమిళనటి ఖుష్బూను బరిలోకి దింపాలని కూడా బిజెపి భావించింది. ప్రియాంకకు ప్రజాదరణలో గట్టిపోటీఇవ్వగల అభ్యర్థిగా ఖుష్బూను నిలబెట్టాలనుకున్నారు. ప్ర ముఖనటిగా ఖుష్బూకు తమిళనాడులోనేగాక కేరళ, ఎపి, తెలంగాణలో ప్రజాదరణ ఉండడంతోఆమె ఎంపికఖాయమనే అంతా భావించారు.కానీచివరి క్షణంలో బిజెపి ఓ మాజీ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అయిన నవ్యను బరిలోకి దింపారు.అలాగే వయనాడ్‌లో వీరిద్దరికితోడు సిపిఐ సీనియర్‌నేత, మాజీ ఎమ్మెల్యే సత్యన్ మొకేరి ఎల్‌డిఎఫ్ అభ్యర్థిగా పోటీలో ఉన్నారు. అంటే ముక్కోణపుపోటీ జరుగుతోంది. ప్రత్యర్థులిద్దరు బలమైనవారే కావడంతో అన్న సీటుకదా! గెలుస్తామనే ధైర్యం ఒక్కటే ప్రియాంకకుచాలదని చెప్పాలి.నవంబర్ 13నజరిగే ఉపఎన్నికకుముగ్గురు అభ్యర్థులు సమానంగానే పోటీపడుతున్నా ప్రియాంకకు గలరాహుల్‌బలం,నవ్యకుగల మోడీ బలం, సత్యన్‌కు గల విజయన్ బలం ఎవరిని విజయపథంవైపు నడిపిస్తాయో చూడాలి.‘ఇక నాకోసం ఓట్లువేయండి’ అనే ప్రియాంక నినాదం మిగిలిన వారికంటె ఆమెను ఒక అడుగుముందు నిలబెడుతున్నదనే పరిశీలకులు భావిస్తున్నారు. గతబుధవారం (23,అక్టోబరు) నామినేషన్ సందర్భంగా నిర్వహించిన ర్యాలీ అత్యధిక సంఖ్యలో వచ్చిన మద్దతుదారులు, అభిమానులతో గొప్ప సంచలనం సృష్టించింది. మరో రెండు వారాలు అదే ఊపుకొనసాగుతుందో, లేదో చూడాలి. ●

# మధ్యప్రాచ్యంపైనే ఫోకస్!

ఇజ్రాయెల్

**గన్ని మోహన్**

మధ్యప్రాచ్యంలో చెలరేగుతున్న ఉద్రిక్తతలు ఎటువైపు మళ్లుతాయోనన్న ఆందోళన ప్రపంచదేశాలను పట్టిపీడిస్తోంది. నిన్నమొన్నటివరకూ ఇజ్రాయెల్ అటు పాలస్తీనా, ఇటు లెబనాన్‌లపై దాడులు నిర్వహించింది. లెబనాన్ సరిహద్దుల నుంచి హెజ్‌బొల్లా తమపై దాడులకు దిగుతోందన్న నిర్దిష్టమైన సమాచారంతో దాడులకు తెగబడింది. మొత్తం మరుభూమిని తలపించేవిధంగా లెబనాన్ తయారైంది. అంతేకాదు ఇటు పాలస్తీనా గాజాస్ట్రిప్ కూడా అదే తీరులో తగలబడుతోంది. అక్కడితో ఆగలేదు హమాస్,హెజ్‌బొల్లాలను సమూలంగా నిర్మూలించేందుకుగాను సిరియాపై దాడులు చేసి రాజధాని డమాస్కస్‌ను నిర్మానుష్యప్రదేశంగా మార్చేసింది. లక్షలాదిమంది ప్రజలు ఈ మూడు దేశాలనుంచి పొరుగుదేశాలకు వలసలుపోతున్నారు. శరణార్థులుగా గత్యంతరం లేనిపరిస్థితుల్లో వెళ్లాల్సి వస్తోంది. పరిస్థితులను చూస్తుంటే మధ్యప్రాచ్యంపై ఇజ్రాయెల్ తన పట్టును నిరూపించుకోవాలని చూస్తున్నట్లుగా ఉంది. ఆదేశాలన్నింటినీ తన అధీనంలోకి తెచ్చుకుని శాసనాధికారం చెలాయించాలన్న స్పష్టమైన లక్ష్యం కనిపిస్తోంది. ఇప్పుడు తాజాగా ఇజ్రాయెల్ ఇరాన్‌పై దాడులకు ఉపక్రమించింది. ఇరాన్ రాజధాని టెహ్రాన్ నగరంలోపలుచోట్ల బాంబు శబ్దాలు వినిపించడంతో ఇరాన్ పౌరులు కకావికలమయ్యారు. ఇదంతా ఈనెల ఒకటవ తేదీ తమపై ప్రయోగించిన క్షిపణిదాడులకు ప్రతీకారంగానే చేసామని ఇజ్రాయెల్ సైన్యం ఐడిఎఫ్‌కూడా ప్రకటించుకుంది. ఈ మూడు దేశాలు ఇప్పుడు యుద్ధభూములుగా మారిపోతున్నా అగ్రరాజ్యాలు మాత్రం చోద్యం చేస్తున్నాయి. పైగా ఎక్కడికక్కడ ఇజ్రాయెల్‌ను ఎగదోసే విధంగానే ప్రకటనలు జారీచేస్తుండటం విచారకరం. ఇరాన్‌పై ఆత్మరక్షణార్థం ఇజ్రాయెల్ దాడులు చేయవచ్చని అమెరికా ఇచ్చిన సంకేతాల మరుక్షణమే ఇజ్రాయెల్ దాడులకుతెగబడింది. పైగా ఐక్యరాజ్యసమితి సూచనలు పెడచెవిన పెట్టింది. అంతర్జాతీయ న్యాయస్థానానికి కూడా వెళ్లే ప్రసక్తేలేదని చెపుతున్న ఇజ్రాయెల్‌కు అమెరికా ఇస్తున్న అండదండలే దీనికంతటికీ కారణం అని నిష్కర్షగా చెప్పవచ్చు. ఇరాన్‌పై దాడుల నేపథ్యంలో మిత్రదేశాలైన పాలస్తీనా, సిరియాలు కూడా అప్రమత్తం అయ్యాయి. తమతమ రక్షణ వ్యవస్థలను బలోపేతంచేస్తున్నాయి.ఇరాన్ రాజధాని టెహ్రాన్‌తోపాటు కరజ్ నగరంలో కూడా ఈపేలుళ్లు సంభవించినట్లు ఇరాన్ ప్రభుత్వ టీవీలే ప్రకటించాయి.అయితేఅమెరికాకు బద్ధశత్రువులుగా మారిన చైనా,రష్యావంటిదేశాలు ఈ ఆకస్మికపరిణామాల్లో జోక్యం చేసుకోకపోవడం విచిత్రంగా ఉంది.హెజ్‌బొల్లా, హమాస్‌లకు మద్దతుగానే ఇరాన్ ఇజ్రాయెల్‌పైకి దాడులకు దిగాల్సినపరిస్థితులు కల్పిస్తోందని ఇరాన్‌గతంలోనే హెచ్చరించింది. ఈ నెల మొదటిరోజునే 180కి పైగా క్షిపణులను ఇజ్రాయెల్‌పైకి పంపించింది. ఈ ఏడాది వరుసగా రెండోసారి ఇరాన్ దాడులుచేసింది. అలాగే గత ఏప్రిల్‌లో కూడా సుమారు వందకుపైగా క్షిపణులను ఇజ్రాయెల్‌పై ప్రయోగించింది. ఈ దాడులను అరికట్టేందుకు ఇజ్రాయెల్ తనవద్ద ఉన్న అన్నిరకాల క్షిపణి నిరోధకవ్యవస్థలను ప్రయోగించింది.ఇరాన్‌పై భూఉపరితలంపై చేసిన దాడులను ఇజ్రాయెల్ సమర్థించుకుంటూ ఐడిఎఫ్ ప్రకటనలిచ్చింది. ఇజ్రాయెల్ ప్రజలు, దేశం పరిరక్షణకు చేయాల్సినంతా చేస్తాం,ఎన్నిదాడులకైనా తెగబడతామని ఐడిఎఫ్ అధికారికంగానే ప్రకటించడాన్ని చూస్తే భవిష్యత్తులో మరిన్నిదాడులు తప్పవని నిరూపితం అవుతోంది. ఈ బాంబుదాడులను ఇజ్రాయెల్ తామేచేసినట్లు ప్రకటించుకున్నా ఏ లక్ష్యంకోసం చేసారన్నది నివేదితం కాలేదు. అలాగే ఎక్కడెక్కడ ఈ దాడులు జరిగాయన్నది కూడా స్పష్టంచేయడంలేదు.నిజానికి ఈ బాంబుదాడులు టెహ్రాన్ సమీపంలోని ఆయుధ స్థావరాలే లక్ష్యంగా కొనసాగినట్లు తెలుస్తోంది. చమురుక్షేత్రాలు, విమానాశ్రయాలపై కూడా దాడులుచేసే అవకాశం ఉందని ఇరాన్ తమ పౌరులను అప్రమత్తం చేసింది. అక్కడితో ఆగకుండా దాడులకు భారీమూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందనికూడా ఇజ్రాయెల్‌ను హెచ్చరించింది. ఇజ్రాయెల్‌కు ఉన్న పటిష్టమైన రక్షణవ్యవస్థ, సైనికవ్యవస్థలు అలాంటి వ్యూహాలే అనుసరిస్తాయి. మొస్సాద్ అయినా ఐడిఎఫ్ అయినా సరే లక్ష్యసాధనకు ప్రాణాలు సైతం పణంగాపెట్టి సాధించుకోవడం రివాజు. ఇటీవలి కాలంలో ఖాసింసులైమానీ నుంచి నస్రల్లా,డెయిస్,సైఫిద్దీన్ ఇలా ఎందరో హమాస్, హెజ్‌బొల్లా నేతలను మట్టుబెట్టడంలో ఇజ్రాయెల్ ప్రత్యేక సైనిక విభాగాలది అందెవేసిన చేయి. తాజాగా ఇరాన్‌పై జరుగుతున్న దాడులను పరిగణనలోనికి తీసుకుంటే ఈ దాడులు కేవలం ఈ రెండు దేశాలకు మాత్రమే పరిమితం కావన్నది నిర్ధారణ అవుతోంది. మధ్యప్రాచ్యం మొత్తం అలుముకునే ప్రమాదం ఉంది. అందువల్లనే అటు లెబనాన్, సిరియా,గాజాస్ట్రిప్ దగ్గర్నుంచి ఇప్పటికీ కొనసాగుతున్న రష్యా ఉక్రెయిన్ సైనిక చర్యలవరకూ చూస్తుంటే మరో ప్రపంచ యుద్ధం తప్పదన్న భావన సర్వత్రా వ్యక్తం అవుతోంది. ఈపరిస్థితులను నిరోధించేందుకు అగ్రరాజ్యాలు సైతం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయంటే పరోక్షంగా వాటి మద్దతు కూడా ఈ దేశాలకు ఉందని స్పష్టంఅవుతోంది. అటు నాటోకూటమి కానీ, జి20 దేశాల కూటమి కానీ ఈ దేశాల్లో జరుగుతున్న నరమేధంపై పల్లెత్తు మాటకూడా మాట్లాడకపోవడం చూస్తుంటే తమపట్ల అగ్రరాజ్యాల వివక్ష ఎక్కువేనన్న ఇరాన్, పాలస్తీనా, సిరియాల వాదనలకు బలం చేకూరుతోంది. వీటికితోడు ఈదేశాలపై రోజురోజుకూ పెరుగుతున్న ఆంక్షలుకూడా అగ్రరాజ్యాలపై వీటికి విద్వేషభావం పెరగడానికి కారణం అవుతోంది. దాడులు ప్రతిదాడులు ఇలా చేసుకుంటూపోతుంటే శాంతి, సుస్థిరత ఎక్కడ? అన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. పరిస్థితులు చేయి దాటకముందే ఇజ్రా యెల్, ఇరాన్‌లతో సంప్రదింపులు వేగవంతం చేసి సుస్థిర శాంతి వాతావరణం నెలకొల్పాల్సిన బాధ్యత పెద్దన్నల్లాంటి దేశాలకే ఉందని చెప్పకతప్పదు. ●



బెంజమిన్ నెతన్యాహు

# గంగా ‘శుద్ధి’లో జాప్యమెందుకు?

**డా.సునీల్ కుమార్ పోతన**

జాతీయనది గంగా పరిరక్షణ, పునరుజ్జీవనం, కాలుష్యాన్ని సమర్థవంతంగా తగ్గించటం వంటి లక్ష్యాలను సాధించటానికి జూన్ 2014లో కేంద్ర ప్రభుత్వంఆమోదించిన సమీకృత పరిరక్షణమిషన్ ‘నమామి గంగే’.ఇది జలశక్తి మంత్రిత్వ పరిధిలోని జలవనరుల, నదుల అభివృద్ధి, గంగా పునరుజ్జీవనం శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతోంది. మునుపటి, ప్రస్తుతం కొనసాగుతున్న కార్యక్రమాలను నది పరివాహక విధానంతో సమగ్ర పద్ధతిలో ఏకీకృతం చేసే లక్ష్యంతో “నమామిగంగే” పథకాన్ని 2015లో ప్రారంభించారు. గంగా పరివాహకంలోని పట్టణ మురుగునీరు, పారిశ్రామిక వ్యర్థాలు, ఘనవ్యర్థాల యాజమాన్యం మెరుగుదల వంటి వివిధ కాలుష్య వనరులను పరిష్కరించటానికి, కాలుష్య నివారణ చర్యల వంటి విభిన్న ప్రమేయాలను కలిగిన మిషన్ ఇది. పర్యావరణ ప్రవాహాలు, జీవవైవిధ్యపరిరక్షణ, అడవులపెంపకం, నదీతీరాల వద్ద సౌకర్యాలు, పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచటం, సామర్థ్యం పెంపుదల, పరిశోధన, పర్యవేక్షణతో పాటు ప్రజలకు అవగాహన కలిగించాలి. సొసైటీస్ రిజిస్ట్రేషన్ యాక్ట్ 1860 ప్రకారం 2011 ఆగస్టు 12న గంగాశుద్ధి జాతీయ మిషన్ (నేషనల్ మిషన్ ఫర్ క్లీన్ గంగ –ఎన్ఎంసిజి)ను సొసైటీగా నమోదు చేసారు. ఇది పర్యావరణ (రక్షణ)నిబంధనల చట్టం ప్రకారం ఏర్పడిన నేషనల్ గంగారివర్ బేసిన్ అథారిటీ (ఎన్‌జిఆర్‌బిఏ) అమలు చేసే విభాగంగా పనిచేస్తోంది. ఎన్‌జిఆర్‌బిఏ చట్టం నుండి ఎన్ఎంసిజిని రద్దు చేసి 2016 అక్టోబర్ 7న గంగా నది పునరుజ్జీవనం, రక్షణ, నిర్వహణకు ‘జాతీయ గంగా కౌన్సిల్’ని ఏర్పాటుచేశారు.గంగశుద్ధి జాతీయ మిషన్ కింద 2024 సెప్టెంబర్30వరకు 482 ప్రాజెక్టులకు ఆమోదం తెలిపారు. వీటిలో 302 ప్రాజెక్టులు పూర్తి అయ్యాయి. 137 ప్రాజెక్టులు పురోగతిలో ఉన్నాయి. 43 ప్రాజెక్టులు టెండరింగ్ దశలో ఉన్నాయి. ఈ ప్రాజెక్టులు ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, ఢిల్లీ, హర్యానా, బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్,రాజస్థాన్‌లలో ఉన్నాయి. తెలంగాణలోనూ ఒక ప్రాజెక్ట్ ఉంది. ఈ ప్రాజెక్టులకు నిధులను జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్‌ఏజెన్సీ, ప్రపంచబ్యాంకు, నమామి గంగా ప్రోగ్రాం–1, నమామి గంగా ప్రోగ్రాం–2, నాన్ ఎంఈపి, ఇతర సంస్థలు అందిస్తున్నాయి. రూ. 20,000 కోట్ల బడ్జెట్‌ను గంగా నది, దాని ఉపనదులను పునరుజ్జీవింపజేసేందుకు జూన్ 2014 నుండి 2021 నుండి మార్చి 31వరకు నమామి గంగే మిషన్‌కు కేటాయించారు. కార్యక్రమ ఆవశ్యకత వ్యాప్తిని పరిగణనలోకి తీసుకుని 2026 వరకు రూ.22,500 కోట్ల బడ్జెట్ వ్యయంతో నమామి గంగే మిషన్–2ని భారత ప్రభుత్వం ఆమోదించింది. ఈ మిషన్‌లోని ఐదు ప్రధాన విభాగాలు ఏమిటంటే నిర్మల్ గంగ, అవిరల్ గంగ, జన్ గంగ, జ్ఞాన గంగ, అర్థగంగ. గంగా పరివాహక ప్రాంతంలోరూ.31717 కోట్లు నిధులతో 6196 ఎంఎల్‌డి (ప్రతిరోజు మిలియన్ లీటర్లు) మురుగునీటి శుద్ధి సామర్థ్యం కలిగిన మొత్తం 201 మురుగునీటి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులను మంజూరు చేసారు. 5282 కి.మీ. మురుగునీటి నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసారు. వీటిలో 116మురుగునీటి ప్రాజెక్టులు (రూ.14652 కోట్లు) విజయవంతంగా పూర్తయ్యాయి. దీనిఫలితంగా 3110.55 ఎంఎల్‌డి మురుగునీటి శుద్ధిసామర్థ్యం, పునరుద్ధరణ సాధ్యమైంది. చర్మశుద్ధి, వస్త్రపరిశ్రమ, ఇతర రంగాలకు ఆర్థికంగా మద్దతు ఇవ్వటానికి, కాలుష్యం తగ్గింపును ప్రోత్సహించటానికి పారిశ్రామిక సమూహాలను గుర్తించింది. ఇప్పటివరకు ఐదు కామన్ ఎఫ్లూయెంట్ ట్రీట్‌మెంట్‌ప్లాంట్స్ పారిశ్రామిక ప్రాజెక్టులను మంజూరు చేసింది. జజ్మౌలో (20 ఎంఎల్‌డి), బాంథర్‌లో (4.5 ఎంఎల్‌డి), ఉన్నావ్‌లో (2.65 ఎంఎల్‌డి), మథురలో (6.25 ఎంఎల్‌డి), గోరఖ్‌పూర్‌లో (7.5 ఎంఎల్‌డి) ఉన్నాయి. మథుర, జజ్మౌటానరీ క్లస్టర్‌లో నిర్మాణం పూర్తయింది. చేతితో అలాగే సెన్సార్ల ఆధారిత రియల్ టైమ్ సిస్టమ్‌ను ఉపయోగించి గంగా నది నీటి నాణ్యత పర్యవేక్షణను నిర్వహిస్తున్నారు. జాతీయ కాలుష్య నియంత్రణ మండలి, రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డుల ద్వారా 97ప్రదేశాలలో నీటి నాణ్యతను పర్యవేక్షి



స్తుంది. 76స్టేషన్లలో రియల్ టైమ్ నీటినాణ్యత పర్యవేక్షణ వ్యవస్థలను ఉపయోగించి డేటాను క్రోడీకరిస్తున్నారు. గంగా నది పరివాహకంలోని గుర్తించిన ప్రాంతాలలో కనీస పర్యావరణ ప్రవాహాలను నిర్వహించాలని అక్టోబర్ 2018 కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది. తాగునీరు, పారిశుద్ధ నిర్వహణ శాఖ ఆధ్వర్యంలో ఐదు గంగా ప్రవాహ రాష్ట్రాలలో 4507 గ్రామాలను గుర్తించింది. ఈ గ్రామాలలో దాదాపు 14 లక్షల స్వతంత్ర గృహ మరుగుదొడ్ల నిర్మాణం కోసం రూ.829 కోట్లు విడుదల చేసింది. ఈ గ్రామాలన్నీ బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలుగా ప్రకటించబడ్డాయి. గంగా పరివాహక గ్రామాల్లో ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణను చేపట్టటానికి రూ.124 కోట్లను విడుదల చేసింది. గ్రామాల నుండి నదిలోకి ప్రవహించే కలుషిత నీటిసమస్యను పరిష్కరించటానికి గ్రామాలలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచింది. గంగా నది పరివాహక ప్రాంతాల్లో జీవవైవిధ్యం నెలకొల్పటం గంగా పునరుజ్జీవన జాతీయ మిషన్ దీర్ఘకాలికలక్ష్యం. నది పరివాహక ప్రాంతాల్లో ఎంపిక చేయబడిన స్థానిక,అంతరించిపోతున్న జీవవైవిధ్య ఆచరణీయ జనాభాను పునరుద్ధరించటం, తద్వారా పూర్తి చారిత్రక పరిధిని ఆక్రమించి, గంగా నది పర్యావరణ వ్యవస్థల సమగ్రతను కాపాడుకోవటంలో జీవజాలం తమ పాత్రను నిర్వర్తిస్తాయి. అటవీ పరిశోధనా సంస్థ/ఇండియన్ కౌన్సిల్ ఆఫ్‌ఫారెస్ట్రీ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ సహాయంతో 2015–16లో గంగానది పొడవునా అడవుల పెంపకంకోసం శాస్త్రీయ ప్రణాళికను రూపొందించారు. డెహ్రాడూన్‌లోని ఫారెస్ట్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఎఫ్ఆర్ఐ) రూపొందించిన “ఫోర్స్ట్రి ఇంటర్వెన్షన్స్ ఫర్ గంగా” అనే ఈ సమగ్ర ప్రణాళిక నివేదిక ఆధారంగా పనులను చేపట్టారు. ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో మొత్తం 1.34 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో గంగా నది ఒడ్డున రూ.2.293.73 కోట్ల అంచనా వ్యయంతో అడవులను పెంచుతున్నారు. చిత్తడి నేల పరిరక్షణ కూడా ‘నమామి గంగే’లో అంతర్భాగం. భారతదేశంలోని మొత్తం 75 రామ్‌సర్ (చిత్తడి నేలలు) సైట్‌లు ఉండగా గంగా పరివాహక ప్రాంతాల్లో 23ఉన్నాయి. నమామి గంగే కార్యక్రమం కింద చిత్తడి నేలల పరిరక్షణకు రూ.12.54 కోట్లతో నాలుగు ప్రాజెక్టులను మంజూరు చేసారు. వైవిధ్యభరితమైన పరిశోధన, శాస్త్రీయ మ్యాపింగ్,అధ్యయనాలు, సాక్ష్యం–ఆధారిత విధాన సూత్రీకరణకు నమామి గంగా జ్ఞాన్ గంగా కృషి చేస్తోంది. లైడార్ మ్యాపింగ్, జిఐఎస్, రిమోట్ సెన్సింగ్ తదితరఅంశాల్లో పరిశోధనలను ప్రోత్సహిస్తోంది. గంగా నాలెడ్జ్ సెంటర్ కింద వివిధ ప్రాజెక్టులున్నాయి.గంగా నది పరివాహకాలకు సంబంధించిన విభిన్న డేటా సెట్‌ల విశ్లేషణ, మోడలింగ్‌తో సహా జ్ఞానవనరులను సృష్టించటం, నిర్వహించటం, కొత్తఆలోచనల అవసరం, లక్ష్య పరిశోధనకు మద్దతు ఇవ్వటం ద్వారా పరిశోధన ఆవిష్కరణలను రూపొందించటం, ప్రోత్సహించటం,జాతీయ, అంతర్జాతీయ పేరున్న విశ్వవిద్యాలయాలు/సంస్థలు, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు,ఎన్‌జిఓలతో పబ్లిక్ ప్రమేయ నిర్మాణ భాగస్వామ్యాల ద్వారా పరిశోధనలు చేయించటం గంగా జ్ఞాన కేంద్రాల ప్రధాన లక్ష్యాలు. సంప్రదాయ, స్థానిక జ్ఞానాన్ని నిరంతరం ప్రతిబింబిస్తూనే అత్యాధునికమైన శాస్త్రీయ, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉత్పత్తిచేసే సంస్థల్లో జికేసి ఒకటిగాఉంది. ప్రచురణలు, ఆన్‌లైన్,మల్టీమీడియా ఉత్పత్తులు, వర్చువల్ డేటా బేస్‌లు, ఈ–లైబ్రరీ నిర్వహణను ప్రోత్సహిస్తోంది. ఎంపిక చేసిన నగరాల్లో కుంట/చెరువుల పునరుజ్జీవన పనులు, ఘాట్‌లు, స్మశానవాటిక అభివృద్ధికి నదితీరప్రాంత అభివృద్ధి సంస్థ కృషిచేస్తోంది. ఈ ప్రాజెక్టుల కింద 238 ఘాట్‌లు, 63స్మశాన వాటికలు,తొమ్మిది కుంటలు/చెరువుల పునరుద్ధరణకు నిధులు మంజూరయ్యాయి.వాటిలో 208 ఘాట్‌లు, 53స్మశాన వాటికలు, తొమ్మిది కుంటలను నిర్మించారు.నది పునరుజ్జీవనాన్ని ప్రోత్సహించటానికి, వివిధ భౌగోళికాల ప్రాంతాల రక్షణకు వాటాదారులతో నిమగ్నమై ఎన్ ఎంసిజి పనిచేస్తోంది. ప్రకృతి–సమాజం మధ్య, ప్రజలు– నదుల అనుసంధానాన్ని బలోపేతం చేయటం లక్ష్యంగా అర్థ గంగా కార్యక్రమాన్ని 2019లో ప్రారంభించారు. నది ప్రాచీన వైభవాన్ని పునరుద్ధరించటంలో ఇది దోహదపడుతుంది. ●

# మహారాష్ట్ర ఎన్నికల్లో పోటీకి ఆప్ దూరం

## ఎంవిఎ అభ్యర్థులకు మద్దతుగా కేజ్రీవాల్ ప్రచారం



**న్యూఢిల్లీ,అక్టోబరు 26:** ఆమ్ ఆద్మీపార్టీ ఈసారి మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేయ కూడదని నిర్ణయించుకుంది. అందుకుబదులుగా ఆమ్ ఆద్మీపార్టీ మహావికాస్ అగాధి సంకీర్ణ కూటమి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేస్తుందని వెల్లడించింది. తమ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ స్వయంగా ప్రచారంచేస్తారని పార్టీ నేత ఎంపిసంజయ్‌సింగ్ శనివారం తెలిపారు. ఎంవిఎ కూటమిలో ఠాకరే శివసేన, శరద్‌పవార్ ఎన్సీపీ, కాంగ్రెస్ పార్టీలున్న సంగతి తెలిసిందే. తమ పార్టీనేషనల్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఎంవిఎ అభ్యర్థుల విజయంకోసం ప్రచారం చేస్తారని సంజయ్‌సింగ్ తెలిపారు. ఆప్ సమాచారంమేరకు శివసేన యుబిటి, ఎన్సీపీ ఎస్పీలు రెండూ కూడా అరవింద్ కేజ్రీవాల్ ప్రచారం కోసం సంప్రదించారని చెపుతున్నారు. కేజ్రీవాల్ అటు జర్ఖండ్‌లోని హేమంత్‌సోరెన్ అధికార పార్టీతరపున ప్రచారం చేయనున్నట్లు సంజయ్ సింగ్ తెలిపారు. మొత్తం 288 అసెంబ్లీ స్థానాలున్న మహారాష్ట్రలో పోలింగ్ నవంబరు 20వ తేదీజరుగుతుంది. జార్ఖండ్‌లోపోలింగ్ రెండు విడతలుగ జరుగుతుంది. నవంబరు 13,20 తేదీల్లో జరుగుతుంది. రెండురాష్ట్రాల్లో ఓట్ల లెక్కింపు నవంబరు 23వ తేదీనే జరు గుతుంది. అదేరోజు ఫలితాలు వెల్లడిస్తారు. ఆప్ ఎంవిఎ కూటమి పార్టీలు ఇండియాలో భాగస్వా ములుగా ఉన్నాయి. 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు బిజెపిని ఢీకొట్టేందుకు బలంగా ఏర్ప డ్డాయి. ఆమ్ ఆద్మీపార్టీ ఢిల్లీ, గుజరాత్, హర్యా నాల్లో లోక్‌సభ ఎన్నికలకు కాంగ్రెస్‌తో పొత్తులు కుదుర్చుకుంది. పంజాబ్‌లో మాత్రం ఆప్ సొంతంగా పోటీచేసి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. హర్యానాలో కూడా స్వతంత్రంగానే పోటీచేసి ఒక్కసీటు కూడా సాధించలేక పో యింది. ఎంవిఎలో కాంగ్రెస్ కూడా భాగస్వామి. అలాగే జార్ఖండ్‌లో అధి కారంలో ఉన్న కూటమి లో కూడా భాగస్వామిగా ఉన్న సంగతి తెలిసిందే.

### జార్ఖండ్ ఎన్నికల ప్రచారకర్తగా ఎంఎస్‌ధోనీ



**రాంచి:** జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలకు బ్రాండ్ అంబాసిడర్‌గా భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్‌ధోనీ వ్యవహరించనున్నారు. రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి రవికుమార్ ఈ సమాచారం వెల్లడించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లకు అవగాహన కల్పించే కార్యక్రమంలో తన ఫోటోను ఈసీ వినియోగించుకునేందుకు ధోనీ సమ్మతి తెలిపారు. ఇతర వివరాలపై త్వరలోనే ఆయనతో సంప్రదింపులు జరుపుతామని, ఓటర్లలో ఓటుహక్కుపై చైతన్యం కలిగించేందుకు ధోనీ కృషిచేస్తారని భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. స్వీప్ అంటే సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్‌లో భాగంగా ఓటర్లలో అవగాహన పెంచేందుకు ధోనీ కృషిచేస్తారు. మొత్తం 81 స్థానాలకు నవంబరు 13,20న ఎన్నికలు జరుగుతాయి. నవంబరు 23న ఎన్నికల ఫలితాలు వెల్లడి అవుతాయి. శుక్రవారంతో నామినేషన్ల ప్రక్రియ కూడా పూర్తయింది.



# బంగ్లాదేశ్‌లో రోడ్లన్నీ జనసంద్రం

## హిందువుల భారీ ర్యాలీ

**ఢాకా, అక్టోబరు 26:** రాజకీయ అనిశ్చితి కొనసాగుతోన్న బంగ్లాదేశ్‌లో హిందువులు భారీ స్థాయిలో ర్యాలీ నిర్వహించారు. మైనారిటీల హక్కుల పరిరక్షణ కోసం వేలాదిమంది వీధుల్లోకి వచ్చారు. చట్టోగ్రామ్‌లో సనాతన జాగరణ్ మంచ్ ఆధ్వర్యంలో ఈ ర్యాలీ జరిగింది. అలాగే మహ్మద్ యూనస్ సారథ్యంలోని తాత్కాలిక ప్రభుత్వం ముందు పలు డిమాండ్లు ఉంచారు. ఈ మేరకు మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఈ క్రమంలో తాత్కాలిక ప్రభుత్వం ముందు ఎనిమిది డిమాండ్లు ఉంచారు. వాటిని నెరవేర్చే వంకు వీధుల్లో తమ నిరసన కొనసాగుతుందని కొందరు హిందూ ఉద్యమకారులు పేర్కొన్నారు. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా కొద్ది నెలల క్రితం బంగ్లాలో హింసాత్మక ఘర్షణలు జరిగాయి. దాంతో అప్పుడు షేక్ హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్ అధికారం కోల్పోయింది. హసీనా రాజీనామా చేసి, దేశాన్ని విడిచి భారత్‌కు ఆశ్రయం చాల్సి వచ్చింది.

ఎన్నికలు జరిగే వరకు యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం పాలన కొనసాగిస్తోంది.

# పోటీ కొత్త, పోరాటం కొత్తకాదు..

## వయనాడ్ ప్రజలనుద్దేశించి ప్రియాంకగాంధీ ఎమోషనల్ పోస్ట్

**తిరువనంతపురం, అక్టోబరు 26:** ప్రత్యక్ష ఎన్నికల బరిలోకి అరంగేట్రం చేసిన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ వయనాడ్ ఉప ఎన్నిక పోరుకు సిద్ధమవుతున్నారు. ఇటీవలే ఈ లోక్‌సభ స్థానం నుంచి నామినేషన్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో తాజాగా వయనాడ్ నియోజకవర్గ ప్రజలను ఉద్దేశించి ఓ భావోద్వేగ భరిత పోస్ట్‌చేశారు. ఎన్నికల్లో పోటీ కొత్తేమో గానీ, ప్రజల తరఫున పోరాటం తనకు కొత్తేమీ కాదన్నారు. కొన్నినెల క్రితం, నేను మా సోదరుడు రాహుల్‌తో కలిసి మండక్కై, చూరామల వెళ్లాను. కొండచరియలు విరిగిపడటంతో ప్రకృతి సృష్టించిన భీభత్సం కారణంగా మీరు ఎదుర్కొన్న నష్టాన్ని, సర్వంకోల్పోయిన మీ ఆవేదనను కళ్లారా చూశా. పిల్లలను కోల్పోయిన



తల్లులు, కుటుంబాన్ని కోల్పోయి అనాథలుగా మారిన చిన్నారులను చూశా. ఆ చీకటి రోజుల నుంచి బయటపడి నవశక్తితో మీరు ముందుకు కదిలిన తీరు స్ఫూర్తిదాయకం. నిస్సహాయ స్థితిలోనూ తోటివారి కోసం మీరు పడిన ఆరాటం మానవత్వానికి నిలువెత్తు నిద ర్శనం. ఆ విషాద సమయంలో మీరు చూపించిన అచంచలమైన ధైర్యసాహసాలే ఈ రోజు నాలో స్ఫూర్తిని నింపాయి. మీ తరఫున పార్లమెంటులో ప్రాతినిథ్యం వహించే అవకాశం రావడం గౌరవంగా భావిస్తున్నా. నా సోదరుడికి మీరు ఎంతో ప్రేమను, అభిమానాన్ని పంచారు. అదే ప్రేమను నాపైనైనా కురిపిస్తారని ఆశిస్తున్నా చట్టసభలో మీ గళాన్ని వినిపించే అవకాశం ఇవ్వాలని కోరుకుంటున్నా. చిన్నారుల భావి భవిష్యత్తు, మహిళల శ్రేయస్సు కోసం నా శక్తికి మించి కృషి చేస్తానని మాటిస్తున్నా. ప్రజాప్రతినిధిగా పోటీ చేసే ఈ ప్రయాణం నాకు కొత్త కావచ్చు. ఈ ప్రయాణంలో మీరంతా నాకు మార్గదర్శకంగా నిలుస్తారని ఆశిస్తున్నా అని ప్రియాంకగాంధీ రాసుకొచ్చారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో వయనాడ్ నుంచి పోటీ చేసి రాహుల్‌గాంధీ, సిపిఐ నాయకురాలు అన్నీ రాజాపై 3.6లక్షల ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. రాహుల్ రాజీనామాతో జరుగుతోన్న ఉప ఎన్నికలో ప్రియాంకగాంధీ కాంగ్రెస్ తరఫున పోటీకి దిగారు. కేరళలో పాలక్కాడ్, చెలక్కర అసెంబ్లీ స్థానాలతో పాటు వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికల నవంబర్ 13న జరగనుంది. నవంబర్ 23న ఫలితాలు వెల్లడి కానున్నాయి.



# మూడువేల ఔషధాలకు నాణ్యతా పరీక్షలు

## 49 మందులు ప్రమాదకరమని తేల్చిన సిడిఎస్‌సిఒ

**న్యూఢిల్లీ, అక్టోబరు 26:** ఔషధ నాణ్యతాపరీక్షల్లో సెప్టెంబరునెల నివేదికలప్రకారంచూస్తే మొత్తం 49 ఔషధ ఉత్పత్తులు ప్రభుత్వ నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా లేవని కేంద్ర ఔషధని యంత్రణ సంస్థ ప్రకటించింది. మూడువేల ఔషధాలను పరీక్షిస్తే 49 ఔషధ ఉత్పత్తులు అవసైన ప్రమాణాలకు అనుగుణంగా లేవని వెల్లడించింది. నాణ్యతాపరీక్షల్లో విఫలమైన మందుల జాబితాలో లైఫ్ మ్యాక్స్ క్యాన్సర్ ల్యాబ్స్ తయారుచేసే కాల్షియం 500 ఎంజి, విటమిన్‌డి 250 ఐయు టాబ్లెట్స్‌తోపాటు ఇతర మందులున్నాయని తెలిపింది. హిందూస్థాన్‌యాంటి బయాటిక్స్ తయారుచేసే మెట్రోనిడాజోల్ ట్యాబ్లెట్స్ రెయిన్‌బో లైఫ్ సైన్సెస్ ఉత్పత్తి చేసే డోంపెరిడోన్ మాత్రలు, పుష్కర్‌ఫార్మా తయారుచేసే ఆక్సిటోసిన్ ఇంజెక్షన్లుకూడా నాణ్యంగా లేవని సిడిఎస్‌సిఒ తెలిపింది. స్విస్ బయోటెక్ పేరెంటల్స్‌కు చెందిన మెట్‌ఫార్మిన్ ఆల్కెమ్ ల్యాబ్స్‌కు చెందిన పాన్ 40 కర్ణాటక యాంటి బయాటిక్స్ అండ్ పార్మాస్యూటికల్స్ ఉత్పత్తి చేసే పారాసిటమాల్ మాత్రలతోపాటు డైక్లోఫినాక్ సోడియం ట్యాబ్లెట్లలో కూడా నాణ్యత సమస్యలు ఉన్నాయని ప్రత్యేకించి ప్రస్తావించింది. నకిలీ కంపెనీలు తయారుచేసిన నాలుగు ఔషధాలు కలుషితమైనవని గుర్తించినట్లు సిడిఎస్‌సిఒ తెలిపింది ప్రామాణికంగా లేని మందులను బ్యాచ్‌లవారీగా రీకాల్ చేస్తామని,ప్రజల ఆరోగ్యభద్రకు భరోసా ఇచ్చేందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు వివరించింది.పరీక్షించిన అన్ని ఔషధాల్లో కేవలం ఒకటి శాతం మాత్రమే నాణ్యతా ప్రమాణాలను అందుకోవడంలో విఫలం అయ్యాయని సిడిఎస్‌సిఒ చీఫ్ రాజీవ్‌సింగ్ రఘువంశీ తెలిపారు.కఠినమైన పర్యవేక్షణ చేస్తున్నామని నాణ్యతలేని ఔషధఉత్పత్తులను సమర్థవంతంగా నియంత్రిస్తున్నామని ఆయన చెప్పారు.

# మాస్కో జైలులో రహస్య సొరంగం..

## సినిమా ఫక్కీలో ఖైదీలు పరార్

**మాస్కో, అక్టోబరు 26:** సినీ ఫక్కీలో కొందరు ఖైదీలు జైలు నుంచి పారిపోయారు. ఒక రహస్య టన్నెల్ నుంచి వారు తప్పించుకున్నారు. రష్యా రాజధాని మాస్కోకు 300 కి.మీ. దూరంలో ఉన్న లిపెట్స్క్ ప్రాంతంలో ఈ ఘటన వెలుగుచూసింది. సాధారణ తనిఖీల్లో భాగంగా అధికారులు జైలులో భూగర్భ సొరంగాన్ని గుర్తించారు. దాంతో వెంటనే ఆ జైలులో ఎంత మంది శిక్ష అనుభవిస్తున్నారో లెక్క తీశారు. ప్రాథమిక అంచనా ప్రకారం ఆరుగురు ఖైదీలు పారిపోయినట్లు గుర్తించామని తెలిపారు. దాంతో పోలీసులు వారి కోసం గాలింపు తీవ్రం చేశారు. రష్యాలో నేరాలకు పాల్పడిన వారిపై త్వరితంగా విచారణ జరిపి జైళ్లకు పంపిస్తారు. అయితే రెండేళ్ల క్రితం ఉక్రెయిన్‌తో యుద్ధం మొదలైన దగ్గరి



నుంచి ఆ సంఖ్య తగ్గుతూ వస్తోంది. యుద్ధరంగంలో ఉక్రెయిన్‌తో పోరాడేందుకు రష్యా సైన్యం వారిని నియమించడమే అందుకు కారణం. ఇదిలా ఉంటే రష్యాలో జైళ్ల నుంచి ఖైదీలు తప్పించుకోవడం చాలా అరుదు. ఒకవేళ వారు పారిపోయినా రోజుల్లోనే పట్టుబడతారని తెలుస్తోంది.

# ట్రిమ్మింగ్ కోసం బార్బర్‌షాపులో రాహుల్

**న్యూఢిల్లీ,అక్టోబరు 26:** లోక్‌సభలోప్రతిపక్ష నాయకుడు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఒక సామాన్య బార్బర్ షాపునకు వెళ్లి ట్రిమ్మింగ్ చేయించుకున్నాడు. బార్బర్‌షాప్‌లోకి వెళ్లి గడ్డం ట్రిమ్మింగ్ చేయమంటూ సీటులో కూర్చున్నాడు. ఎప్పుడూ టివిలు ఇతర వార్తాపత్రికల్లో కనిపించే రాహుల్ ఊహించని విధంగా తన షాప్‌నకు రావడంతో ఈ బార్బర్ ఆశ్చర్యపోయాడు. విపరీతంగా టెన్షన్ పడ్డాడు. వణుకుతున్న చేతులతో ట్రిమ్మింగ్‌చేసాడు. పశ్చిమఢిల్లీలోని ఉత్తమ్‌నగర్ ఏరియాలో ఉన్న క్లాసిక్ హెయిర్‌సెలూన్‌కు వెళ్లాడు. బార్బర్ అజిత్‌తో మాట్లాడి ఆతడి సాదకబాధకాలు కలలు ఆశయాలగురించి తెలుసుకున్నారు. నెలకు రూ.14వేలునుంచి రూ.15 వేలమధ్య వస్తాయని, ఒక వ్యక్తి 15 వేలల్లో ఏం ఆదాచేస్తాడు ఏమీ మిగలదు కదా అని రాహుల్ అన్నాడు. ఇల్లు గడవడానికి, షాప్ రెంట్‌కే సరిపోతున్నాయని అజిత్ చెప్పాడు. ఇంటి అద్దె



ఎంతని రాహుల్‌ప్రశ్నించగా అద్దె రూ.2500 అని తాను దివ్యాంగుడిన ఇకావడంతో ప్రభుత్వం నుంచి వచ్చే రూ.2500ను అద్దెకు చెల్లిస్తున్నట్లు చెప్పాడు. షాప్ పెట్టినపుడు మాభవిష్యతు మెరుగవుతుందని ఆశించామని, ఎంతో కష్టపడి పని చేస్తున్నానని, కానీ మేం ఇంకా ఇక్కడే ఉన్నాం అని అజిత్ అన్నాడు. తన భార్య హార్ట్‌పేషెంట్ అని కూడా వాపోయాడు. నిరుపేదలైన మాకు అండగా నిలిచేందుకు కనీసం ఈ వ్యక్తి అయినా ఉన్నారు. లేదంటే ఈ ప్రపంచంలో మమ్మల్ని ఎవరు పట్టించుకుంటారు రాహుల్‌జీని కలవడం నాకు ఎంతో సంతోషంగా ఉందని అజిత్ అన్నాడు. కాగా ట్రిమ్మింగ్ పూర్తయిన అనంతరం షాప్‌నుంచి బయటకు వెళ్లేముందు బార్బర్ అజిత్‌ను రాహుల్ ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. దీనితో అజిత్ కళ్లు ఒక్కసారిగా చెమర్చాయి. రాహుల్‌తోపాటు బయటకువెళ్లి వీడ్కోలు చెప్పాడు. ఇక ట్రిమ్మింగ్ చేస్తున్న సమయంలో అజిత్ చేతులు టెన్షన్‌తో వణికాయి. దీనితో ఆతడి చేయిపట్టుకుని టెన్షన్ పడొద్దని, ఆందోళన వద్దు అని రాహుల్ అన్నారు. ఔను సార్ బాగా ఒత్తిడిగా ఉందని ఆతడు చెప్పాడు. బార్బర్ అజిత్ భాయ్ మాట్లాడిన నాలుగు మాటలు ఆతడి కన్నీళ్లు నేడు దేశంలో కష్టపడి పని చేసే ప్రతి పేద, మధ్యతరగతి వ్యక్తుల గాథలను చాటి చెపుతున్నాయని ఎక్స్‌వేదికగా రాహుల్ గాంధీ రాసుకొచ్చారు.

# పెళ్లికి ఒత్తిడిచేసిందని ప్రియురాలి హత్య



**న్యూఢిల్లీ,అక్టోబరు 26:** పెళ్లిచేసుకుంటానని నమ్మించి ఏడునెలల గర్భవతిని చేసిన ప్రియుడు ఆమెను దారుణంగా కడతేర్చాడు. 19 ఏళ్ల సోని అనే యువతి ఢిల్లీలోని నాంగ్లోయి ప్రాంతానికి చెందిన ఆమె సోషల్‌మీడియాలో యాక్టివ్‌గా ఉంటుంది. ఆరువేల మందికిపైగా ఆమెకు ఫాలోవర్లు ఉన్నారు. ఆమెకు సంబంధించిన అనేక ఫోటోలు, విడియోలు కూడా ఆమె పోస్టుచేసింది. ఆమె తనతోపాటు ఉన్న బాయ్‌ఫ్రెండ్ సంజు ఆకా సలీమ్‌తో ఉన్న ఫోటోలు కూడా పోస్టుచేసిందని పోలీసులు తెలిపారు. అలాగే ఆమె ప్రియుడు సలీమ్‌కూడా ఆమెతో ఉన్న ఫోటోలను ఇన్‌స్టాలో పోస్టుచేసాడు. సోని కుటుంబసభ్యులకు ఈ సమాచారం తెలిసి ఎవరని ప్రశ్నించినపుడల్లా ఒక భూతం అని సమాధానం ఇచ్చేదని పోలీసులు చెప్పారు. ఏడునెలల గర్భవతి అయిన సోనిని అబార్షన్ చేయించుకోవాలని సలీమ్ ఒత్తిడి తెస్తున్నాడు. ఇదే విషయమై ఇద్దరిమధ్య అనేక సార్లు వాగ్వాదాలు కూడా జరిగాయి. చివరకు గత సోమవారం సోని సలీమ్‌ను కలిసేందుకు తన ఇంటి నుండి కొన్ని వస్తువులు కూడా తీసుకుని బయలుదేరి వెళ్లింది. సలీమ్ మరో ఇద్దరు ఆతడి స్నేహితులు కలిసి సోనిని హర్యానాలోని రోహ్‌తక్‌కు తీసుకెళ్లారు.అక్కడే ఆమెను హత్య చేసి ఆమె మృతదేహాన్ని కూడా ఖననం చేసేసారు. ఈకేసులో సలీమ్‌తోపాటు ఆతడి స్నేహితుల్లో ఒకరిని అరెస్టు చేసారు. మరొకడు పరారీలో ఉన్నాడని, త్వరలోనే ఆతడిని కూడా అరెస్టు చేస్తామని పోలీసులు తెలిపారు.


# చట్టబద్ధత లేని భారతీయులను వెనక్కి పంపిన అమెరికా



**వాషింగ్టన్, అక్టోబరు 26:** అమెరికాలో అక్రమ వలసదారులను నియంత్రించాలని యుఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ ప్రయత్నిస్తున్నది. ఇందులో భాగంగా తమ దేశంలో అక్రమంగా ఉంటున్న భారతీయులను వెనక్కి పంపించినట్లు డిహెచ్ఎస్ పేర్కొంది. అక్టోబర్ 22న ప్రత్యేక విమానంలో వీరిని భారత్‌కు పంపినట్లు తెలిపింది. భారత ప్రభుత్వ సహకారంతోనే ఈ చర్యలు చేపట్టినట్లు అమెరికా వెల్లడించింది. చట్టబద్ధత లేకుండా అమెరికాలు ఉంటున్న భారతీయ పౌరులను వెనక్కి పంపాలని నిర్ణయించుకున్నాం. వలస వచ్చిన ప్రజలు స్మగ్లర్ల చేతిలో బందీలు కాకుండా ఉండేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నాం అని డిహెచ్ఎస్ సీనియర్ అధికారి క్రిస్టీ ఎ.కనెగాల్లో పేర్కొన్నారు. గత జూన్ నెలలో ది బోర్డర్ ప్రెసిడెన్షియల్ విడుదల చేసిన ప్రకటన ప్రకారం అమెరికా నైరుతి సరిహద్దుల్లో అనధికార వలసలు 55 శాతం తగ్గినట్లు డిహెచ్ఎస్ గుర్తించింది. ఈ క్రమంలోనే 2024 ఆర్థిక సంవత్సరంలో దాదాపు 1,60,000 మంది అక్రమ వలసదారులను వెనక్కి పంపినట్లు తెలిపింది. 495కు పైగా ప్రత్యేక విమానాల్లో 145 దేశాలకు చెందిన వలసదారులను వెనక్కి పంపింది. వీరిలో భారత్‌తోపాటు కొలంబియా, ఈక్వెడార్, పెరూ, ఈజిప్ట్, మారిటానియా, సెనెగల్, ఉజ్బెకిస్థాన్, చైనా దేశాల పౌరలు ఉన్నారు. ఈ చర్యలు కఠినమైన సరిహద్దు సమస్యలను పరిష్కరించడం, అక్రమ వలసలను నియంత్రించడంతో పాటు చట్టబద్ధమైన వలసల మార్గాలను ప్రోత్సహించేందుకేనని అమెరికా వెల్లడించింది.

# జెఇఇకి సిద్ధం కాలేకపోతున్నానని యువతి ఆత్మహత్య

**న్యూఢిల్లీ, అక్టోబరు 26:** ఐఐటి జాయింట్ ఎంట్రన్స్ పరీక్షల్లో ప్రవేశం సాధించలేకపోయానన్న బాధతో ఢిల్లీలోని ఓఖ్లా ప్రాంతానికి చెందిన 17 ఏళ్ల యువతి ఆత్మహత్యకు పాల్పడింది. ఒక స్యూసైడ్‌నోట్‌ను కూడా ఆప్రాంతంలో వదిలిందని పోలీసులు చెప్పారు. ఐఐటి జెఇఇలో అనుకున్న లక్ష్యం సాధించలేకపోయానని ఆ లేఖలో ఉన్నట్లు తెలిపింది. పోలీస్ కంట్రోల్ రూమ్‌కు ఉదయం 11.25గంటలకు కాల్ వచ్చిందని, 17ఏళ్ల యువత ఓఖ్లా మెయిన్‌మార్కెట్‌లోని ఒక భవనం ఏడో అంతస్తునుంచి దూకి చనిపోయినట్లు తెలిపారన్నారు. జామియా నగర్ పోలీస్‌స్టేషన్ సిబ్బంది వెంటనే ఆప్రాంతానికివెళ్లి పరిశీలనచేసారు. 12 తరగతి పాస్ అయిన ఆమె జెఇఇకి సిద్ధం అవుతున్నట్లు తెలిపారు.



చదువులో ఉన్న ఒత్తిడి వల్లనే తాను అనుకున్న అంచనాలకు వెళ్లలేకపోతున్నానని అందుకే ఆత్మహత్య చేసుకుంటున్నట్లు వెల్లడించింది. భారతీయ నాగరిక్ సురక్షా సంహిత 2023 సెక్షన్ 194 ప్రకారం కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# టివికి లారెన్స్ ఇంటర్వ్యూ: పోలీసు అధికారులపై చర్యలు



**చండీగఢ్, అక్టోబరు 26:** బాలీవుడ్ నటుడు సల్మాన్‌ఖాన్‌పై బెదిరింపులు, మహారాష్ట్ర రాజకీయ నేత బాబా సిద్దిఖీ హత్య వంటి కారణాలతో దేశవ్యాప్తంగా లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ పేరు మారుమోగుతోంది. అయితే అతడికి సంబంధించిన వ్యవహారంలో ఇద్దరు డిఎస్పీలు సహా ఏడుగురు పోలీసులు సస్పెండ్ అయ్యారు. అతడు కస్టడీలో ఉన్న సమయంలో టివి ఇంటర్వ్యూకు అనుమతించినందుకు అక్కడి అధికారులపై పంజాబ్ ప్రభుత్వం చర్యలు తీసుకుంది. 2023 మార్చిలో ఒక టివి ఛానల్‌లో లారెన్స్‌కు సంబంధించిన రెండు ఇంటర్వ్యూలు ప్రసారం అయ్యాయి. ఈ వ్యవహారంపై పంజాబ్, హర్యానా కోర్టు సిట్‌ను ఏర్పాటు చేసింది. పంజాబ్‌లోని జైలు నుంచి వీడియో కాల్ ద్వారా ఒక ఇంటర్వ్యూ ఇచ్చాడని సిట్ గుర్తించింది. పంజాబ్ సింగర్ సిద్ధూ మూసేవాలా హత్య నేపథ్యంలో ఇది ప్రసారమైంది. దాంతో గ్యాంగ్‌స్టర్‌తో పోలీసులు చేతులు కలిపారంటూ అప్పట్లో మూసేవాలా తండ్రి ఆరోపించారు. గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ కొన్నేళ్లుగా జైల్లోనే ఉంటున్నాడు. బ్యారక్‌ల్లోకి అక్రమంగా వచ్చే సెల్‌ఫోన్ల ద్వారా అనుచరులతో నిరంతరం టచ్‌లో ఉంటూ హత్యలకు ప్రణాళికలు రచిస్తున్నాడనే ఆరోపణలున్నాయి. సిద్ధూ మూసేవాలా, బాబా సిద్దిఖీపై దాడులు ఈ విధంగానే చేసినట్లు పోలీసులు పేర్కొంటున్నారు. ఇదిలా ఉంటే ఖలిస్తానీ ఉగ్రవాది హర్దీప్‌సింగ్ నిజ్జర్ హత్య విషయం గురించి మాట్లాడుతూ కెనడియన్లకు సంబంధించిన సమాచారాన్ని భారత దౌత్యవేత్తలు సేకరించారని, వాటిని లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌కు అందచేశారని ఆ దేశ ప్రధాని జస్టిన్ ట్రూడో ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే.

# ఎఐసిసి అధ్యక్షుడుగా రెండేళ్లు పూర్తిచేసుకున్న ఖర్గే

## రాహుల్, ప్రియాంక, కాంగ్రెస్ నేతల ప్రశంసలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 27:**కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడిగా మల్లిఖార్జున్‌ఖర్గే రెండేళ్ల విజయం తంగాపూర్తి చేసుకున్నందుకుగాను కాంగ్రెస్ శ్రేణులు అభినందనలు తెలిపాయి. లోక్‌సభలో ఇండియా కూటమి నాయకుడురాహుల్ గాంధీ ఖర్గే నివాసానికివెళ్లి అభినందనలు తెలిపారు. ఆయన తోపాటు సీనియర్ పార్టీనాయకులు అజయ్ మాకెన్, రాజీవ్‌శుక్లాలు కూడా ఖర్గేనివాసానికి వెళ్లి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ చీఫ్‌చేత ఒక కేక్‌ను కట్‌చేయించి ఈసందర్భంగా వేడుక నిర్వహించారు. పార్టీ అధ్యక్షుడుగా ఖర్గే తనపదవీకాలంలోపార్టీని పూర్తిస్థాయిలో బలోపేతం చేసారని నాయకులు ప్రశంసించారు. న్యాయయోధాగా ఆయన్ను కీర్తిం చారు. రాజ్యాంగ పరిరక్షణ లోను, ప్రజల శ్రేయ స్సు కోసం మల్లి ఖార్జున్ ఖర్గే నిరం తరం పనిచేసారని కాం గ్రెస్ ప్రధాన కార్యదర్శి వాయనాడు అభ్యర్థి ప్రియాంక గాంధీ వాద్రా అన్నారు. ప్రతికాంగ్రెస్ కార్యకర్తకు ఖర్గే దశాబ్దాల పార్టీ సేవలు స్ఫూర్తి దాయ కంగా నిలుస్తాయన్నారు. పార్టీ సంస్థా గత వ్యవహారాల కార్యదర్శి కెసి వేణుగోపాల్ ఖర్గేను కలిసి అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ అధ్యక్షునిగా రెండేళ్ల కాలం పూర్తిచేసుకున్న ఖర్గేజీ మాతరానికి స్ఫూర్తి నిచ్చే నాయకుడని అన్నారు. బిజెపి ఆర్‌ఎస్‌ఎస్ భావజాలాన్ని ఎదు ర్కొనేందుకు ఖర్గే, రాహుల్‌జీ నాయకత్వంలో మరింతగా ముందుకుపోతామ న్నారు. ఐదుద శాబ్దాల ఆయన అనుభవం పార్టీకేడర్‌కు ఎంతో ప్రేరణ ఇస్తుందని ఖర్గే నేతృత్వంలో పార్టీలోపని చేయడం తనకు ఎంతో అదృష్టంగా భావిస్తున్నట్లు వేణుగోపాల్ తెలిపారు. రానున్నరోజుల్లో కాంగ్రెస్ పార్టీ మరింతగా శక్తివంతం అవుతుందని ఆయన అన్నారు.



## మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు హస్తం కసరత్తులు

# 23 మందితో రెండో జాబితా విడుదల



**ముంబయి, అక్టోబరు 26:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్‌పార్టీ 23 మందితో రెండో జాబితానుప్రకటించింది. ఈ జాబితాతో కాంగ్రెస్ పార్టీ మొత్తం 71మంది అభ్యర్థులను ప్రకటించినట్లయింది. పోలింగ్ నవంబరు 20వ తేదీ జర గనున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఎంవిఎ కూటమిలో భాగస్వామిగా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. రెండోజాబితాలో కొందరు కొత్త అభ్యర్థులు కూడా ఉన్నారు. ముగ్గురు మహిలలు ఒకే ఒక్క సిట్టింగ్ ఎమ్మెల్యే కైలాష్ గోరంట్యాల్ జల్నానుంచి మళ్లీ పోటీచేస్తున్నారు. సుమారు 13 మంది విదర్భ నుంచే ఉన్నారు. కాంగ్రెస్‌పార్టీ ఈప్రాంతంలో పట్టుసాధించి మెజార్టీ సీట్లను రాబట్టాలని చూస్తోంది. వివాదాస్పదంగా ఉన్న నాగ్‌పైర్ సౌత్ స్థానంకాంగ్రెస్, ఎంవిఎ మిత్రపక్షం శివసేనమధ్య నలుగుతోంది. చివరకు కాంగ్రెస్ పార్టీకే కేటాయించడంతో పార్టీ అభ్యర్థిగా గిరీష్‌పాండవ్ ఎంపికయ్యారు. కాంగ్రెస్ నేత సునీల్ కేదార్ భార్య అనూజా సవ్నేర్ స్థానం నుంచి పోటీలో ఉన్నారు. సునీల్‌కు జైలు శిక్షపడటంతో ఆయన ఎమ్మెల్యేగా రాజీనామా చేసారు. సుప్రీం కోర్టులో ఆయన అప్పీలు ఇంకా పెండింగ్‌లోనే ఉంది. దీనితో పార్టీ ఆయన భార్యను రంగంలోకి దించింది. మాజీ మంత్రి వసంత్ పుర్కే సాంప్ర దాయంగా పోటీచేస్తున్న రాలేగాంవ్ స్థానం నుంచే పోటీచేస్తారు. ముంబయిలో కూడా కాంగ్రెస్ మూడు సీట్లకు అభ్యర్థులను ప్రకటిం చింది. కాలుభదేలియా ఖండ్‌వాలి ఈస్ట్‌నుంచి బిజెపి అభ్యర్థి అతుల్ భత్కల్కర్‌పై పోటీ చేస్తారు. యశ్వంత్‌సింగ్ చార్కోప్ నుంచి బిజెపికి చెందిన యోగేశ్ సాగర్‌పై పోటీ చేస్తారు. ఇక సియాన్ కోలివాడలో గణేశ్ యాదవ్ బిజెపి అభ్యర్థి తమిళ్ సెల్వన్‌పై పోటీకి సిద్ధం అయ్యారు. అదనంగా సీనియర్‌పార్టీనేత శివాజీ రాంవ్ మోఘే కుమారుడు జితేంద్ర ఆర్నీ ఎస్టీ సీటుకోసం పోటీపడుతున్నారు. బిజెపి రాష్ట్ర చీఫ్ చంద్రశేఖర్ భవాంకులేపై కంతి స్థానంలో సురేష్ భోయార్ పోటీ పడుతున్నారు. శేఖర్ షిండే వార్ధా నుంచి పోటీ చేస్తారని పార్టీ తెలిపింది. తొలిజాబితాలో 48మందిని ప్రకటించిన పార్టీ రెండో జాబితాలో 23 మందిని ప్రకటించింది.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికకు ప్రత్యేక యాప్

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికకు ప్రత్యేకయాప్‌ను రూపొందించామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా ఉంటుందని వెల్లడించారు. రాజకీయ పార్టీలు, ప్రాంతాలు అనే భేదం లేకుండా ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని తెలిపారు. లబ్దిదారుల ఎంపిక కోసం రూపొందించిన యాప్‌ను శనివారం సచివాలయంలో మంత్రి పరిశీలించారు. ఈ యాప్‌లో ఒకటి, రెండు చేర్పులు మార్పులు మంత్రి సూచించారు. మంత్రి సూచనల మేరకు మార్పుల చేసి వచ్చే వారంలో యాప్‌ను అందుబాటులోకి తీసుకుని వస్తామని అధికారులు వెల్లడించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ కొద్ది రోజుల్లోనే రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభిస్తామన్నారు. ఇందుకు కవాల్సిన ఏర్పట్లు తుది దశకు చేరుకున్నాయని వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలను దృష్టిలో పెట్టుకుని యాప్‌లో తెలుగు వర్షన్ ఉండేలా చూడాలని సూచించారు. లబ్దిదారుల ఎంపిక నుంచి ఇందిరమ్మ ఇండ్లు పూర్తయ్యేవరకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వీలైనంత వరకు వాడుకోవాలని సూచించారు. ఇల్లు లేని ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని, దీనిని దృష్టిలో పెట్టుకుని అధికార యంత్రాంగం పనిచేయాలని మంత్రి సూచించారు.

# రిజర్వ్ బ్యాంకు వద్ద మరో రూ.1,500 కోట్ల అప్పు

## 29న సెక్యూరిటీ బాండ్ల వేలం

**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం మరో 1,500 కోట్ల రూపాయల మేర అప్పుకు సిద్ధమైంది. దీన్ని ఈ నెల 29వ తేదీన రిజర్వ్ బ్యాంక్ ఆధ్వర్యంలో తీసుకోనుంది. దీనికి సంబంధించి రాష్ట్ర ఆర్థిక శాఖ రిజర్వ్ బ్యాంక్‌కు ఇండెంట్‌ను సమర్పించింది. ప్రభుత్వ సెక్యూరిటీ బాండ్లను బహిరంగ వేలం వేయడం ద్వారా ఈ సొమ్మును సమీకరించుకోనుంది. ఈ నెలలో ఇప్పటికే 3,000 కోట్ల రూపాయల మేర అప్పు చేసింది. ఈ నెలలో 1వ తేదీన 2,000 కోట్ల రూపాయలు, 15వ తేదీన 1,000 రూపాయలను సేకరించింది. తాజాగా ఇప్పుడు మరో 1,500 కోట్ల రూపాయలను తీసుకోవడంతో ఈ నెలలో ఇప్పటి వరకూ చేసిన అప్పు 4,500 కోట్ల రూపాయలకు చేరనుంది. ఇలాగే గత నెలలో కూడా మూడు దఫాలుగా 4,500 కోట్ల రూపాయల మేర రాష్ట్ర ప్రభుత్వం రుణాలు పొందింది. దీంతో ప్రస్తుత 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుండి ఇప్పటి వరకూ రిజర్వ్ బ్యాంక్ నేతృత్వంలో చేసిన రుణం 51,119 కోట్ల రూపాయలకు చేరనుంది.



ధర్నాలో అభివాదం చేస్తున్న ఆనందభాస్కర్, విహెచ్, గుజ్జ కృష్ణ, ఆర్.కృష్ణయ్య, నందగోపాల్, రాములనాయక్, లఖ్‌పతి యాదగిరిగౌడ్ తదితరులు

# దేశవ్యాప్తంగా జనగణనలో కులగణన చేపట్టాలి

## ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద బిసి సంఘాల ధర్నా

## మద్దతు తెలిపిన వివిధ పార్టీల నేతలు

**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా జనగణనలో కులగణన చేపట్టాలని పార్లమెంట్‌లో బిసిబిల్లు పెట్టి బిసిలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని బిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని పలు బిసి సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు శనివారం జాతీయ బిసి సంక్షేమ సంఘం కన్వీనర్ గుజ్జ కృష్ణ, ప్రధాన కార్యదర్శి నందగోపాల్ ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద భారీ ధర్నా నిర్వహించారు. దీనికి బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య, మాజీ ఎంపి వి. హనుమంతరావు, సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ, మాజీ ఎంపి ఆనందభాస్కర్, మాజీ ఎంఎల్‌ఏలు ఆకుల లలిత, రాముల్ నాయక్ టిపిసిసి సెక్రటరీ లక్‌పతి యాదగిరిగౌడ్ తదితరలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన అగ్రకులాలకు ఒకేరోజులో బిల్లుపెట్టి ఆగమేఘాల మీద 10శాతం రిజర్వేషన్లు పెట్టారని కానీ బిసిలకు చట్టసభల్లో రిజర్వేషన్లు పెట్టాలని 30యేళ్లుగా పోరాడుతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. విహెచ్ మాట్లాడుతూ రాజకీయరంగంలో బిసిలకు ప్రాతినిథ్యం 14శాతం దాటలేదంటే బిసిలకు ఈప్రజాస్వామ్య వ్యవస్థలో ఎంత అన్యాయం జరిగిందో తెలుస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకలు ఆర్.లక్ష్మణ్‌యాదవ్, ఉదయ్‌నేత, రాఘవేందర్, విజయ్, పరుషరాములు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యాసంగిలో ఎరువుల కొరత లేకుండా చూడాలి

## వ్యవసాయ మంత్రి తుమ్మల

**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** ప్రస్తుత యాసంగి సీజను ప్రారంభమైన నేపధ్యంలో రాష్ట్రంలో ఎరువులు సక్రమంగా సరఫరా అయ్యేటట్లు చూడాలని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు చెప్పారు. ఈ మేరకు హైదరాబాద్ శనివారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో పత్తి కొనుగోళ్లు పారదర్శకంగా జరగాలన్నారు. మద్దతు ధర కల్పించేందుకు నాణ్యతా ప్రమాణాలపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. నిబంధనల ప్రకారం పత్తి కొనుగోళ్ల జరిగేలా చూడాలన్నారు. పత్తిలో తేమ శాతం ఎక్కువగా ఉన్నా వాటిని సిసిఐ కొనుగోలు చేసేలా చూడాలని పేర్కొన్నారు. అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన టార్పలిన్‌లు, ప్యాడీ క్లీనర్లు, డ్రైయర్లు, సన్న బియ్యం నిర్ధారణ చేసే పరికరాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ప్రతీ ఏటా పెరిగే నిర్వహణ ఖర్చుల భారాన్ని తగ్గించుకోవాలని మార్క్‌ఫెడ్‌కు సూచించారు. ఎరువుల కొనుగోలు, అమ్మకాలకు సంబంధించి ప్రతీ ఏటా మార్క్‌ఫెడ్‌కు నిర్వహణ, రవాణా ఖర్చులను సహేతుక పద్దతుల ద్వారా నిర్వహించాలన్నారు. అంతేకాకుండా కొనుగోలు చేసిన పంటలకు ఎక్కడ ఎక్కువ రేటు ఉందో విచారించి వాటిని అక్కడే అమ్మే విధంగా చర్యలు తీసుకుని తద్వారా ఆదాయం పెంచుకోవాలని తెలిపారు. ఈ సమావేవంలో మార్క్‌ఫెడ్ ఎండి శ్రీనివాసరావు, మార్కెటింగ్ డైరక్టర్ ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సోయా కొనుగోళ్లలో దోపిడీ

## రోడ్డెక్కుతున్న రైతులు

**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** దళారులు, వ్యాపారుల చేతుల్లో సోయా రైతులు దగాకు గురవుతున్నారు. తేమ పేరుతో మద్దతు ధర భారీగా కోత పెడుతూ దోపిడీ చేస్తుండగా, మరికొన్ని చోట్ల అసలు కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. వానాకాలం మార్కెట్ సీజన్‌లో సోయా మద్దతు ధర క్వింటాలుకు 4,852 రూపాయలు కాగా, వ్యాపారులు మాత్రం 3,500 రూపాయల నుండి గరిష్టంగా 4 వేల రూపాయల వరకూ కొనుగోలు చేస్తున్నట్లు రైతులు ఆందోళన చెందుతున్నారు. దీంతో తాము భారీగా నష్టపోతున్నట్లు చెబుతున్నారు. కొన్ని చోట్ల అయితే మరింత తక్కువ ధరకు అడుగుతున్నారని అంటున్నారు. ఈ వానాకాలం సీజనులో రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల ఎకరాల్లో సోయా సాగు చేశారు. తద్వారా 2.60 లక్షల టన్నుల సోయా దిగుబడి అవుతుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ప్రధానంగా ఉమ్మడి నిజామాబాద్, ఉమ్మడి ఆదిలాబాద్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో అత్యధికంగా సోయాను రైతులు సాగు చేశారు. మరోపక్క ఈ మార్కెటింగ్ సీజన్‌లో కేంద్రం రాష్ట్రం నుండి 56,550 టన్నుల సోయాను తీసుకునేందుకు నిర్ణయించింది.

# తప్పడు ప్రచారం చేస్తున్నవారిపై చట్టరీత్యా చర్యలు

## టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి




**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** తనను అప్రతిష్టపాలు చేసేందుకు టీవీలు, సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చట్టబద్ధంగా చర్యలు తీసుకుంటానని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. తాను రెండు సంవత్సరాల క్రితం కలెక్టర్‌ను ప్రజాసమస్యలపై ఆగ్రహం వ్యక్తం చేశానని తాను బహిరంగ సభలో చెప్పానని, కానీ కొన్ని ప్రసారమాధ్యమాలలో మహిళా కలెక్టర్‌ను తిట్టినట్లు, బూతులు మాట్లాడి నట్లు ప్రచారం చేస్తున్నారన్నారు. ఇప్పు డు ఉన్న మహిళా కలెక్టర్లను ఏమీ అనలేదు, గతంలో ఉన్న కలెక్టర్‌ను నేను మాటాలు అన్నా నని, నేను చెప్పిన మాటలను కూడా వక్రీకరిస్తున్నానన్నారు. అందరికి లీగల్ నోటీసులు ఇస్తానన్నారు. బిఆర్ఎస్ నేతలపై చర్యలు తప్పవన్నారు. మేము ఫైటర్స్ అన్నారు. కెటిఆర్, హరీశ్ చిన్నపిల్లల చేష్టలు మాను కోవాలన్నారు. తప్పుడు రాతలు రాయిస్తే ఖైరతాబాద్ సెంటర్‌లో వాణ్ణి తీసుకుని వచ్చిన ముక్కు నేతలకు రాపిస్తామన్నారు. కెటిఆర్ నీకు కొంచెం గౌరవం ఇస్తా, సోషల్ మీడియాకు కంట్రోల్ పెట్టు కోవాలన్నారు. రేవంత్‌రెడ్డి పని మొదలు పెట్టి 10 నెలలు అయిందని, పది నెలలకే తట్టుకోలేక పోతున్నారన్నారు. రేవంత్‌రెడ్డి చిట్టినాయుడు కాదు, గట్టి రెడ్డి అన్నారు. అమెరికా, దుబాయ్, లండన్‌లో ఉండి బిఆర్ఎస్ సోషల్ మీడియాలో పోస్టు పెట్టే వారిని ఎత్తుకుని రావాని, అవసరం అయితే ఫ్లైట్ కిరాయిలు ఇద్దామంటూ మండిపడ్డారు.

# రాష్ట్రంలో జాతీయ విద్యావిధానం అమలు చేయొద్దు

## యూనివర్సిటీల్లోని సమస్యలను పరిష్కరించాలి

## ఉన్నత విద్యామండలి చైర్మన్‌కు ఎస్ఎఫ్ఐ విజ్ఞప్తి

**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం రూపొందించిన జాతీయ విద్యా విధానం(ఎన్ఈపీ)-2020ని రాష్ట్రంలో అమలు చేయొద్దని .. అలాగే రాష్ట్రంలో ఉన్న విశ్వవిద్యాలయాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డికి శనివారం వినతిపత్రం సమర్పించారు. ఉన్నత విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ యూనివర్సిటీల్లో సుమారు 5వేలకిపైగా టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని.. వాటిని గత కొన్ని సంవత్సరాలుగా నింపడం లేదన్నారు. దీంతో కొన్ని కోర్సులను కొన్ని యూనివర్సిటీలు మూసివేసే పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ యూనివర్సిటీల్లో కూడా రెగ్యులర్ కోర్సులను సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులుగా మార్చి విద్యార్థుల నుంచి అదనగా డబ్బులు వసూలు చేస్తున్నారని.. ఈ సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ కోర్సులుగా మార్చాలని కోరారు. రాష్ట్రంలో జాతీయ విద్యా విధానం-2020 అమలు చేస్తే పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని కాబట్టి రాష్ట్రంలో ఎన్ఈపీని అమలు చేయొద్దని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అన్ని కౌన్సెలింగ్స్ అనంతరం సీట్లు పొందని విద్యార్థులు ఉన్నారని.. వారు సంవత్సరం పాటు నష్టపోకుండా ప్రత్యేకంగా దోస్త్ కౌన్సెలింగ్‌ను నిర్వహించేలా చూడాలని కోరారు. ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో లక్షలాది రూపాయలు డొనేషన్లుగా తీసుకుంటున్నారని.. వాటి నియంత్రణ కోసం ప్రత్యేక చట్టం తెచ్చి అడ్మిషన్లను ఆన్‌లైన్‌లోనే నింపాలని కోరారు. ప్రైవేటు యూనివర్సిటీలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని.. వాటిని నియంత్రించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర విద్యారంగం మోడల్‌గా ఉండేలాగా ఉన్నత విద్యా మండలి చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలికిష్టారెడ్డికి విజ్ఞప్తి చేశారు.



# హోంమంత్రిగా రేవంత్‌రెడ్డి విఫలం

## మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 26:** రాష్ట్రంలో కానిస్టేబుళ్ల కుటుంబాలు రోడ్డు మీదకు రావటానికి సిఎం రేవంత్‌రెడ్డే కారణమని బిఆర్ఎస్ నాయకురాలు,మాజీ హోంశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి వ్యాఖ్యానించారు. శనివారం తెలంగాణ భవన్ వేదికగా ఆమె మీడియాతో మాట్లాడారు. హోం శాఖ నిర్వహిస్తోన్న రేవంత్‌రెడ్డి ఫెయిల్ అవ్వటం వల్లనే పోలీసు కుటుంబాలు బయటకు వచ్చాయని అన్నారు. రాష్ట్రంలో రక్షక భటులే న్యాయం కావాలని రోడ్డు ఎక్కటం బాధకరమని తెలిపారు. పోలీసులు రోడ్డు ఎక్కడం చరిత్రలోనే మొదటిసారి అని వెల్లడించారు. ప్రజాపాలన అంటే... ఇదేనా రేవంత్‌రెడ్డి అని ప్రశ్నించారు. హోం మంత్రి లేకపోవటం వలన... కానిస్టేబుల్స్ తమ బాధ ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి నెలకొందని అన్నారు. యూనిఫాం వేసుకుని ధర్నాలు చేయాల్సిన పరిస్థితి తెలంగాణలో వచ్చిందని మండిపడ్డారు. అయినా ప్రభుత్వం నుంచి కనీసం స్పందన లేకపోవడం బాధకరమని తెలిపారు. ఏక్ పోలీస్ వ్యవస్థపై సిఎం రేవంత్ మాటను నిలబెట్టు కోవాలని హితవు పలికారు. పాత పద్ధతికే కొన సాగించాలని డిమాండ్ చేశారు. కానిస్టేబుళ్ల పిల్లలు కూడా తండ్రులను గుర్తుపట్టని పరిస్థితి రావడం దారుణమని పేర్కొన్నానరు. మహిళలపై అఘాయిత్యాలు రాష్ట్రంలో సర్వసాధారణంగా మారాయని, డిజిపి స్థాయి అధికారులు జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.




శనివారం తెలంగాణ భవన్ వేదికగా మీడియాతో మాట్లాడుతున్న మాజీమంత్రి సబితాఇంద్రారెడ్డి

# మినీజాతర నిర్వహణకు రంగం సిద్ధం

## గద్దెల సన్నిధిలో సమ్మక్క, సారలమ్మ, పగిడెద్దరాజు, గోవిందరాజు పూజారుల సమావేశం.. తేదీలు వెల్లడి

**తాడ్వాయి, అక్టోబరు 26, ప్రభాతవార్త:** కోట్లాది మంది భక్తులు ఎదురు చూసే మినీ జాతర రానే వచ్చింది. సమ్మక్క, సారలమ్మ, పగిడెద్దరాజు, గోవిందరాజు మహాజాతర అనంతరం సంవత్సర కాలానికి మినీ మేడారం జాతరను నిర్వహిస్తారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో నిర్వహించడానికి పూజారులంతా సన్నద్ధమయ్యారు. ప్రతి రోజు వేలాది మంది భక్తులు మేడారాన్ని సందర్శించి మొక్కిన మొక్కులు చెల్లించి తిరిగి వెళ్తుంటారు. మహాజాతర వల్లే మినీ జాతర కూడా అంగరంగ వైభవంగా పూజారులు నిర్వహిస్తుంటారు. అం దుకు భక్తులకు కావాల్సిన ఏర్పాట్లను ఆయా శాఖల ద్వారా ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతుంది.

**మినీజాతర తేదీలు వెల్లడించిన పూజారులు**

వచ్చే ఏడాది ఫిబ్రవరిలో నిర్వహించే మినీ జాతర తేదీలను శనివారం వెల్లడించారు. పూజారుల సంఘం అధ్యక్షులు సిద్దబోయిన జగ్గారావు ఆధ్వర్యంలో సమ్మక్క,సారలమ్మ, పగిడెద్దరాజు, గోవిందరాజు పూజారులంతా గద్దెల వెనుక దేవాదాయశాఖ డైనింగ్ హాలులో సహావేశ మ య్యారు. ఈ విషయాన్ని దేవాదయశాఖ అధికారులకు, జిల్లా కలెక్టర్‌కు, మంత్రి సీతక్కకు , ప్రభుత్వానికి, గిరిజన సంక్షేమశాఖకు మినీ జాతర తేదీలను లిఖిత పూర్వకంగా విషయం తెలియజేశారు. ఫిబ్రవరి 12 బుధవారం నుండి 15వ తేదీ వరకు నిర్వహిస్తాం, తేదీ 12, 13, 14,15 ఈ నాలుగు రోజుల పాటు జాతర నిర్వహణ ఉంటుందని, భక్తులు వచ్చి మొక్కులను సమర్పించుకోవాలని పూజారులు కోరారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో నిర్వహించే మినీ జాతరను దృష్టిలో పెట్టుకొని ఆయా శాఖల అధికారులు సౌకర్యాలను ఏర్పాటు చేయాలని పూజారుల సంఘం అధ్యక్షులు జగ్గారావు, కార్యదర్శి గోపాలరావు, చందా రఘుపతిరావు, ఆలయ కమిటీ అర్చకులు, సిద్దబోయిన అరుణ్ కుమార్‌లు కోరారు. ముఖ్యంగా భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నందు జంపన్న వాగులో స్నానాలు చేసేందుకు నల్లాలు ఏర్పాటు చేయాలి. భక్తులకు త్రాగునీటికి ఇబ్బందులు పడకుండా చూడాలి. భక్తులు సంచరించే ఏరియాల్లో పారిశుధ్యం లేకుండా ఉండేందుకు జిల్లా పంచాయతీ అధికారి పనులను చేపట్టాలి. విద్యుత్ సౌకర్యం కూడా రాత్రి పగలు ఎల్ల వేలలా భక్తులకు అందుబాటులో ఉండాలి. భక్తుల సంఖ్య ఎక్కువైనందున రాత్రి వేళల్లో కూడా అమ్మవార్లను దర్శించుకునేందుకు చాలా మంది ఇష్టపడతారు. విద్యుత్ లైట్లు ఉన్నట్లయితే రాత్రి వేళల్లో దర్శనాలు అవుతాయి. ఈ కార్యమ్రంలో పూజారులు కొక్కెర కృష్ణ, అ భ్యుదయ సంఘం అధ్యక్షుడు జనార్దన్, పూజారి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం బిసి కులగణన తక్షణమే చేపట్టాలి

## లేదా ఎర్రకోటముట్టడిస్తాం: జాజుల శ్రీనివాస్‌గౌడ్ హెచ్చరిక



సమావేశంలో మాట్లాడుతున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్ (సైఫాబాద్), అక్టోబరు 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మాదిరిగానే కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా జాతి జనగణనలో బిసి కులగణన చేపట్టాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో డిసెంబరు 5, 6 తేదీలలో వేలాది మంది బిసిలతో ఢిల్లీలోని ఎర్రకోటను ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికల్లో బిజెపికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున బహింగరంగ సభలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. 10 ఏళ్ళ 10 నెలల బిజెపి పాలనలో బిసిలకు కేంద్ర ప్రభుత్వం ఏం చేసిందని ఆయన ప్రశ్నించారు. ఒక్క డిమాండ్‌ను కూడా అమలు చేయకుండా బిసిలను అన్ని విధాలుగా దెబ్బతీసేందుకు రాత్రిరాత్రే 2 శాతం ఉన్న అగ్రవర్ణాలకు 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లను కట్టబెట్టిందని ఆయన ధ్వజమెత్తారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌ల వల్ల బిసిలకు విద్యా, ఉద్యోగ రంగాలలో తీరని అన్యాయం జరుగుతున్నదని, సామాజిక రిజర్వేషన్‌లపై విధించిన 50 శాతం పరిమితిని ఎత్తివేయాలని, బిసిల జనాభా ప్రకారం రిజర్వేషన్‌లను కేటాయించాలని, మహిళా రిజర్వేషన్‌లలో బిసి మహిళలకు సబ్ కోటా కేటాయించాలని, కే ంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, విద్యా, ఉద్యోగ రంగాలలో క్రీమిలేయర్‌ను ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ సమావేశానికి బిసి కుల సంఘాల జెఎసి చైర్మన్ కుందారం గణేషాచారి అధ్యక్షత వహించగా సమావేశంలో బిసి నాయకులు కుల్కచర్ల శ్రీనివాస్, విక్రమ్‌గౌడ్, దుర్గయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఢిల్లీలో మల్లికార్జున ఖర్గే, రాహుల్‌గాంధీతో టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ భేటీ

**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే, ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీతో సమావేశం అయ్యారు. శనివారం ఢిల్లీలో ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను మర్యాదపూర్వకంగా కలిసారు. రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ఆయన నివాసానికి వెళ్లి అభినందనలు తెలిపారు. ఖర్గేతో పది నిమిషాల పాటు భేటీ అయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. పార్టీపరంగా తాను ఎన్నికైన 50 రోజులు పాటు జరిగిన పలు ముఖ్యమైన రాజకీయ కార్యక్రమాలను వివరించారు.

# మాల మాదిగల మధ్య గొడవ పెంచకండి

## కాంగ్రెస్ సీనియర్ నేత సతీష్‌మాదిగ

**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణ సమస్యపై పరిష్కారం చూపుతూ సుప్రీంకోర్టు ఆగస్టు 1న తీర్పు ఇచ్చిందని, అయితే రాష్ట్రాలు ఎస్సీ రిజర్వేషన్‌లను ఉప వర్గీకరణ చేసుకోవచ్చునని సుప్రీంకోర్టు తెలిపిందని కాంగ్రెస్ సీనియర్ నేత సతీష్‌మాదిగ అన్నారు. ఎస్సీ రిజర్వేషన్ ఉప వర్గీకరణ సమస్య పరిష్కారం అయ్యేవరకు, వర్గీకరణ కోసం ఉద్యమం చేసిన సంఘాలకు, వద్దని ఉద్యమం చేసిన సంఘాలకు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ సంఘాలకు ఉపాధి లేకుండా పోయిందన్నారు. సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తూ ముఖ్యమంత్రి తన కార్యాచరణ ప్రారంభించి మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశారన్నారు. అదేవిధంగా హైకోర్టు రిటైర్డ్ జడ్జితో ఏకసభ్య కమిటీవేసి 60రోజుల్లో నివేదిక ఇవ్వాలని నిబంధనలు పెట్టారన్నారు. ఈ కమిటీ కాలయాపన చేస్తున్నదని మంద కృష్ణమాదిగ ధర్మయుద్ధ సభలు పెడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాలల పక్ష పాతని దూషిస్తున్నారన్నారు. అదేవిధంగా రాష్ట్ర మాలమహానాడు అధ్యక్షుడు పిల్లి సుధాకర్ సైతం రేవంత్‌రెడ్డిని తిడుతున్నారన్నారు. ఇద్దరూ ముఖ్యమంత్రిని దుర్భాషలాడుతున్నారని, అయితే ముఖ్యమంత్రి ఏ ఒక్క కుల పక్షపాతి కాదని, దళితపక్షపాతి అని, ఆయన మాటకు దళితులం ఒక్కటిగా ఉన్నా మన్నారు. ఎస్సీ కులాల్లో ఏ ఒక్క కులానికి అన్యాయం చేయరని అన్నారు.



అభినవోద్ధండ విద్యాశంకర భారతీస్వామిని ఘనంగా సత్కరించి శుభాశీస్సులందుకున్న రమణాచారి, దామోదర్‌గుప్తా, సత్యనారాయణ, రాజమౌళి, వెంకటేశ్వర్లు తదితరులు

# వేదమంటే సాక్షాత్తూ మంత్రరూప భగవత్ స్వరూపం

## పుష్పగిరి పీఠాధిపతి విద్యాశంకర భారతీస్వామి

**హైదరాబాద్ (రవీంద్రభారతి), అక్టోబరు 26, ప్రభాతవార్త :** వేదమంటే సాక్షాత్తు మంత్రరూపం కలిగిన భగవత్ స్వరూపమని పరమపూజ్య పుష్పగిరి పీఠాధిపతులు శ్రీ అభినవోద్ధండ విద్యాశంకర భారతీస్వామి తమ వేదాశీర్వచనమ్ కావిస్తూ సెలవిచ్చారు. మనమంతా రోజూ పారాయణం చేస్తూ ఉంటాం.... జ్ఞానమైనటువంటి వేదవిత్ ఎవరైతే ఉన్నారో వారు సాక్షాత్తు హరిస్వరూపులు.. ఇప్పటికాలంలో మంత్రాలన్నా, వేదవిద్యలన్నా, వైదికవిధిని పరిపూర్ణంగా అర్థం కానటువంటి కాలంలో మనల్ని బలవంతంగా నెట్టివేస్తున్నారు. కారణం జీవనభృతి. ఈ విద్య మనకు ఏంపెడుతుంది.. సాధనచేస్తే ఉపాధులు బాగుంటాయానే ఉద్దేశం, కాలంతో వెళ్లాలి.. అలా వెళితే సనాతనధర్మాన్ని ఎవరు రక్షిస్తారు.... పరమాత్ముడు మావనరూపం ధరించినటువంటివాడు కాదు.. కానీ మానవరూపంలోనే ఉండే పరమాత్మ. అక్షరస్వరూపమై ఉంటాడు.. పరమాత్మ యజ్ఞస్వరూపుడు .... కర్మద్వారానే లోకంలో ఏ దుష్కర్మలు జరుగుతున్నాయో సత్కర్మలా ద్వారా వాటిని తుడిచిపెట్టాలంటూ వేదాశీర్వచనమ్ కొనసాగించారు. ముందుగా ముఖ్యఅతిథి డా. కె.వి.రమణాచారి స్వాగతోపన్యాసం కావించారు. అనంతరం వేదపండితులచే వేదపారాయణం-ఋగ్వేద, శుక్లయజుర్వేద పారాయణాలు, వేదఘోష, వేదాశీర్వచనం జరిగింది. అనంతరం తదితర అతిథులు ప్రసంగిస్తూ మనందరం మన భారతీయ సనాతనధర్మాన్ని, సంస్కృతిని, పండుగలు, సంప్రదాయాలను కాపాడుకోవాలని, నేటి పిల్లలు వీటన్నింటిని మరచిపోతున్నారని. ఇలాంటి ఆధ్యాత్మిక పవిత్ర భగవత్ కార్యక్రమాలు తరచుగా జరుపుకోవడం ద్వారా ఫలితముంటుందని అన్నారు. సత్కళాభారతి 28వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం రాత్రి రవీంద్రభారతి ప్రధాన మందిరంలో పుష్పగిరి పీఠాధిపతులు శ్రీ అభినవోద్ధండ విద్యాశంకర భారతీస్వామి తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి, కోలేటి దామోదర్‌గుప్తా, ఎస్.రాజమౌళి, పి.వెంకటేశ్వర్లు, సత్కళాభారతి సత్యనారాయణ తదితరులతో కలిసి వందమంది వేదపండితులకు ఘనసత్కారం కావించి శుభాశీస్సులందజేశారు. ఈ సందర్భంగా శ్రీ విద్యాశంకర భారతీస్వామిజీని రమణాచారి తదితర అతిథులు ఘనంగా సత్కరించి శుభాశీస్సులందుకున్నారు. స్వామీజీ చేతులమీదుగా పలు గ్రంథాలను ఆవిష్కరింపజేశారు.

# మూసీ ప్రక్షాళనకు అడ్డుపడుతున్నది ప్రతిపక్ష నేతలే

## టిపిసిసి అధికార ప్రతినిధి చనగాని దయాకర్

**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** మూసీ ప్రక్షాళనకు అడ్డుపడుతున్నది బాధితులు కాదు, ప్రతిపక్షనాయకులు అని టిపిసిసి అధికార ప్రతినిధి చనగాని దయాకర్ అన్నారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మూసీ మురికి కంటే ప్రతిపక్షాల మురికి ఎక్కువగా ఉందని, శుభ్రంచేసి తీరుతామన్నారు. మూసీకి ఉమ్మడి నల్గొండకు ఎంతో అనుభవం ఉందని, ప్రక్షాళనతో మురికి నుంచి శుద్ధి అయిన తరువాత తలరాత మారుతాయన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాకు మంత్రిగా ఉన్న ఆయన మూసీ ప్రక్షాళనను అడ్డుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఎంపి ఈటల రాజేందర్ ఏరోజైనా మూసీ పక్కన నివరించారా అంటూ ప్రశ్నించారు. ఈటల రాజేందర్ బాధితులను రెచ్చగొట్టడం విచారకరం అన్నారు. మూసీ అభివృద్ధి అనేది భావితరాలకు ముఖ్యమైన అవసరం, ఈ యజ్ఞంలో యువత కదలి రావాలని కోరుతున్నానన్నారు. మూసీ బాధితుల భవిష్యత్తు, భరోసాను ప్రభుత్వం చూసుకుంటుందని, ధీమాగా ఉండాలన్నారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీల తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టి, ప్రజలు ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు. ప్రభుత్వం తీసుకున్న అభివృద్ధి పథకాలు భావితరాలను నిలబెడుతుందన్నారు. మూసీ దుస్థితిపై పది సంవత్సరాల్లో ఏరోజైనా కెటిఆర్ పర్యటించారా అంటూ ప్రశ్నించారు. బిజెపి తెలంగాణలో అడ్డు పడు తుందన్నారు. మూసీ ప్రక్షాళనకు అడ్డుపడే పార్టీలను ప్రజలు తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. మూసీ అభివృద్ధితో హైదరాబాద్, ఉమ్మడి నల్గొండ ప్రజలకు ప్రాణవనరుగా మారునుందన్నారు.

## ఎం.ఆర్.పీఎస్ అత్యవసర సమావేశం



**మామిడికుదురు అక్టోబర్26 ప్రభాతవార్త:**

డా.బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురు మండలంలో స్థానిక అంబేద్కర్ సామాజిక భవనం నందు శనివారం ఎంఆర్పీఎస్, ఎంఎస్పీ మండల అత్యవసరసమావేశం మండల పరిధిలోని ముఖ్య నాయకులతో జరిగింది. నవంబర్ 2వ.తేదీన ఉదయం10 గంటలకు రాజహేంద్రవరంలో జరుగు మాదిగ,అనుబంధ కులాల ఆత్మీయ కలయికలో మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొనున్నారు. కావున మండల పరిధిలోని అన్ని గ్రామాల నుండి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చెయ్యాలని ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి నూటికుర్తి సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బొంతు సుధాకర్, కండెల్ల వెంకటేశ్వరరావు, మంద గాంధీ, మంద సాయిబాబు, చేట్ల సత్యనారాయణ, దిగుమర్తి రమేష్, ఆకుమర్తి నాగరాజు,చేట్ల దావీదు, కండెల్ల కాశీ పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీ ఉపాధిహామీ గ్రామసభ



**మామిడికుదురు.అక్టోబర్26 ప్రభాతవార్త :**

మండలం లోని లూటుకుర్రు గ్రామ పంచాయితీలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ గ్రామసభ సర్పంచ్ అడబాల తాతకాపు అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా 2025- 2026 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ ద్వారా చేపట్టే పనులకు సంబంధించి ప్రతిపాదనలు స్వీకరించారు.సుమారు రూ.45 లక్షలతో 39 పనులను చేపట్టాలని నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నామన వెంకటేశ్వరరావు, ఏపీవో రమేష్ బాబు, పంచాయతీ కార్యదర్శి సూర్యనారాయణ రాజు, విల్ల సుబ్బారావు, పంచాయతీ, సచివాలయం సిబ్బంది గ్రామంలోని వివిధ శాఖల ఉద్యోగులు, గ్రామస్తులు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## బాధితుడికి ఆర్థిక సాయం పంపిణి



**అంబాజీపేట,అక్టోబర్ 26, ప్రభాతవార్త :**

ఇటీవల అనారోగ్యానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న కొర్లపాటివారిపాలెంకు చెందిన పరసా చిన్న నాయుడుకు స్థానికులు ఆర్థిక సాయాన్ని శనివారం అందజేశారు. గణపతి వీరరాఘవులు, మైపాల తాతాజీ, మేడిది చిన్న, కొర్లపాటి కాశీ, సూదాబత్తుల రవి, పరసా నాయుడులు నాయుడుకు మనోధైర్యం కల్పించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.


## పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి



**జగ్గంపేట/గండేపల్లి అక్టోబర్ 26 (ప్రభాతవార్త):**

ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు డిగ్రీ పూర్తయి మూడు సంవత్సరాలు గడిచిన అభ్యర్థులు తమ ఓటు హక్కు ను నమోదు చేసుకోవాలని జనసేనపార్టీ ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్ సూచించారు.ఓటరు నమోదుకు డిగ్రీ పూర్తయి మూడు సంవత్సరాలు అయిన వారికి అర్హత ఉంటుందని గత పట్టభద్రుల ఎన్నికల్లో ఓటు నమోదు చేయించుకున్న వారు ఈ ఎన్నికలకు తమ యొక్క ఓటును నమోదు చేసుకోవాలని కోరారు. సాధారణ ఎన్నికల లో 18 సంవత్స రాల నిండి ఓటు హక్కు నమోదు చేసుకుంటే అది ప్రతి ఎలక్షన్ కి సరిపోతుందని కానీ పట్టభద్రుల ఎన్నికలకు అలా కాదని ప్రతి ఎలక్షన్ కి కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని అన్నారు. జగ్గంపేట నియోజకవర్గంలో జన సైనికుల సహాయంతో ప్రతి గ్రామం నుంచి అత్యధికంగా ఓట్ల నమోదుకు కృషి చేస్తామని తుమ్మలపల్లి రమేష్ అన్నారు.

## టీడీపీ సభ్యత్వ నమోదు ప్రారంభం



**అమలాపురం,అక్టోబరు26, ప్రభాతవార్త :**

అమలాపురం పట్టణం హౌసింగ్ బోర్డ్ కాలనీలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ప్రారంభించారు. ప్రజలకు అండగా, కార్యకర్తలకు చేరువుగా ఉండే పార్టీ టిడిపి అని ఎమ్మెల్యే ఈ సందర్భంగా అన్నారు. సుశిక్షితులైన, క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలు పార్టీకి ఆదర్శమన్నారు. ఈ సందర్భంగా హౌసింగ్ బోర్డు కాలనిలో భవన నిర్మాణ కార్మికులకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వాని నమోదు చేయటం జరిగింది. ఇందులో రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడ స్వామి నాయుడు, పట్టణ టిడిపి అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ, అమలాపురం మండల టిడిపి అధ్యక్షులు మల్లుల పోలయ్య, అల్లవరం మండల టిడిపి అధ్యక్షులు దెంతుకూరి సత్తిబాబు రాజు, కర్రీ రామస్వామి, నల్లా స్వామి, మాకిరెడ్డి పూర్ణిమ,బొర్రా వెంకటేశ్వరావు, బొర్రా ఈశ్వరావు, జంగా అబ్బాయి వెంకన్న, వలవల శివరావు, వంటెదు బాబు, గిడ్ల వెంకటేష్,నామాడి తారక్,కాట్రూ శ్రీను బాబు పాల్గొన్నారు.

## వైద్యుడు లేని 104 సేవలు



**రౌతులపూడి, అక్టోబర్ 26 (ప్రభాతవార్త):**

గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందించడానికి 104 ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ సేవలు అందించడానికి వైద్యులు దూరమవుతున్నారు. కేవలం సిబ్బందితో మొక్కుబడిగా రికార్డు కి పరిమితం చేస్తున్నారు. శనివారం ఉప ప్రణాళిక ప్రాంతమైన మాతయ్య పేటలో నిర్వహించిన 104 శిబిరానికి వైద్యులు హాజరు కాకపోవడంపై గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన ప్రాంతమైనందున వైద్యుల రాకపోవడం ఏంటని వారు పేర్కొన్నారు. పైగా ప్రార్థన మందిరంలో 104 సేవల శిబిరం ఏర్పాటు చేయడమేమిటని గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులకు ఎవరికి తెలియదని వెల్లడించారు.

# గృహ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ షణ్మోహన్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 26 ప్రభాతవార్త :** జిల్లాలో గృహ నిర్మాణ పనులు వేగవంతం చేసి రానున్న మార్చి నాటికి ఇంటి నిర్మాణ పనులు పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లో హౌసింగ్, ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన పనులు, అంగన్వాడి కేంద్రాలు తాగు నీరు, మరుగుదొడ్లు ఏర్పాటు, క్లోరినేషన్ పనులు, డంపింగ్ యార్డ్, అవసరమైన ప్రాంతాలు, మధ్యాహ్నం భోజనం నాణ్యత తనిఖీ, ఆర్వో ప్లాంట్లు పనితిరు వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో కలిసి క్షేత్రస్థాయిలో వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు, ఏపీడీ, ఏపీవో, డీఈ, ఈఈలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో హౌసింగ్ అధికారులు గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. ఇంటి పనులు ప్రారంభించిన ప్రతిచోట తప్పనిసరిగా మార్చి నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. గృహ నిర్మాణ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టి స్టేజ్ కన్వర్షన్ జరిగేలా చూడాలన్నారు. అదేవిధంగా జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన సీసీ రోడ్లు పనుల్లో పురోగతి కనబరచాలన్నారు. జిల్లాలో అన్ని ప్రాంతాల్లో మంచినీటి ట్యాంకుల క్లోరినేషన్ పనులు పూర్తి చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో వెంటనే తాగునీరు, మరుగుదొడ్ల పనులు పూర్తి చేయాలన్నారు. గ్రామ సచివాలయం పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాల్లో విద్యార్థులకు వడ్డించే మధ్యాహ్న భోజనాన్ని వెల్ఫేర్ అసిస్టెంట్లు సక్రమంగా నాణ్యతను తనిఖీ చేసి వివరాలు యాప్‌లో నమోదు చేయాలన్నారు. జిల్లాలో ఈ నెల 25 నుంచి ప్రారంభమైన పశుగణన ప్రక్రియ సజావుగా సాగేలా కృషి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ తెలిపారు. సమావేశంలో హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారా యణ, డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి, జెడ్పీ సీఈవో వీవీవీఎస్.లక్ష్మణరావు, డీపీవో వి.రవికుమారు, సీపీవో పీ.త్రినాథ్, ఐసీడీఎస్ పీడీ కె.ప్రవీణ, పశు సంవర్ధక శాఖ జేడీ ఎస్ సూర్యప్రకాశరావు, పంచాయతీ రాజ్, ఆర్డబ్ల్యూ ఎస్, ఏపీఈడబ్ల్యూఐడీసీ ఇంజనీరింగ్ అధికారులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా తెలుగుదేశం పార్టీ

## సభ్యత్వ నమోదులో పాల్గొన్న ఎమ్మెల్యే కొండబాబు





**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 26(ప్రభాతవార్త):**

తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ వారి సంక్షేమానికి ఎల్లప్పుడు పెద్దపీట వేస్తుందని, ఆపదలో ఉన్న కార్యకర్తల కుటుంబాలను ఆదుకోవడమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించ బడుతుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. 6 వ డివిజన్ రేచర్ల పేట మరియు 30 వ డివిజన్ గోల్డ్ మార్కెట్ సెంటర్ లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు2024- 2026 కార్యక్రమంలో సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి నాడు నేడు ఎల్లప్పుడూ కార్యకర్తలే బలమని, ఆపదలో ఉన్న కార్యకర్తల కుటుంబాలను ఆదుకోవడంతో పాటు కార్యకర్తలకు ఏదైనా ప్రమాదం జరిగి మరణించినప్పుడు వారి కుటుంబాలకు ఆదుకొనేందుకే తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని, ప్రతి రెండు సంవత్సరాల ఒకసారి తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, కార్యకర్తలు ప్రమాదవశాత్తు మరణించినప్పుడు వారి కుటుంబాలకు పార్టీ సభ్యత్వ నమోదు ద్వారా యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ రూ. 5 లక్షలు అందించడం జరుగుతుందని, మరణించిన కార్యకర్తల కుటుంబాల పిల్లలకు విద్య వైద్య నిమిత్తం ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని, పార్టీ సభ్యత్వ నమోదు వాట్సాప్, టిడిపి యాప్, టెలిగ్రామ్ ద్వారా 100 రూ చెల్లించి పొందవచ్చని, వంద రూపాయలు చెల్లిస్తే సభ్యత్వంతో పాటు 5 లక్షల రూపాయలు ప్రమాదమే భీమా మరియు సహజ మరణానికి మట్టి ఖర్చుల నిమిత్తం రూ. 10,000 అందించడం జరుగుతుందని, ప్రతి ఒక్క కార్యకర్త దగ్గర ఉండి సభ్యత్వ నమోదు చేయించుకోవాలని ఇప్పటికే సభ్యత్వం ఉన్నవారు పునరుద్ధరించుకోవచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, గ్రంధి నారాయణరావు బాబ్జి, బచ్చు శేఖర్, పోలుపల్లి జగన్, బుంగా నాగరాజు, గదుల సాయిబాబా, అంబటి చిన్న, ఓమ్మి బాలాజీ తుమ్మల రమేష్, గాది శివరామకృష్ణ, దంగేటి సతీష్, ఆమన్ జైన్, కొల్లు కుమారి, బత్తిన ఉమాదేవి, ఏడిద శ్రీను, రాయుడు లక్ష్మణరావు, బొంతు ప్రసాద్, అద్దేపల్లి గంగరాజు పాల్గొన్నారు.

## విద్యార్థుల దంత సంరక్షణపై దృష్టి పెట్టాలి : పిన్సిపాల్ సునీత




**అమలాపురం రూరల్ అక్టోబర్ 26, ప్రభాతవార్త**

ప్రతీ విద్యార్థి దంత సంక్షరణకు తల్లిదండ్రులు శ్రద్ధవహించాలని సంసిద్ స్కూల్ ప్రిన్సిపాల్ గోన సునీత పేర్కొన్నారు. స్థానిక అనాతవరం ఓల్డ్ ప్రసిద్ధ కాలేజీ వద్ద గల సంసిద్ స్కూల్‌లో ఆధ్వర్యంలో అమలాపురం కిమ్స్ ఆసుపత్రి నుండి విచ్చేన వ్కెద్య బృందంచే విద్యార్థులకు మరియు పేరెంట్స్‌కు ఉచిత దంత వ్కెద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, పేర్సెంట్‌కు దంతాలను పరీక్షించి అవసరమ్కెన వారికి చికిత్స చేసి, దంత సంక్షరణ కొరకు పలు సూచనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వ్కెద్యులు విద్యార్థులకు దంతాల పరిరక్షణకు తీసుకోవాల్సిన విషయాలను పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో సంసింద్ జోనల్ మేనేజర్ పార్థశారథి, కిమ్స్ డాక్టర్లు పి.యామిని సుస్మిత, పి.రెష్మిక, పి.శ్రావ్య, పి.లావణ్య, కె.కృతజ్ఞ, పి.సౌమ్యశ్రీ, కె.నేహ రెడ్డిలతోపాటు, సంసిద్ స్కూల్ ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలను గుర్తించుకోవాలి



**అంబాజీపేట,అక్టోబర్ 26, ప్రభాతవార్త :** విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమర వీరుల త్యాగాలను ప్రతీ ఒక్కరూ గుర్తుంచుకోవాలని హెచ్ సీలు వి.ఎస్.నారాయణ, బి.జి.వి.ప్రసాద్ లు అన్నారు. పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాల సందర్భంగా అంబాజీపేట పోలీస్ స్టేషన్లో స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులతో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు అను నిత్యం పోరాడుతున్నారని, విరామం లేకుండా విధి నిర్వహణ చేస్తూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తున్నారన్నారు. ప్రతి విద్యార్థి పోలీస్ స్టేషన్ యొక్క విది విధానాలు, పోలీస్ వ్యవస్థ పనితీరు తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. నిత్యం ప్రజల రక్షణ కోసం పోలీసులు నిర్వర్తించే విధులు, స్టేషన్లలోని పరికరాల పనితీరు, వైర్ లెస్ సెట్, తుపాకీలు తదితర వాటిని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,ఉపాధ్యాయులు, పీఈటీ అందె సూర్యకుమారి పాల్గొన్నారు.

## గ్రావెల్ అక్రమ తవ్వకాలను అడ్డుకున్న గ్రామస్తులు





**రౌతులపూడి,అక్టోబర్ 26 (ప్రభాతవార్త) :**

మండలంలోని శృంగవరంలో ఉన్న గోపరాజు మెట్టను జెసిబితో తవి అక్రమ గ్రావెల్ వ్యాపారాన్ని రాత్రి సమయంలో యదేచ్ఛగా సాగిస్తున్నారు. గత నాలుగు రోజులు నుండి ఈ వ్యాపారం జోరుగా సాగుతుండ డంతో గ్రామస్తులు శనివారం రాత్రి అడ్డుకున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా రాత్రి వేళల్లో గ్రావెల్ తవ్వకాలు చేయడం ఏమిటి అని జెసిబి, ట్రాక్టర్ యజమానులను వారు నిలదీశారు. రెవెన్యూ అధికారులకు ఫోన్ సమాచారం ఇచ్చిన పట్టించుకోలేదని వారన్నారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన సహజ వనరులు కనుమరుగు చేస్తున్నారన్నారు. దీనిపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించాలని గ్రామస్థులు కోరారు.

# సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలి



**అంబాజీపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త:**

తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలని జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బొంతు గంగాధరరావు (పెదబాబు), క్లస్టర్ ఇన్చార్జులు గణపతి వీర రాఘవులు, నాగాబత్తుల వెంకట సుబ్బారావు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శులు చిన్నం బాల విజయారావు, పెదపూడి శ్రీనివాసరావులు పిలుపునిచ్చారు. స్థానిక వెంకటరాజు ఆయిల్ మిల్లు ఆవరణలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో టిడిపి శ్రేణులు ప్రతి ఒక్కరూ మమేకం కావాలన్నారు. సభ్యత్వ నమోదులో మండలాన్ని మొదటి స్థానంలో నిలిపేలా ప్రతి నాయకుడు,కార్యకర్త కృషి చేయాలని కోరారు. క్లస్టర్ ఇంచార్జి గణపతి వీర రాఘవులు ఆధ్వర్యంలో స్థానికుడు గ్రంధి శ్రీనివాస్ కు మొదటి సభ్యత్వాన్ని అందజేశారు. అలాగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు సమీపిస్తుండడంతో ఏదైనా డిగ్రీ అర్హత ఉన్న ప్రతి ఒక్కరు ఓటును నమోదు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పుల్లేటికుర్రు సర్పంచి జల్లి బాలరాజు, నాయకులు అరిగెల బలరామమూర్తి,మట్టపర్తి చంద్రశేఖర్, క్రాప నాగభూషణం, దొమ్మేటి రామారావు, దొమ్మేటి శ్యామ్, అక్కల సత్తిబాబు, వక్కలంక బుల్లియ్య, సుంకర గణపతిరావు, నేదునూరి కళ్యాణ్, వాసంశెట్టి పల్లంశెట్టి, మంద నారాయుడు, పెద్దిరెడ్డి వెంకటేశ్వరరావు, నేదునూరి రాజ్ కుమార్, మంద నాగరాజు, పత్తి శివ, బిక్కిన వీరన్న, గుడేలు శ్రీను, తిరుమునాథం హనుమంతరావు,గుత్తుల సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో పోటెత్తిన శ్రీబాల బాలాజీ ఆలయం



**మామిడికుదురు, అక్టోబర్26 ప్రభాతవార్త :**

అప్పనపల్లి శ్రీబాల బాలాజీ స్వామివారి ఆలయం శనివారం భక్తులతో పోటెత్తింది. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు తెల్లవారు జాము నుండే పవిత్ర వైనతేయ గోదావరిలో స్నానాలు ఆచరించి దర్శనం కోసం బారులు తీరారు. దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి పవిత్రోత్సవాల్లో భాగంగా స్వామి అమ్మవార్లకు నవకలశ, పంచామృత,సుగంధ ద్రవ్యాలతో వైభవంగా అభిషేకం నిర్వహించారు. శ్రీ బాల బాలాజీస్వామి వారి సన్నిధిలో గోశాల విరాళము ద్వారా రూ. 201,లక్ష తులసి పూజ టిక్కెట్ ద్వారా రూ.750, ప్రత్యేక దర్శనం టిక్కెట్ల ద్వారా రూ.47,600, విశిష్ట దర్శనం టికెట్లు ద్వారా రూ. 18,500 కేశఖండనశాల టిక్కెట్లు విక్రయం ద్వారా రూ.26,360, నిత్య అన్నదాన కార్యక్రమం నిమిత్తం రూ.49,768లు, శాశ్వత అన్నదాన కార్యక్రమం నిమిత్తం రూ.4,500 లు,లడ్డు ప్రసాదం విక్రయం ద్వారా రూ.49,515,పులిహోర ప్రసాదం విక్రయం ద్వారా రూ.6940లు, శ్రీ స్వామివారి అభిషేకం టిక్కెట్లు ద్వారా రూ.1900లు, ద్విచక్ర వాహనం పూజ టికెట్ల ద్వారా రూ. 200 లు వెరసి మొత్తం రుసుము రూ.2,06,234లు ఆదాయం సమ కూరినట్టు ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎం.సత్యనారాయణ రాజు తెలిపారు.



# రాబోవు రోజుల్లో ఏ.ఐ. ప్రపంచాన్ని శాసిస్తుంది

**గండేపల్లి అక్టోబర్ 26 (ప్రభాతవార్త):**

ఆదిత్య యూనివర్సిటీ లో ఐటీ విభాగం నందు "ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ ఇన్ ఇండస్ట్రీ" అనే అంశంపై జరిగిన సెమినార్‌లో బెంగళూరు సాంసంగ్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ వైస్ ప్రెసిడెంట్ ఆర్.వి. రత్నాకర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు పలు అంశాలపై అమూల్యమైన సూచనలు సలహాలు అందించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభావం ప్రస్తుత ఉద్యోగాల మీద ఏ విధంగా ఉంటుందో వివరించారు. రాబోయే కాలమంతా ఏ. ఐ. దే అని ప్రపంచాన్ని శాసించే శక్తిగా అభివృద్ధి చెందుతుందని విద్యార్థులు ఈ అంశంలో పట్టు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ డిప్యూటీ ఛాన్సలర్ డా. మేడపాటి శ్రీనివాసరెడ్డి, వైస్ ఛాన్సలర్ డా. ఎస్. రమాశ్రీ, రిజిస్ట్రార్ డా.జి.సురేష్, ఐటీ విభాగాధిపతి డా. ఎం.రాజ బాబు,సి ఎస్ ఈ ఐటీ విభాగం అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సత్యదేవుని ప్రాకార సేవ



**అన్నవరం/శంఖవరం అక్టోబరు 26 ప్రభాతవార్త**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం భక్తులతో కిటకిటలాడింది. శనివారం కావడంతో స్వామి వారి వ్రతం దర్శనార్థం భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు. తెల్లవారుజామున శ్రీ స్వామి అమ్మవార్లను మేల్కొల్పి పంచామృతాలతో అభిషేకించి ప్రత్యేక పూజలు నిర్వహించి. అనంతరం 10 గంటలకు శ్రీ స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను తిరుచి వాహనంపై ఆసీనులు గావించి వివిధ రకముల సుగంధ భరితమైన పుష్పంతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తుల నామస్మరణ మధ్య, వేద పండితుల మంత్రోచ్ఛరణ మధ్య, మంగళ వాయిద్యాలు నడుమ, ఆలయ ప్రాంగణం చుట్టూ ముమ్మారు ప్రదక్షణ గావించారు. ఈ ప్రాకార సేవ కార్యక్రమంలో వేద పండితులు, భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధి సమన్వయ కమిటీ సమావేశం



**కోనసీమ బ్యూరో,అక్టోబర్ 26 ప్రభాతవార్త**

ఈనెల 30వ తేదీ బుధవారం ఉదయం 11గంటల నుండి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అభి వృధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిశ) కమిటీ సమావేశం నిర్వహించబడునని జిల్లా కలెక్టర్ మరియు మెంబర్ సెక్రటరీ ఆర్ మహేష్ కుమార్ శనివారంలో ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక పార్లమెంట్ సభ్యులు దిశ కమిటీ అధ్యక్షులైన గంటి హరీష్ మాధుర్ ఆధ్వర్యంలో జిల్లా కలక్టర్ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల ద్వారా అమలు చేయుచున్న పథకాల అభివృద్ధిపై సమీక్షించడం జరుగుతుందన్నారు. అధ్యక్షుల వారిచే ప్రతిపాదించు ఇతర అంశాల పైన సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. సదరు సమావేశానికి దిశ కమిటీ సభ్యులు మరియు కోనసీమ జిల్లా అధికారులు వారి వారి శాఖలకు సంబందించిన పూర్తి సమాచారంతో తప్పక హాజరు కావలసినదిగా ఆయన ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## భక్తులతో రద్దీగా శృంగార వల్లభుని ఆలయం



**పెద్దాపురం, అక్టోబర్ 26: ప్రభాతవార్త:**

కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం లోని తొలితిరుపతి గ్రామంలో వేంచేసి యున్న శ్రీ శృంగార వల్లభ స్వామి ఆలయానికి భక్తుల రద్దీ పెరిగింది. శనివారం కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరుని దర్శించుకునేందుకు భక్తులు దూర ప్రాంతాల నుంచి పాదయాత్రలుగా తరలివస్తున్నారు. ఏడువారాలు స్వామి వారిని దర్శించుకుంటే కోరిన కోర్కెలు తీరతాయని భక్తుల విశ్వాసం. శ్రీ శృంగార వల్లభ స్వామి వారి దర్శనం కోసం భక్తులు తెల్లవారుజామునుంచే ఆలయ ప్రాంగణానికి చేరుకోవడంతో భక్తుల రద్దీ మొదలైంది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా దేవస్థానం ఈవో వడ్డి శ్రీనివాస్ ఏర్పాట్లు చేశారు. భక్తులకు అన్నదానం ప్రసాద్ వితరణ చేశారు. ఆలయ పురోహితులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నిత్య అన్నదానం గో సంరక్షణకు విరాళం



**అన్నవరం /శంఖవరం అక్టోబరు 26 ప్రభాతవార్త**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి ఆలయంలో నిర్వహిస్తున్న నిత్య అన్నదానానికి విరాళాన్ని అందజేశారు. గుడివాడకు చెందిన బోను నాగమణి లక్ష రూపాయలు విరాళాన్ని అన్నదానానికి లక్ష రూపాయలు గో సంరక్షణకు అందజేశారు విరాళాన్ని చెక్కు రూపంలో శనివారం ఆలయ ఆవరణలో గల పిఆర్వో కార్యాలయంలో సూపర్డెంట్ వాసు కి అందజేశారు. దీనిపై వచ్చి వడ్డీతో భక్తులుగా అన్నదానం నిర్వహించాలని కోరారు. అన్నదానానికి విరాళం ఇచ్చిన ఆమెను ఆలయ అధికారులు అభినందించారు.

## యర్రంపాలెం రీసర్వే గ్రామసభకు 33 అర్జీలు



**గండేపల్లి అక్టోబర్ 26 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం యర్రంపాలెంలో రీసర్వే గ్రామసభ తహశీల్దార్ ఆర్.శ్రీనివాసు నేతృత్వంలో రీసర్వే భూ సమస్యల పరిష్కారముకు 33 అర్జీలు స్వీకరించినట్లు తెలిపారు. ఈ గ్రామ సభలో భూ యజమానులు, గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, అన్ని పార్టీల నాయకులు పాల్గొని రీ సర్వే సమస్యలను అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ వై. వంశీ కృష్ణ, గ్రామ సర్వేయర్లు కె.కుమారి,ఎల్. భీమరాజు, ఆర్. సతీష్, కె. మహేష్, పి. మణికంట, నాగరాజు గ్రామ రెవిన్యూ అధికారులు ఎస్. కె. బాబా, పి. సాయి పాల్గొన్నారు.

# రాజకీయాలు వేరు... సంక్షేమం అభివృద్ధి వేరు

## మహిళా శక్తి భవనం ప్రారంభం...



**మండపేట అక్టోబర్ 26, ప్రభాతవార్త**

మండపేట లో ఎప్పుడు లేని విధంగా వైసిపి పాలనలో అభివృద్ధి కుంటుపడిందని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు పేర్కొన్నారు. తాను రాజకీయాల్లోకి వచ్చిన అనంతరం ఎన్నికల వరకే రాజకీయాలు అనంతరం అభివృద్ధి సంక్షేమం వైపే మొగ్గు చూపానని పేర్కొన్నారు.వైసీపీ పాలనలో మాత్రం దీనికి విరుద్ధంగా అభివృద్ధిని అడుగడుగునా అడ్డుకున్నారని ఆరోపించారు. మండపేట గొల్లపుంత వైయస్సార్ కాలనీలో మహిళా శక్తి సంఘం నిధులతో నిర్మించిన మహిళా భవనం శనివారం అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే జోగేశ్వరరావు ఎంపి హరీష్ మాధుర్, మెప్మా ఎండి తేజ్ భరత్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టిడిపి అధికారంలో ఉండగా ఈ భవనాన్ని నిర్మించామన్నారు. 2019 నాటికి పూర్తి అయినప్పటికీ ప్రారంభోత్సవానికి అప్పటి వైసీపీ నేతలు మొగ్గు చూపలేదని ఆరోపించారు. అభివృద్ధిని అడ్డుకోవడం సరికాదని పేర్కొన్నారు. తాము నిర్మించిన భవనాన్ని ప్రజల ఆశీస్సులతో తిరిగి ఎన్నికై తామే ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. మహిళలకు మేలు చేసే కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టేందుకు సిద్ధంగా ఉందన్నారు. మండపేటకు సంబంధించి మెప్మా ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు వారి కాళ్లపై వారే నిలబడి సొంతంగా ఆర్థిక ప్రగతి సాధించేందుకు అవసరమైన పథకాలను మండపేటకు కేటాయించాలని మెప్మా ఎండిని విజ్ఞప్తి చేశారు. తాను మున్సిపల్ చైర్మన్ గా ఉండగా రాష్ట్రంలోనే తొలిసారిగా చెత్త సేకరణ విధినాన్ని ఆర్పీల ద్వారా అవగాహన కల్పించి విజయవంతం చేశానని పేర్కొన్నారు. అప్పటి వరకు కూడళ్లలో చెత్త కుప్పలు ఉండేవన్నారు. చెత్త కుప్పల రహిత మండపేట గా తయారుచేసి రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానాన్ని పారిశుద్ధ్య నిర్వహణ లో పొందామన్నారు. ఈ భవనాన్ని మహిళా శక్తి సంఘాల సభ్యులు కార్యక్రమాల నిర్వహణకు శుభకార్యాలకు వినియోగించుకునేందుకు తక్కువ అద్దె ప్రాతిపదన ఇవ్వనున్నట్లు వెల్లడించారు. మునిసిపల్ చైర్ పర్సన్ నూక దుర్గా రాణి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ వార్డులో నివసిస్తున్న ప్రజలకు ఈ భవనం ఉపయుక్త కరంగా ఉంటుందని పేర్కొన్నారు. మెప్మా ఎండి మాట్లాడుతూ రాజకీయాలలో అభివృద్ధిని ముడి పెట్టడం తగదన్నారు. 2019లోనే ఈ భవనం ఆరంభానికి సిద్ధమైతే ఇప్పటివరకు దాదాపు రూ కోటి రూపాయలు వరకు ఆదాయాన్ని కోల్పోయిందని పేర్కొన్నారు.అభివృద్ధి చెందాలంటే రాజకీయాలను పక్కన పెట్టాలని పేర్కొన్నారు.అపుడే ప్రజాప్రతినిధులు ప్రజల మన్ననలు పొందేందుకు అవకాశం ఉందన్నారు. మండపేట పట్టణంలో మెప్మా కార్యకలాపాల పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఎంపీ హరీష్ మాట్లాడుతూ మండపేట నియోజవర్గం అభివృద్ధికి ఎమ్మెల్యే చేస్తున్న కృషిని కొనియాడారు. మండపేట అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. తన తండ్రి దివంగత జిఎంసి బాలయోగి చేపట్టినట్టే తాను ఈ ప్రాంత అభివృద్ధికి కట్టుబడి పని చేస్తున్నట్లు తెలిపారు.మున్సిపల్ కమిషనర్ టీవీ రంగారావు మాట్లాడుతూ రాష్ట్రంలోనే ప్రయోగాత్మకంగా మండపేటలో తడి పొడి చెత్త విధానాన్ని సేకరణ అవగాహన కార్యక్రమాన్ని మెప్మా ఆర్పీలు చేపట్టారని పేర్కొన్నారు. వీరికి స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాల నిర్వహణకు పథకాన్ని రూపొందించాలని కోరారు. మాజీ చైర్మన్ చంద్రు శ్రీ వర ప్రకాష్ మాట్లాడుతూ మహిళలకు ఉపయుక్త కరంగా ఉండే భవనాన్ని సమర్థవంతంగా నిర్వహించుకోవాలని తద్వారా ఇక్కడి ప్రజలకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు రెడ్డి రాధాకృష్ణ, వైస్ చైర్మన్ పిల్లి గణేష్, తేజ్ భరత్ లైవ్ లి హుడ్ స్పెసిలిస్ట్ శ్రీనివాస్, ఐ బి స్పెసిలిస్ట్ ఆదినారాయణ ,మెప్మా పిడి బి.ప్రియంవద,కౌన్సిలర్లు యరమాటి గంగరాజు , కాసిన కాశీ విశ్వనాధం ,మందపల్లి రవి కుమార్ ,కొవ్వాడ బేబీ ,మలసాని సీతామహాలక్ష్మి,శెట్టి కళ్యాణి,గ్రంథి శ్రీనివాసు ,కాళ్లకురి లక్ష్మీ స్వరాజ్య భవాని ,నీలం దుర్గ, సి ఎం సి పీ సుజాత, టి ఈ అనంత లక్ష్మి, మునిసిపల్ డి ఈ శ్రీనివాస్, ఏ ఈ పవన్, టౌన్ ఎస్ ఐ హరి కోటి శాస్త్రి, మండపేట పట్టణ టిడిపి అధ్యక్షులు ఉంగరాల రాంబాబు,జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు కొన సత్యనారాయణ, జన సేన నాయకులు శెట్టి రవి కుమార్ టిడిపి నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బత్తులకు హోల్‌సేల్ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ సత్కారం



**రాజమహేంద్రవరం అక్టోబర్ 26 ప్రభాతవార్త**

ది రాజమండ్రి హోల్‌సేల్ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ 60 వసంతాల మహోత్సవ కార్యక్రమంలో భాగంగా నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టూరిజం మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణని వేద పండితులు పూర్ణ కుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణని సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలరామకృష్ణ మాట్లాడుతూ రాజమహేంద్రవరం అనగానే గుర్తొచ్చేది పుష్కరాలు అని అలాగే అంతటి పేరు మహాత్మా గాంధీ హోల్‌సేల్ మార్కె ట్‌కు ఉందని కొనియాడారు. ఈ మార్కెట్లో సుమారు 3000 మందికి ఉపాధి కల్పిస్తున్నటువంటి ఈ మార్కెట్ అసోసియేషన్ వారిని ప్రశంసించారు. ఎన్డీయే ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. ఎప్పుడు ఎలాంటి అవసరం ఉన్న ప్రభుత్వం తరపున గానీ వ్యక్తిగతంగా గానీ ఎప్పుడు అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధికారుల కోటిపల్లి రేవు పరిశీలన



**కె గంగవరం అక్టోబర్ 26(ప్రభాతవార్త):**

గత మూడు నెలల నుంచి కురుస్తున్న భారీ వర్షాలు,వరదలు కారణంగా గంగవరం మండలంలో ఉన్న కోటిపల్లి రేవు రాకపోకలు నిలుపువేశారు .దీంతో కోనసీమ నుండి కాకినాడ రేవు మార్గమున వెళ్లే ప్రయాణికులకు ఇబ్బంది ఏర్పడింది.టెండర్ నిలిచిపోయిన కారణంగా కనీసం నెలవారి ప్రతిపాదికపై కోటిపల్లి రేవు నిర్వాహన కొనసాగించాలని బిజెపి నాయకులు అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రస్తుత వాతావరణ దృష్ట్యా కోటిపల్లి రేవు పునః ప్రారంభించేందుకు సజావుగా ఉందో లేదో అని మండల అధికారి ఎండిఓ శ్రీనివాస్ కోటిపల్లి రేవు ప్రాంతాన్ని పరిశీలించారు. పప్పుల సాయిబాబు గోదావరి హెడ్ వర్క్స ఎఈ రెహమాన్, సూపర్వైజర్ కాంతారావు,పంచాయితీ కార్యదర్శి సుబ్బారావు,విఆర్వో రామకృష్ణ ఉన్నారు.

## ఫుట్ పాత్ ఆక్రమణలు తొలగింపు




**శంఖవరం, అక్టోబర్ 26, ప్రభాతవార్త**

జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న ఫుట్ పాత్ పై ఆక్రమణలను జాతీయ రహదారి నిర్వహణ అధికారులు తొలగించారు. శంకవరం మండలంలోని కత్తిపూడి లో సుమారు రెండు కిలోమీటర్ల మేర జాతీయ రహదారి సైడ్ రోడ్డును ఆనుకుని ఉన్న ఫుట్ పాత్ పై వ్యాపారస్తులు, బోర్డులను వ్యాపార సామాగ్రిని ఉంచడంతో రహదారిపై ట్రాఫిక్కు నిలిచిపోయి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాహనదారులు ఇబ్బందులను పరిగణలోకి తీసుకుని తేటగుంట జాతీయ రహదారి నిర్వహణ అధికారులు, టోల్ అధికారులు, అన్నవరం పోలీసులు శనివారం ఆక్రమణ తొలగించారు .ఈ సందర్భంగా హైవే టోల్ అధికారి వెంకటరమణ మాట్లాడుతూ జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న ప్రభుత్వ స్థలంపై బోర్డులు గాని, వ్యాపార సామాగ్రి గాని ఉంచరాదని, గతంలో పలుమార్లు తెలియపరచామని, ఎవరైనా ఆక్రమాలు తొలగించిన స్థానంలో వ్యాపార సామాగ్రి ఉంచితే కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. వాహనదారులకు ఇబ్బంది లేకుండా వ్యాపారస్తులంతా సహకరించాలని ఆయన కోరారు.

## రేపు విద్యుత్ సరఫరా లో అంతరాయం

**పెద్దాపురం' అక్టోబర్ 26: ప్రభాతవార్త:**

పెద్దాపురం రూరల్ ప్రాంత విద్యుత్ వినియోగదారులకు సోమవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏపీ ఈపీడీసీఎల్ ఈ ప్రభాకర్ రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు దివిలి సమీపంలో గల 3 33/11 కె .వి సబ్ స్టేషన్ లో మర్లవా ఫీడరలో చేపడుతున్న అభివృద్ధి పనులు కారణంగా ది. 28.10.2024 ఉదయం గం.8.00 నుంచి మద్యాహ్నం గం.02.00 వరకు 33/11 కె.వి. దివిలి సబ్ స్టేషన్ పరిధిలోని చదలాడ, ఉలిమేశ్వరం, కాండ్రకోట, గుడివాడ, సిరివాడ,మర్లవా మరియు తూర్పు పాకలు గ్రామాలలో విద్యుత్ నిలిపివేయ బడుతుందన్నారు. విద్యుత్ వినియోగదారులు అందరూ ది.28.10.2024 సహకరించ వలసినదిగా ఈ ఈ ప్రభాకర్, ఒక ప్రకటనలో తెలియచేసారు.

## ప్రతి ఒక్కరూ కళ్ళపై శ్రద్ధ వహించాలి

**ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన**

**డాక్టర్ రోహిణి**



**ప్రత్తిపాడు అక్టోబర్ 26 ప్రభాతవార్త:**

లంపకలోవ గ్రామంలో మాజీ సర్పంచ్ మాజీ సొసైటీ అధ్యక్షులు గంటా సత్యనారాయణ ఐదవ వర్ధంతి సందర్భంగా సత్యనారాయణ విగ్రహానికి గ్రామ పెద్దలు అభిమానులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో సుమారు 200 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. 30 మందిని కంటి ఆపరేషన్ చేయించడానికి కాకినాడ తీసుకు వెళ్లినట్లు శిబిరం నిర్వాహకులు గొంతిన సురేష్ అన్నారు. శిబిరంలో పాల్గొన్న డాక్టర్ రోహిణి మాట్లాడుతూ ప్రతి ఆరు నెలలకు ఒకసారి డయాబెటిక్, బిపి, ఉన్న పేషెంట్లు కళ్ళ పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. కళ్ళను అశ్రద్ధ చేయకుండా ఉంటే జీవితాంతం కంటి చూపుతో ఆనందంగా ఉండొచ్చు అన్నారు. నిర్వాహకులు సురేష్ మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఏడాది నిర్వహించే వైద్య శిబిరానికి సహకారాన్ని అందిస్తున్న కాకినాడ అంజు ఆసుపత్రి వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. మారుమూల గ్రామాల్లో ఉన్న ప్రజలకు ఇటువంటి శిబిరాలు ఏర్పాటు చేయడం సంతృప్తిగా ఉందన్నారు. శిబిరం కంటి పరీక్షలు అనంతరం అవసరమైన వారికి ఉచితంగా కళ్ళజోళ్ళు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు గంటా మహాలక్ష్మిరావు, గంటా నాగేశ్వరరావు, పంది బూరయ్య, గీసాల రాజబాబు , వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువతకు స్కిల్ కాలేజ్‌లో ఉద్యోగ ఉపాధి శిక్షణ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 26, ప్రభాతవార్త**

తూర్పు గోదావరి జిల్లా కలెక్టరేట్ భవన ప్రాంగణం నందు గల, రాజమహేంద్రవరం పార్లమెంటరీ నియోజక వర్గ "స్కిల్ కాలేజ్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ల సంయుక్త ఆధ్వర్యంలో "సీడాప్-డిడియూ- జికేవై" పథకం ద్వారా 18సం నుండి 35 సం. వయోపరిమితి గల గ్రామీణ యువతకు, వృత్తి శిక్షణల ద్వారా,ఉపాధి అవకాశాలను కల్పించేందుకై శిక్షణా తరగతులు నవంబర్ మొదటి వారంలో ప్రారంభం కానున్నాయని జిల్లా నైపుణ్యాభివృద్ధిసంస్థ జిల్లా-స్కిల్ కాలేజ్ కోఆర్డినేటర్ డాక్టర్ అల్లంరాజు శ్రీరామచంద్రమూర్తి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉచిత భోజన వసతి సదుపాయాలు,స్టడీ, సేఫ్టీ మెటీరియల్స్ ను అందిస్తూ , కన్స్ట్రక్షన్ రంగానికి చెందిన "సర్వేయర్ కోర్స్ కు శిక్షణ మరియు ఉపాధి కల్పన జరుగుతుందన్నారు. నిర్ణీత వేళలో బోధన,ఆన్ జాబ్ ట్రైనింగ్ వృత్యంతర శిక్షణలతో శిక్షణా కార్యక్రమం మూడు నెలలు పైగా ఉంటుందని, ఈ కోర్స్ లకు అనుబంధం గా ఇంగ్లీష్, ఐ.టి, సాఫ్ట్ స్కిల్స్ నూ బోధిస్తారని తెలిపారు. ఈ కోర్స్ లలో ప్రవేశానికి, "సర్వేయర్" కు: ఇంటర్మీడియట్ లేదా ఐ.టి.ఐ సివిల్,డిప్లొమా సివిల్ లేదా బి. టెక్ సివిల్ చేసిన వారు అర్హులన్నారు. సర్వేయర్ కోర్స్ లో ప్రవేశం కోరే వారు నమోదుకై.. నాక్ ఫాకల్టీ వి.బి.పి జయ లక్ష్మి ఫోన్ నెంబర్ 9666770760 ను సంప్రదించగలరని ఆయన ప్రకటనలో కోరారు.

## శ్రీ ప్రకాష్‌లో ఘనంగా దిశ కార్యక్రమం




**పెద్దాపురం, అక్టోబర్ 26 ప్రభాతవార్త:**

పట్టణంలో గల శ్రీ ప్రకాష్ సినర్జీ పాఠశాలలో శనివారం కామర్స్ మేనేజ్మెంట్ విద్యార్థులు దిశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైదరాబాద్ ఐఐఎం ప్రొఫెసర్ డాక్టర్ మణిరాజ్ మయార్, కాకినాడ చెందిన సరళ ఫుడ్స్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ హాని అగర్వాల్ పాల్గొని విద్యార్థులకు కామర్స్ అండ్ మేనేజ్మెంట్ రంగంలో నైపుణ్యాలను వివరించారు. సందర్భంగా మనిరాజ్ మయార్ మాట్లాడుతూ, ఆర్థిక వ్యవస్థలో వ్యాపారం అనేది గుడాత్మకమైన ప్రక్రియ అయితే సృజనాత్మకత అనేది ఒక పరికరం వంటిదని ఇది ఉత్పాదనలకు కొత్త కొత్త సగబులు అద్దుతూ వినియోగదారులను ఆకర్షిస్తూ ఉత్పాదన సామర్థ్యాన్ని పెంపొందించి తద్వారా ఆర్థిక అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు.

విద్యార్థులు కామర్స్ అండ్ మేనేజ్మెంట్ విద్యను అభ్యసించడంతో పాటు వ్యాపార రంగంలో మెలకువలను అలవర్చుకోవడం ద్వారా అభివృద్ధిలోకి రావాలన్నారు. సరళ ఫుడ్స్ డైరెక్టర్ హానీ అగర్వాల్ మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మస్థైర్యాన్ని పెంపొందించు కుని సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనేలా తయారు కావాలన్నారు. ద్రఢమైన సంకల్పం దీర్ఘ దృష్టి కలవారు వ్యాపార రంగంలో విశేషంగా రణించే అవకాశం ఉందన్నారు ఈ సందర్భంగా మేనేజ్మెంట్ కు సంబం ధించిన పలు అంశాలను విద్యార్థులకు వివరించారు కార్యక్రమంలో శ్రీ ప్రకాష్ సినర్జీ డైరెక్టర్ విజయ ప్రకాష్, ప్రిన్సిపాల్ మూర్తి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. వివిధ పోటీలలో విజేతైన విద్యార్థులకు బహుమతులు ప్రధాన చేశారు.

## క్యాట్ ఒలింపియాడ్‌లో విద్యార్థులు ప్రతిభ

**మండపేట అక్టోబర్ 26, ప్రభాతవార్త**

ఇటీవల రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన క్యాట్ ఒలింపియాడ్ పోటీ పరీక్షలో మండపేట మండలం తాపేశ్వరం శ్రీ చైతన్య స్కూల్ సి బ్యాచ్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. మొత్తం 145 మంది విద్యార్థులు రెండవ దశ పోటీ పరీక్షకు ఎంపికయ్యారని స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మి నారాయణ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ మ్యాథ్స్ లో 45,ఫిజిక్స్ లో 51, కెమిస్ట్రీ లో 49 మంది విద్యార్థులు రెండవ దశ పోటీ పరీక్షకు హాజరవుతారని పేర్కొన్నారు. డిసెంబర్ నెలలో 8 వ తేదీన రెండవ దశ పోటీకి హాజరవుతారని రీజినల్ ఇన్చార్జి నరేష్ తెలిపారు.తమ పాఠశాలలో ఇస్తున్న ఐఐటి శిక్షణ వలన తమ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ముందంజలో ఉంటున్నారని ఎగ్జిక్యూటివ్ ఏ జి మ్ సురేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో డీన్ రాఘవరెడ్డి, సి ఇన్చార్జి మల్లికార్జున్ పాల్గొన్నారు. ఎంపికైన విద్యార్థులను,శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను సహకరించిన తల్లి దండ్రుల కు అభినందనలు తెలిపారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

నెలలు నిండుతున్నాయి.. అయిన వాళ్లకు దూరంగా వేరే ప్రాంతంలో ఒంటరిగా ఉండాలి. కటి ప్రాంతంలో వంద రాడ్లతో కొట్టినట్టుగా నొప్పి. దీనికితోడు పూర్తిచేయాల్సిన కొత్త సబ్జెక్టులు. ఎందుకు శ్రమ.. విశ్రాంతి తీసుకోక చాలామంది ఈ సలహానే ఇచ్చారు. కానీ తడికమళ్ల అనూష మాత్రం పట్టుదలగా చదువు కొనసాగించింది. బ్యాంకర్‌గా ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచింది.

ఆ ప్రయాణాన్ని గూర్చి తెలుసుకుందాం..




# బ్యాంకర్‌గా ఎంతోమందికి స్ఫూర్తి..

పెద్ద చదువులెందుకు? ఇంటిని చూసుకోక ఉద్యోగాలెందుకు.. ఇలాంటి మాటలు చాలామంది అమ్మాయిల్లాగే నేనూ విన్నా. మాది పశ్చిమగోదావరి జిల్లాలోని లక్కవరం. ఊళ్లో ప్రాథమిక విద్య వరకే ఉంది. దీంతో ఆపై చదువులన్నీ పక్క ఊళ్లలోనే చదివా. నాననన గంగరాజు రైతు, అమ్మ భ్రమరాంబ. ఇంజినీరింగ్‌లో మా కాలేజీ తొలి లేడీచైర్‌పర్సన్ నేను.క్యాంపస్ ప్లేసమెంట్‌లో ఉద్యోగాన్ని తెచ్చుకున్నా. కానీ ఇంజినీరింగ్‌లో మా కాలేజీ తొలి లేడీచైర్‌పర్సన్ నేను. క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో ఉద్యోగాన్ని తెచ్చుకున్నా. కానీ ఇంజినీరింగ్ పూర్తవ్వగానే ఉద్యోగం మాన్పించి ఇంటికి తీసుకొచ్చేశారు. అయినవాళ్ల నుంచి పెళ్లి చేయమన్న ఒత్తిడి. కానీ నేను ఊరుకోలేదు. నాన్నని ఆరునెలలు బతిమాలితే ఉద్యోగానికి సరేనన్నారు. అలా మూడేళ్లు గడిచాయో లేదో మళ్లీ పెళ్లి ప్రస్తావన. నాకేమో పై చదువులు చదివి, ఉద్యోగం చేయాలని! పెళ్లి చూపుల్లో అదే చెబితే వద్దని కొందరంటే.. ఏడాది చేసి మానేయమన్నవారు ఇంకొందరు. అప్పుడు మావారు సాయి యశ్వంత్ సంబంధం వచినచంది. ఆయన అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్. తనతోపాటు అత్తమామలూ ప్రోత్సమించడంతో చదువుపై దృష్టిపెట్టా.

**స్కాలర్‌షిప్ వచ్చింది...** జీమ్యాట్‌లో 98% మార్కులు రావడంతో పూర్తి స్కాలర్‌షిప్‌తో అమెరికాలోని సౌత్ కరోలినా యూనివర్సిటీలో ఇంటర్నేషనల్ ఎంబిఎలో సీటొచ్చింది.కోర్సు కష్టమైనా.. ఛాలెంజ్‌గా తీసుకున్నా టాపర్‌గా నిలవడమే కాదు.. ఏడాదిలోపే కాలేజీలోనిగ్రాడ్యుయేట్ విమెన్ ఇన్ బిజినెస్ (జిడబ్ల్యూఐబి)కి ప్రెసిడెంట్‌నీ అయ్యా. మేనేజ్‌మెంట్ మహిళా విద్యార్థులకు అవకాశాలు కల్పించడం. నెట్‌వర్కింగ్, మెంటార్‌షిప్ వగైరా అంశాల్లో అనుభవజ్ఞుల ద్వారా సాయమందించడం ఈ సంస్థ ఉద్దేశం. ఆ కార్యక్రమాలను ప్రతివారం నిర్వహించడం నా బాధ్యత. అంతా సవ్యంగా సాగుతోందదనగా ప్రెగెన్సీ వచ్చింది. నెలలు గడుస్తున్నకొద్దీ కటి ప్రాంతంలో తీవ్రమైన నొప్పి. వంద రాడ్లతో కొట్టినట్లుండేది. ఇది చాలదన్నట్లు ఇంటర్నఇప్ వేరే ప్రాంతంలో చేయాల్సి వచ్చింది. మూణ్ణెల్లు ఒంటరిగా ఉండాలి. అద్దెకు తీసుకున్న గదేమో మూడో అంతస్థు. మెట్లు ఎక్కి దిగాలి.అయినా పట్టుదలగా పూర్తిచేసి బ్యాంక్ ఆఫ్ అమెరికాలో ఉద్యోగం సంపాదించుకున్నా.

నెలలు నిండుతోంటే మరో సవాలు.కోర్సులో చివరి సెమిస్టర్ పారిస్‌లో పూర్తిచేయాలి. నా పరిస్థితి చెప్పి ఇక్కడే పూర్తిచేసే అవకాశమివ్వమంటే.. 8 సబ్జెక్టులు చదవాలన్నారు. మామూలుగా చదవాల్సింది మూడే! పైగా కొత్త సబ్జెక్టులు.. భయమేసింది. అసలేఎక్కడ్నుంచో వచ్చిన అమ్మాయి ప్రెసిడెంట్ అయ్యిందన్న భావన తోటివిద్యార్థుల్లో ఉండేది. వాళ్లే, తెలిసివారు అంతా చదువు పక్కనపెట్టేయమ న్నావారే. అప్పుడు మావారు బిడ్డ ముఖ్యమే. దాంతోపాటే నీ కెరియర్ కూడా. కష్టమనుకుంటే ఏదీ చేయలేం. రెండూ సమన్వయం చేసుకోగలనని నీకు అనిపిస్తే ప్రయత్నించమన్నారు. దీనికితోడు బిడ్డకోసం భగవద్గీత చదివేదాన్ని. దానిలో ఫలితాన్ని ఆశించకు.. నీవంతు ప్రయత్నం చెయ్యి అన్నమాటా నన్ను ఆకర్షించింది. నాయకురాలి స్థానంలో ఉన్న నేను స్ఫూర్తిగా నిలవాలి కానీ భయపడకూడదు అనుకుంటూ బాబు పుట్టాక వాడిని చూసుకుంటూ నిద్రలేని రాత్రులు గడిపా అయినా చదువుకుని పరీక్షలు రాశా. 98% మార్కులు సాధించా నా కృషికి రాల్ఫ్ ఇ జాన్సన్ ఎక్స్ంప్లరీ లీడర్‌షిప్ అవార్డూ దక్కింది. ప్రస్తుతం అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్‌గా చేస్తున్నా. బాబు కిప్పుడు 8 నెలలు. తొలి రోజుల్లో అమ్మానాన్నలు చూసుకున్నారు. ఇప్పుడు అత్తమామలు బాబును చూసుకుంటూ నీకు నచ్చింది నువ్వు చేయ్యంటూ ప్రోత్సహిస్తున్నారు. కాస్త ప్రోత్సహమిస్తే ఏ ఆడపిల్లైనా ఏదైనా సాధించగలదు. అందుకు ఉదాహరణ నేనే. అమ్మాయిలూ మీరూ నాలా ప్రయత్నం ఆపవద్దు. అప్పుడే విజయం సాధిస్తారు.. మీకు నా సలహా ఇది. □

# ఆమె వారికి ఆరాధ్య దేవత !

పోలీసులకు.. శాంతిభద్రతలనుకాపాడే క్రమంలో కాస్త కటువుగానే వ్యవహరిస్తారనే పేరు. కానీ, నాగాలాండ్‌లోని ఫెక్ జిల్లా ఎస్పీ ప్రీత్‌పాల్‌రూటు మాత్రం సెపరేటు. మయన్మార్‌తో అంతర్జాతీయ సరిహద్దు పంచుకుంటోన్న ఈ ప్రాంతంలో ఓ పక్క చట్టాన్ని పకడబందీగా అమలు చేస్తునే మరోవైపు సామాజికాభ్యిద్ధి కార్యక్రమాలెన్నో చేపట్టారు. ఇప్పుడవే ఆమెకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపుని తెచ్చాయి. తాజాగా ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ చీఫ్స్ ఆఫ్ పోలీస్ (ఐఎసిపి) ఉత్తమ పోలీస్ అధికారిణిగా ఎంపికయ్యారు. ప్రీత్‌పాల్ కైర్‌ది హరియాణ. బిడిఎస్ చేశారు. వాళ్లమ్మ నీ చదువు, ఉద్యోగం నీకు మాత్రమే ఉపయోగపడితే అర్థం లేదు.సమాజానికీ సాయపడాలి అనేవారట. ఆ మాటలు తన మనసులో బలంగా నాటుకున్నాయి. వైద్యురాలిగా పోలీసులు నిర్వహించిన అనేక సమాజిక కార్యక్రమాల్లో భాగమయ్యారు. ఈ పని తనకి సంతృప్తితో పాటు స్ఫూర్తినీ ఇచ్చిందంటారు ప్రీత్‌పాల్. అందుకే మనసు తరవాత సివిల్ సర్వీసెస్‌పైకి మళ్లింది. దీనిద్వారా మరింత మందికి ప్రయోజనం కల్పించొచ్చని ఆమె నమ్మకం అనుకున్నట్లుగానే యూపిఎస్సీ పరీక్షలు రాసి 2016లో ఐపిఎస్‌గా ఎంపికయ్యాడు.


**సమర్థమైన అధికారిణిగా...** శిక్షణ పూర్తి చేసుకున్నాక నాగాలాండ్‌లో తుయెన్ సాంగ్‌లో మొదటి పోస్టింగ్ ఇచ్చారు. తరవాత నోక్లక్ జిల్లాలో ఎస్పీగా పనిచేశారు. ఆపై నాగాలాండ్‌లో కొత్తగా ఏర్పాటైన ఫెక్ జిల్లాకు తొలి ఎస్పీగా నియమితుల య్యారు. అది మయన్మార్‌తో సరిహద్దుని పంచుకుంటుంది. సున్నితమైన ఆ ప్రాంతంలో ఘర్షణలు నిత్యకృత్యం. ముఖ్యంగా సాయుధ వేర్పాటువాదుల ప్రాబల్యం, మాదక ద్రవ్యా వ్యాపారం అక్కడి ప్రజల జీవితాల్ని దుర్భరంగా మార్చేశాయి. దీనికి తోడు సరిహద్దు రక్షణ మరో అతిపెద్ద సవాల్. ఓ మహిళ.. అందులోనూ పిన్న వయస్కురాలు. ఇంతటి క్లిష్టతరమైన పరిస్థితుల్ని ప్రీత్‌పాల్ చక్కబెట్టగలరా? అని అంతా సందేహపడ్డారు. కానీ, ఆమె ఏ మాత్రం తడబడలేదు. నేరస్థులతో కఠినంగా వ్యవహరిస్తూనే మరో పక్క విద్యార్థి సంఘాలు, పౌర సమాజం.. ఇలా వివిధ వర్గాల వారితో కలిసి పనిచేయడం ప్రారంభించారు.

**నిరసన అందుకే......** పోలీసులంటే చట్టాన్ని, ప్రజల భద్రతను కాపాడటం మాత్రమే కాదు..వారిలో నైతిక విలువలను పెంపొందించాలి అనుకున్నారు. ఘర్షణలు తగ్గుముఖం పట్టాలంటే ముందు సామాజిక పరివర్తన రావాలి. వారికి సరైన ఉపాధి మార్గాలు కనిపించాలి అని భావించారు. పిల్లలు బడిబాట పట్టేలా చేశారు. విద్యార్థులకు ఉచిత కోచింగ్ తరగతులు, కెరియర్ గైడెన్స్, ఏర్పాటు చేశారు. తీవ్రవాదాన్ని అణచి వేయడానికి 'నాట్ గన్స్.. బట్ మెషీన్స్' పేరుతో స్థానికులను సిద్ధం చేశారు. ప్రతిభగల యువతకు స్కిల్ ట్రెయినింగ్ అందించారు. సోలార్ డ్రయ్యర్‌లు, ఎలక్ట్రిక్ సైకిళ్లు, స్వయం ఉపాధి యంత్రాలను స్కిల్ ట్రెయినింగ్ అందించారు. సోలార్ డ్రయ్యర్‌లు, ఎలక్ట్రిక్ సైకిళ్లు, తక్కువ ధరకే ఇప్పించారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులను నేర్పించారు. మహిళలకు నెలసరి పరిశుభ్రత, ఆర్థిక నిర్వహణ, నాయకత్వ లక్షణాలు నేర్చుకోవలసిన అవసరాన్ని తెలియజేశారు. మాదకద్రవ్యాలకు బానిసలైనవారికి పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశారు. చర్చలతో ఘర్షణ వాతావరణాన్నీ, ఉద్రిక్త పరిస్థితతుల్నీ తగ్గించారు. మరో పక్క సరిహద్దు గ్రామాల్లో గ్రడ్స్ రవాణాపై కన్నెర్ర జేశారు. అంతర్జాతీయ ముఠాల ఆటకట్టించేందుకు కొన్నిసార్లు మారు వేషాల్లోనూ వెళ్లేవారు. ఇవన్నీ క్రమంగా అక్కడ ప్రజల జీవితాల్లో మార్పు తెచ్చాయి. అందుకే, ఆమె ఎక్కడి నుంచి బదిలీ అయినా



స్థానికులు రోడ్లెక్కి నిరసనలు చేశారు. నాగా గిరిజనుల్లోని ఖియామ్ని యుంగన్' అనే గిరిజన తెగ.. ప్రీత్‌పాల్‌కి 'థేంపావో లామ్' అని తమ ఆరాధ్య దేవత పేరు పెట్టుకుంది. ఇదే జీవితంలో తనకు దక్కిన అరుదైన గౌరవంగా చెబుతారు ప్రీత్. అలానే, తాజా అవార్డుతో పాటు గతంలో.. ఇంటర్నేషనల్ ఇన్‌స్పిరేషన్ విమెన్- 2023, స్కోచ్ గోల్డ్-2023తో పాటు వరల్డ్ విమెన్ లీడర్‌షిప్ కాంగ్రెస్ 'గ్లోబల్ విమెన్ లీడర్-2024'లూ ఈ ఐపిఎస్‌ని వరించాయి. □

# కురులకు లవంగ స్నానం..



పట్టుకుచ్చులాంటి కురులంటే మనసు పారేసుకోనివారుండరు. ఒత్తైన జుట్టుతో ముఖం మరింత అందంగానూ మారుతుంది. అయితే వాతావరణ మార్పులు, కాలుష్య ప్రభావంతో శిరోజాలు పొడిబారి జీవాన్ని కోల్పోతుంటాయి. ఇలాకాకుండా ఉండాలంటే లవంగ స్నానాన్ని మించిన ఔషధం లేదంటున్నారు నిపుణులు

రెండు కప్పుల నీళ్లలో రెండు టేబుల్‌స్పూన్ల లవంగాలు వేసి అయిదారు నిమిషాలపాటు మరగనిచ్చి చల్లార్చాలి. దీన్ని ఒక రాత్రంతా ఉంచి, ఆ తర్వాత వడకట్టి పొడిసీసాలో నింపి మూత బిగించి చల్లని ప్రదేశంలో భద్రపరచాలి. తలస్నానం చేసిన వెంటనే ఈ నీటిని తలకు రాయాలి. కుదుళ్లకంతా పట్టించి మాడుపై మృదువుగా పది నిమిషాలపాటు మర్దనా చేసి మరో అయిదునిమిషాలు ఆరనివ్వాలి. ఆ తర్వాత మంచినీళ్లతో జుట్టును కడిగేస్తే సరి.

**ప్రయోజనాలెన్నో...** వంట రుచిని పెంచే లవంగాల్లో కురులకు రక్తాన్ని సరఫరాచేసే గ్రంథులను ఉత్తేజపరిచే లక్షణాలూ ఉన్నాయి. ఇన్ఫెక్షన్లను నిరోధించి ఇవి కుదుళ్లను మాడును ఆరోగ్యగా ఉంచుతాయి. చైనాలో పురాతన ఔషధంగానూ, మన దేశంలో ఆయుర్వేదవైద్యంలోనూ వినియోగించే ఈ లవంగాల్లో యాంటీ ఆక్సిడెంట్లూ పుష్కలంగా ఉంటాయి. యాంటీమైక్రోబియల్, యాంటీ ఫంగల్ లక్షణాల తో మాడుపై ఇన్‌ఫ్లమేషన్‌నూ ఇవి తగ్గించ గలవు.దీంతో శిరోజాలు రాలడం, చుండ్రు, దురదవంటి సమస్యలు దూరమవుతాయి. యుక్తవయసులోనే జుట్టు నెరవడాన్ని ఈ లవంగ స్నానం నియంత్రిస్తుంది. వారానికి రెండు సార్లు చేసే ఈ స్నానంతో మృదుమైన శిరోజాలను సొంతం చేసుకోవచ్చు. □

# పండ్లను వండేద్దాం..

పండ్లు ఆరోగ్యానికి మంచివో మనందరికీ తెలిసిందే. ఆయా సీజన్లలో దొరికే తాజా పండ్లను అలాగే తింటిం. లేదా సలాడ్, కస్టర్‌నడ రూపంలనట ఆరగిస్తాం. ఆ సంగతలా ఉంచితే..కాయగూరలతో చేసినట్లు పండ్లతోనూ కూరలు చేయొచ్చు. ఎప్పుడూ సొర, బీర, దోస..ల ఆంటివేనా అనిపిస్తే.. ఈ వైరైటీ వంటలు చేసి చూడండి.

## గ్రీన్ యాపిల్ కర్రీ..

**కావలసినవి :** గ్రీన్ యాపిల్-4, ఉల్లి తరుగు-అర కప్పు, నూనె-టేబుల్ స్పూన్, ఆవాలు, జీలకర్ర-అరచెంచా చొప్పున, కరివేపాకు-2 రెబ్బలు, వెల్లుల్లి తరుగు-రెండు చెంచాలు, పచ్చిమిర్చి-3, జీడిపప్పు పలుకులు-పావు కప్పు, ఉప్పు-తగినంత, కారం-చెంచా, కొబ్బరి పాలు-కప్పు, బ్రౌన్ షుగర్-చెంచా, కొత్తిమీర తరుగు-చారెడు.



**తయారీ :** కడియిలో నూనె కాగనిచ్చి ఆవాలు, జీలకర్ర కరివేపాకు, వెల్లుల్లి తరుగు, పచ్చిమర్చి ముక్కలు వేయాలి. అవి కాస్త వేగాక..జీడిపప్పు పలుకులు,ఉల్లి తరుగు వేసి వేయించాలి. రెండు నిమిషాల తర్వాత కారం, ఉప్పు, గ్రీన్ యాపిల్ ముక్కలు వేయాలి. బాగా కలియ తిప్పి కొన్ని నీళ్లు పోసి ముక్కలను మెత్తబడనివ్వాలి. అందులో కొబ్బరి పాలు, బ్రౌన్ షుగర్ వేసి ఇంకో రెండు నిమిషాలు ఉడికించి,కొత్తిమీర తరుగు వేసి దించేయాలి. ఇది అన్నం, చపాతీలు.. ఎందులోకైనా సూపర్‌గా ఉంటుంది.

## మిక్స్‌డ్ ఫ్రూట్ కుర్మా ..

**కావలసినవి :** ఈ కాలంలో దొరికే యాపిల్ తదితర పండ్ల ముక్కలు-రెండు కప్పులు, టొమాటో గుజ్జు-కప్పు, జీడిపప్పు-పావు కప్పు, గుమ్మడి గింజలు-2 చెంచాలు, కొబ్బరి తురుము-2 టేబుల్ స్పూన్లు, దానిమ్మ గింజలు-చెంచా, జీలకర్ర-చెంచా, దాల్చిన చెక్క-అంగుళం ముక్క-యకాలకులు-4, బిర్యానీ ఆకులు-2, అల్లం ముద్ద-చెంచా, పసుపు-పావు చెంచా,కారం-2 చెంచాలు, నూనె, ఉప్పు-తగినంత, మెంతి ఆకుల పొడి, మిరియాల పొడి, గరం మసాలా-చెంచా చొప్పున, ధనియాల పొడి-2 చెంచాలు, పుదీనా పొడి-2 చెంచాలు, పెరుగు-అర కప్పు, నెయ్యి-2 టేబుల్ స్పూన్లు, కుంకుమ పువ్వు - చెటికెడు.



**తయారీ :** జీడిపప్పు, గుమ్మడి గింజలను అర గంట వేడినీళ్లలో నానబెట్టి గ్రైండ్ చేయాలి. కడియిలో నూనె కాగిన తర్వాత జీలకర్ర, దాల్చిన చెక్క, యాలకులు, బిర్యానీ ఆకులు, అల్లం ముద్ద, టొమాటో గుజ్జు, జీడిపప్పు పేస్టు,కారం, ఉప్పు, పసుపు, మిరియాల పొడి, ధనియాల పొడి, పుదీనా పొడి వేసి కలియతిపానపలి.సన్న సెగ మీద ఐదు నిమిషదాలుంచి పెరుగు, మెంతి ఆకులు పొడి, గరం మసాలా వేయాలి. అడుగు భాగం మందంగా ఉననన పాత్రలో నెయ్యి వేసి డ్రైఫ్రూట్స్ పలుకులు, మఖానా, కిస్‌మిస్, ఫైనాపిల్,యాపిల్ ముక్కలు వేసి వేయించాలి.న గ్రేవీ ఉన్న కడియిలో ఈ వేయించిన పండ్ల మిశ్రమం వేసి కలియ తిప్పి మూత పెట్టాలి. నాలుగు నిమిషాల్లో కుర్మా ఉడికిపోతుంది. అందులో కొబ్బరి తురుము, దానిమ్మ గింజలు,కుంకుమ పువ్వు, కొత్తిమీర తరుగు వేసి నిమిషం తర్వాత దించేయాలి. ఈ మిక్స్‌డ్ ఫ్రూట్ కుర్మా హోటలో స్టైల్లో చాలా బాగుంటుంది

## స్పైసీ కివీ కర్రీ...

**కావలసినవి :** కివీ పండ్లు-4, క్యాప్సికెం, టొమాటో ముక్కలు,ఉల్లి తరుగు-పావు కప్పు చొప్పున, పచ్చిమర్చి-5, కొబ్బరి పాలు-కప్పు, నూనె-2 టేబుల్ స్పూనునటల, గరం మసాలా-చెంచా, మిరియాల పొడి-చెంచా, జీలకర్ర-అర చెంచా, యాలకులు-3, దాల్చిన చెక్క-అంగుళం ముక్క లవంగాలు-4, జీడిపప్పుల పొడి-2 చెంచాలు, బియ్యప్పిండి-చెంచా, కరివేపాకు-రెండు రెబ్బలు,కారం, పసుపు,ఉప్పు-తగినంత, అల్లం-వెల్లుల్లి పేస్టు-చెంచా, కొత్తిమీర తరుగు-చారెడు.



**తయారీ :** కివీ పండ్లను కడిగి ముక్కలు కోసుకోవాలి. కడాయిలో నూనె కాగిన తర్వాత జీలకర్ర, యాలకులు, దాల్చిన చెక్క లవంగాలు వేయాలి. అవి కాస్త వేగాక.. ఉల్లి తరుగు, అద ఇవేగాక, టొమాటో, క్యాప్సికం, మర్చి ముక్కలు, అల్లం-వెల్లుల్లి పేస్టు జతచేయాలి. నాలుగు నిమితషాల తర్వాత కొన్ని నీళ్లు, పసుపు, ఉప్పు, గరం మసాలా, కారం, మిరియాల పొడి, జీడిపప్పుల పొడి, బియ్యపినపండి వేసికలియతిప్పాలి. అందులో కొబ్బరి పాలు, కివీ ముక్కలు వేసి..దగనగరపడిన తర్వాత దించి,కొత్తిమీర తరుగు వేయాలి. అంతే.. రంగూ రుచీ అద్భుతంగా ఉండే స్పైసీ కివీ కర్రీ రెడీ. ఇది అన్నం రోటీ..ఎందులోకైనా బాగుంటుంది.

## జామకాయ కూర...

**కావలసినవి :** దోర జామకాయలు-4, నూనె-2 టేబుల్ స్పూన్లు,ఉల్లి తరుగు-కప్పు, పచ్చిమర్చి-4, టొమాటో గుజ్జు-కప్పున్నర, నువ్వులు పొడి-ముప్పావుకప్పు,గరం మసాలా-చెంచా,అల్లం వెల్లుల్లి పేస్టు-చెంచా,కొత్తిమీర తరుగు-చారెడు, పసుపు-పావు చెంచా, కారం-చెంచా,ఉప్పు-తీగినంత, కరివేపాకు-రెండు రెబ్బలు, తాలింపు దినుసులు.



**తయారీ :** జామకాయలు కోసి మధ్యలో విత్తనాలున్న భాగాన్ని తీసేసి ముక్కలుగా కోసుకోవాలి. కడాయిలో నూనె కాగనిచ్చి తాలింపు దినుసులు వేయాలి. ఆవాలు చిటపటలాడాక..కరివేపాకు ఉల్లి తరుగు, పచ్చిమర్చి ముక్కలు, అల్లం వెల్లుల్లి పేస్టు వేయాలి. అవి దోరగా వేగాక.. టొమాటో గుజ్జు, కారం, పసుపు, ఉప్పు వేయాలి. అదికూడా వేగిన తర్వాత..నువ్వుల పొడి, గరం మసాలా వేసికలియ తిప్పి.. కొన్ని నీళ్లు పోసి మగ్గనివ్వాలి. దగ్గరగా అయ్యాక..కొత్తిమీర తరుగు వేసి దించేయాలి. అంతే నోరూరించే జామకాయ కూర సిద్ధం. తిని ఆనందించడమే తరువాయి.

## సీమచింత పప్పు కూర..


**కావలసినవి :** సీమచింత (గుబ్బ)కాయలు-పావు కిలో,ఉల్లి తరుగు-కప్పు,పచ్చిమర్చి-మూడు టొమాటో గుజ్జు-కప్పు, నూనె-నాలుగు చంచాలు, ధనియాలు, గసగసాలు నువ్వులు-రెండు చెంచాలు చొప్పున, జీలకర్ర-చెంచా, జీడిపప్పు-అర కప్పు, లవంగాలు-ఆరు, దాల్చిన చెక్కపొడి, యాలకుల పొడి-పావు చెంచా చొప్పున, కొబ్బరి కోరు-అరకప్పు, బిర్యానీ ఆకులు-రెండు షాజీరా-చెంచా, పసుపు-పావు చెంచా, ఉప్పు-తగినంత, అల్లం, వెల్లుల్లి ముద్ద-రెండు చెంచాలు, కారం-చెంచా, కొత్తిమీర తరుగు.



**తయారీ :** ముందుగా సీమచింత కాయలనుకడిగి, గింజలు తీసేసి, పప్పులను పక్కనుంచుకోవాలి.కడాయిలో ధనియాలను కాస్త వేగనిచ్చి.. జీలకర్ర, గసగసాలు, నువ్వులు వేసి వేయించాలి. వీటికి జీడిపప్పు జతచేసి గ్రైండ్ చేయాలి. కడాయిలో నూనె కాగనిచ్చి.. దాల్చిన చెక్క బిర్యానీ ఆకులు లవంగాలు, షాజీరా, ఉల్లి తరుగు, పచ్చిమర్చి ముక్కలు వేయాలి. అవి దోరగా వేగిన తర్వాత టొమాటో గుజ్జు, పసుపు, ఉప్పు రెండు చెంచాల అల్లం, వెల్లుల్లి ముద్ద వేసి మగ్గనివ్వాలి. అందులో సీమచింత పప్పులు, ధనియాలు, జీడిపప్పుల పొడి, కారం, ఉప్పు, యాలకులపొడి వేసి కలియ తిప్పి, సన్న సెగ మీద ఐదు నిమిషాలు ఉడకనిచ్చి.కొబ్బరి కోరు, కొత్తిమీర చల్లి దించేయాలి.,అంతే ఘుమఘుమలాడే సీమచింత పప్పు కూర రెడీ. □

# దేవుడి కృప గొప్పది

'ఆయన కోపము నిమిషమాత్రముండును ఆయన దయ ఆయుష్కాలమంతయు నిలుచును, సాయంకాలమున ఏడ్పు వచ్చి, రాత్రి యుండినను ఉదయమున సంతోషము కలుగును' (కీర్తన 30:5). నిజమే మనం జీవిస్తున్నాం అంటే అది మన నీతికాదు, భక్తి కాదు, దేవుడి కృపను బట్టే కదా!. మనం ఇతరుల పట్ల ఏదైనా తప్పు చేస్తే, ఆ తప్పును తెలుసుకుని, క్షమాపణలు అడుగుతాం. వారు ఆ క్షణంలో మనల్ని క్షమించినట్లుగా చెబుతారు. కానీ మనసులో మాత్రం మనల్ని మనస్ఫూర్తిగా క్షమించలేరు. మనం చేసిన తప్పును మర్చిపోరు. సంవత్సరాలు గడుస్తున్నా కూడా అలాగే మనసులో పెట్టుకుంటారు. మన తప్పిదాల గురించి, పొరపాట్ల గురించి తెలిసినవారందరికీ చెబుతారు. కానీ వారు తప్పు చేస్తే మాత్రం దేవుడు క్షణాల్లో వారిని క్షమించాలని కోరుకుంటారు. అదే వారి ప్రార్థన కూడా. 'మీరు ఇతరుల పాపాలను క్షమిస్తే, పరలోకమందున్న మీ తండ్రి కూడా మీ అపరాధాలను క్షమిస్తాడు' అని దేవుడి వాక్యం సెలవిస్తున్నది. దేవుడి కోపం నిమిషమాత్రమే ఉంటుంది. కానీ మనల్ని అంతం చేసేందుకు దేవుడికి ఒక నిమిషం అవసరం లేదు, ఒక సెకండు లేదా క్షణకాలం చాలు. అయినా దేవుడు కోపించేందుకు నిదానించే దేవుడుగాను, కరుణించేందుకు సంతోషించే తండ్రిగా ఉన్నాడు. అందుకే ఆయన దయ, కృప మన జీవితమంతా ఉంటుంది. అలాగని మనం పాపంలో, దేవుడికి ఇష్టం లేని జీవితాన్ని కొనసాగిస్తుంటే మాత్రం మనపై దయ కాదుకదా, మనల్ని శిక్షిస్తాడు. ఆ శిక్షకు కూడా మనం లొంగకపోతే, చివరికి మనల్ని వదిలేస్తాడు. అప్పుడు మన జీవితం మరింత దుర్భరంగా మారిపోతుంది. కాబట్టి దేవుడి దయలో మనం జీవిస్తూ ఉండాలంటే ఆయనకు ఇష్టమైనవిధంగా జీవిద్దాం.



దేవుడు అట్టి కృపను మనకు అనుగ్రహించునుగాక..

-పి.వాణిపుష్ప

అంతర్వాణి

## చెలి చిట్కా

★ ఫ్రిజ్‌లో ఆహార పదార్థాలను కూరగాయలను ఏ మాత్రం ఖాళీలేకుండా ఇరికించి పెట్టరాదు. ఫ్రిజ్‌లోపలగాలి ప్రవేశం చేలా కొంతఖాళీవుండేలా చూడాలి.

★. సువాసన వస్తువులను పూలనుఫ్రిజ్‌లో పెట్టేటప్పుడు వాటివాసన బయటకు రాకుండా జాగ్రత్తగా వేసి కవర్‌లోపెట్టాలి.

★. కూరగాయలను కడిగినతర్వాత పూర్తిగా తడి ఆరిపోయిన తర్వాతనే వాటిని ఫ్రిజ్‌లో పెట్టాలి. □

తెర

# 'ఓ అందాల రాక్షసి' రిలీజ్‌కు రెడీ

దర్శకుడిగా, హీరోగా, సంగీత దర్శకుడిగా, కథకుడిగా షెరాజ్ మెహదీ ఇటు తెలుగు, అటు తమిళ ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటూ వస్తున్నారు. షెరాజ్ మెహదీ ప్రస్తుతం తెలుగు ఆడియెన్స్ ముందుకు 'ఓ అందాల రాక్షసి' అనే చిత్రంతో హీరోగా, దర్శకుడిగా మరోసారి రాబోతున్నారు. ఈ చిత్రంలో షెరాజ్ మెహదీ హీరోగా విహాని హెగ్డే, కృతివర్మలు హీరోయిన్లుగా నటించారు. స్కై ఈజ్ ది లిమిట్ బ్యానర్ మీద సురీందర్ కౌర్ నిర్మాతగా తేజిందర్ కౌర్ సహనిర్మాతగా షేర్ సమర్పణలో 'ఓ అందాల రాక్షసి' చిత్రం రాబోతోంది. ఇంతవరకు షెరాజ్ మెహదీ హీరోగా, విలన్‌గా, దర్శకుడిగా, సంగీత దర్శకుడిగా తన సత్తాను చాటుకున్నారు. ప్రస్తుతం ఓ అందమైన ప్రేమకథా చిత్రంతో షెరాజ్ అందరినీ



ఆకట్టుకునే ప్రయత్నం చేస్నున్నారు. ఇక ఈ మూవీ షూటింగ్ అంతా పూర్తయింది. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. త్వరలోనే ఈచిత్రం విడుదలకు సిద్ధమవుతోంది. ఈసందర్భంగా ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 'డైరెక్టర్, హీరో, మ్యూజిక్ డైరెక్టర్ షెరాజ్ మెహదీ మాట్లాడుతూ' అందరికీ నమస్కారం. 'ఓ అందాల రాక్షసి' సినిమాకు భాష్యశ్రీ గారు కథ, మాటలు, పాటలు రాశారు. అలాగే స్క్రీన్‌ప్లేలో కూడా సపోర్ట్ చేశారు. ఆయన సహకారం వల్లే ఈసినిమా ఇంత బాగా చేయగలిగాం. భాష్యశ్రీకి థ్యాంక్స్ చెబుతున్నా. 'ఓ అందాల రాక్షసి' సినిమా గ్లామర్ బేస్డ్ మూవీ కాదు. మంచి కంటెంట్ ఉన్న సినిమా. ఒకరకంగా ఇది వుమెన్ ఓరియెంటెడ్ మూవీ అనుకోవచ్చు. మహిళల గురించిన అంశాలు ఉంటాయి. అమాయక మహిళలు కొందరి చేతిలో ఎలా మోసపోతున్నారు అనేది సినిమాలో చూపిస్తున్నాం. అలాగే మోసం చేసేవారికి శిక్ష కూడా ఉంటుందని చెబుతున్నాం. సుమన్, తమ్మారెడ్డి భరద్వాజ ఇంపార్టెంట్ రోల్స్‌లో నటించారు. 'రైటర్ భాష్యశ్రీ మాట్లాడుతూ' అందరికీ నమస్కారం. 'ఓ అందాల రాక్షసి' సినిమాకు నేను కథ, మాటలు, పాటలు రాశాను. మా డైరెక్టర్, హీరో షెరాజ్ మెహదీకి థ్యాంక్స్ చెబుతున్నా. ఆయన ఒక వెర్సటైల్ పర్సన్. డైరెక్షన్, మ్యూజిక్ డైరెక్షన్ చేస్తూ హీరోగానూ నటించారు. ఆయన వల్లే ఈ సినిమా ఇంత బాగా వచ్చింది. కంటెంట్ ఓరియెంటెడ్ మూవీ ఇది. గ్లామర్‌కు ప్రాధాన్యత ఇవ్వకుండా స్ట్రాంగ్ స్క్రిప్ట్ మీద వెళ్లాం. త్వరలోనే మీ ముందుకు మా 'ఓ అందాల రాక్షసి' సినిమాను తీసుకొస్తున్నాం. మీ అందరికీ తప్పకుండా మూవీ నచ్చుతుంది అన్నారు. 'హీరోయిన్ విహాన్షి హెగ్డే మాట్లాడుతూ' హాయ్.. నాకు తెలుగు బాగా రాదు. డైరెక్టర్ షెరాజ్ గారు 'ఓ అందాల రాక్షసి' కథ చెప్పినప్పుడు ఎంతో ఇంప్రెస్ అయ్యాను. ముఖ్యంగా నా క్యారెక్టర్‌లో ఎన్నో షేడ్స్ ఉంటాయి. ఇలాంటి క్యారెక్టర్‌లో అవకాశం ఇచ్చినందుకు షెరాజ్‌కి థ్యాంక్స్ చెబుతున్నా. కథలో కమర్షియల్ అంశాలతో పాటు మెసేజ్ కూడా ఉంది. తెలుగు ప్రేక్షకులు 'ఓ అందాల రాక్షసి' సినిమాను ఆదరిస్తారని కోరుకుంటున్నా. మీ అందరికీ నచ్చేలా సినిమా ఉంటుంది అన్నారు. 'హీరోయిన్ నేహా దేశ్ పాండే మాట్లాడుతూ' 'ఓ అందాల రాక్షసి' సినిమాలో నటించే అవకాశం రావటం హ్యాపీగా ఉంది అన్నారు.

# సక్సెస్ మీట్‌లో 'పొట్టేల్' టీం

యువచంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల లీడ్‌రోల్స్‌లో సాహిత్ మోత్ఖూరి డైరెక్ట్ చేసిన రెవల్యూషనరీ బ్లాక్ బస్టర్ 'పొట్టేల్'. ఈ చిత్రంలో అజయ్ పవర్‌ఫుల్ రోల్‌లో అదరగొట్టారు. నిసా ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై నిశాంత్ రెడ్డి కుడితి, ప్రజ్ఞ సన్నిధి క్రియేషన్స్‌పై సురేష్ కుమార్ సడిగే ఈ చిత్రాన్ని నిర్మించారు. అక్టోబర్ 25న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదలైన ఈ మూవీ అన్నివర్గాల ప్రేక్షకుల్ని ఆకట్టుకొని, విమర్శకులు ప్రశంసలు అందుకొని ఘన విజయాన్ని సాధించి సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా టీం సక్సెస్ మీట్‌ని నిర్వహించింది. డైరెక్టర్ సాహిత్ మోత్ఖూరి మాట్లాడుతూ, సినిమాకి 80 శాతం రివ్యూలు పాజిటివ్‌గా వచ్చాయి. ఈ మధ్యకాలంలో ఇంత పాజిటివ్ ఏ సినిమా రాలేదు. అందరూ హానెస్ట్ సినిమా అని చెబుతున్నారు. యువ, అనన్య, అజయ్, నోయల్ అందరి పెర్ఫార్మెన్స్‌లకు చాలా మంచి రెస్పాన్స్ వస్తోంది. ప్రతి థియేటర్‌లో సినిమాకి స్టాండింగ్ ఒవేషన్ వస్తోంది. ఇంత గొప్పగా రెస్పాన్స్ ఇచ్చినందుకు ఆడియన్స్‌కి థాంక్‌యూ. ఈ సినిమాలో పనిచేసిన అందరికీ థాంక్. ఈ సినిమా చేసినందుకు చాలా ఫీలౌతున్నాను. అందరూ థియేటర్స్‌లో చూడాలని కోరుకుంటున్నాను. హీరో యువచంద్ర కృష్ణ మాట్లాడుతూ, ఈ సినిమా చూసిన అందరూ కొత్త యాక్టర్‌లా కాకుండా అనుభవం వున్న నటుడిగా నటించానని చెప్పారు. ఇది చాలా పెద్ద కాంప్లిమెంట్.



ఇంత మెమరబుల్ క్యారెక్టర్ ఇచ్చిన సాహిత్‌కి థాంక్‌యూ. నిర్మాతలు చాలా ఫ్యాషన్‌తో ఈ సినిమా చేశారు. సినిమాలో పనిచేసిన అందరికీ థాంక్. చాలా ఫ్యాషన్ ఉన్న సినిమా ఇది. అజయ్ అన్న విక్టరీని ఆడియన్‌గా సెలబ్రేట్ చేసుకుంటున్నాను. ఆనన్యని అందరూ బుజ్జమ్మ అని పిలుస్తున్నారు. నోయల్ చాలా డెప్త్ ఉన్న క్యారెక్టర్ చేశాడు. ఆడియెన్స్ సపోర్ట్ ఇంకా కావాలి. తప్పకుండా అందరూ థియేటర్స్‌లో చూడండ్షి అన్నారు. హీరోయిన్ అనన్య మాట్లాడుతూ, ఈ సినిమాకి ప్రేక్షకులనుంచి వస్తున్న రెస్పాన్స్ అద్భుతం. మేము ఊహించిన దానికంటే చాలా గొప్ప రెస్పాన్స్ వస్తుంది. ప్రీమియర్స్, ఫస్ట్ డేకి ఆడియన్స్ వచ్చి ఇంత సపోర్ట్ ఇవ్వడం చాలా ఆనందంగా వుంది థాంక్యూ సోమచ్ ఆడియన్స్. థియేటర్స్ 100% ఫీల్ అయ్యాయి. నా రోల్ గురించి చాలా మంది ప్రత్యేకంగా మాట్లాడుకుంటున్నారు ఆడియన్స్ నన్నుబుజ్జమ్మ అని పిలుస్తుంటే చాలా ఆనందంగా వుంది. అందరికీ థాంక్‌యూ సోమచ్. మాతృదేవోభవ సినిమాకి ఎలా కనెక్ట్‌అయ్యారో అలాగే కనెక్ట్ అవుతారు. ఈ సినిమాని థియేటర్‌లో ఎక్స్‌పీరియన్స్ చేయాలని అన్నారు. యాక్టర్ నోయల్ మాట్లాడూత, నా ఫ్రెండ్స్ అందరితో కలిసి ఈ సినిమా చూశాను. అందరూ చాలా మంచి సినిమా చేసావ్ ఈ సినిమాలో నువ్వు పార్ట్ అవడం చాలా ప్రౌడ్‌గా ఉంది అనిచెప్పారు. నాకు చాలా ఆనందంగా వుంది. ఈ సినిమాలో అవకాశం ఇచ్చిన సాహిత్‌కి థాంక్యూ. చాలా ఫ్యాషన్‌తో సినిమా చేశారు. అనన్య ఈ సినిమాతో స్టార్‌లెవల్‌కి వెళ్లి పోవాలి. తన క్యారెక్టర్‌కి చాలా మంచి కాంప్లిమెంట్స్ వస్తున్నాయి. ఇంత మంచి సినిమాలో పార్ట్ కావడం ఆనందంగా వుందన్నారు. ప్రొడ్యూసర్స్ సురేష్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఒక మంచి సినిమా తీశామన్నారు.

# చీరలో పూజా హెగ్డే దివాళి గ్లామర్

టాలీవుడ్ హీరోయిన్ పూజా హెగ్డే ప్రతిసారి తన స్టైల్, గ్లామర్‌తో అభిమానులను ఆకట్టుకుంటూ ఉంటుంది. రీసెంట్‌గా తన ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌లో పూజా హెగ్డే పలు ఫోటోలను షేర్ చేయగా, అవి ప్రస్తుత సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. 'దివాలి సెషన్ ముందుగానే స్టార్ట్ అయింది ఈ యేడాది' అంటూ ఫోటోలకు క్యాప్షన్ జోడిస్తూ పూజా తన ఫ్యాన్స్‌కు ఫెస్టివ్ మూడ్‌ను ముందుగానే తెచ్చింది. అందులో ఉన్న ట్రెడిషనల్ లుక్, ఆమె ధరించిన చీర, ఆభరణాలు అన్నీ కూడా మెరిసిపోతున్నాయి. ఆ ఫోటోలలో పూజా హెగ్డే ఎలిగెంట్ క్రీమ్ కలర్ చీరలో, ఎంబ్రాయిడరీ బ్లౌజ్, మెరిసే జ్యుయెల్లరీ ధరించి, చాలా గ్లామరస్‌గా కనిపిస్తుంది. సింపుల్ అయినా, ట్రెడిషనల్ లుక్‌లో మెరిసిపోతూ పూజా తన గ్లామర్‌తో మళ్లీ అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ ఫోటోలు విడుదైన తర్వాత నెట్టింట తెగ వైరల్ అవుతుండడంతో పూజా హెగ్గే దివాళీ సెలబ్రేషన్స్ నిజంగానే ముందుగా మొదలయ్యాయని అభిమానులు కామెంట్లు పెడుతున్నారు. సినిమాల విషయానికి వస్తే, పూజా హెగ్డే తన కెరీర్‌లో మరో సక్సెస్ కోసం ఎదురుచూస్తున్నారు. ఇటీవల కొన్నాళ్లు సక్సెస్‌కు దూరంగా ఉన్న ఆమె, ఇప్పుడు మళ్లీ పాన్ ఇండియా ప్రాజెక్టులతో బిజీ అయిపోయింది.



# 'బఘీర' సెకండ్ సింగిల్ రిలీజ్

ఉగ్రమ్ ఫేమ్ రోరింగ్ స్టార్ శ్రీమురళి ఎక్సయిటింగ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'బఘీర'తో అలరించబోతున్నారు. ప్రశాంత్ నీల్ ఈ చిత్రానికి కథ అందించారు. డాక్టర్ సూరి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ హొంబలే ఫిలింస్ బ్యానర్‌పై విజయ్ కిరగందూర్ నిర్మించిన ఈ మూవీ అక్టోబరు 31న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఫస్ట్ సింగిల్, ట్రైలర్ ఇప్పటికే సంచలనాన్ని సృష్టించాయి. ఇప్పుడు సెకండ్ సింగిల్ పరిచయమేలే రిలీజ్ చేశారు మేకర్స్. ఈ పాట శ్రీమురళి, రుక్మిణి వసంత్ ప్రేమ కథని ప్రజెంట్ చేసింది. బి అజనీష్ లోక్‌నాథ్ స్వరపరిచిన ఈ హార్ట్ టచ్చింగ్ నంబర్, రెండు పాత్రల మధ్య కెమిస్ట్రీని అందంగా చూపించింది. శ్రీమురళి టఫ్ పోలీసు ఆఫీసర్, స్త్రీలకు హాని కలిగించే వారిని కఠినంగా శిక్షిస్తుంటాడు. రుక్మిణి సున్నితమైన ప్రవర్తన కలిగిన డాక్టర్. రెండు డిఫరెంట్ వ్యక్తిత్వాలు పాటలో బ్యూటీఫుల్ అండ్ డైనమిక్‌గా ప్రజెంట్ చేశారు. రాంబాబు గోసాల లవ్లీ లిరిక్స్ ఆకట్టుకున్నాయి. రితేష్ జి రావు తన వోకల్స్‌తో మెస్మరైజ్ చేశారు. ఈ పాట లీడ్ పెయిర్ మధ్య డాజ్లింగ్ కెమిస్ట్రీని హైలైట్ చేస్తుంది. ఈ చిత్రానికి ఎజె శెట్టి సినిమాటోగ్రఫీ, ఎడిటర్‌గా ప్రణవ్ శ్రీ ప్రసాద్, ఆర్ట్ డైరెక్టర్‌గా రవి సంతేహక్లు పని చేస్తున్నారు. ఈ చిత్రాన్ని ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్ ఎల్ఎల్‌పి తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తోంది. తారాగణం: శ్రీమురళి, రుక్మిణి వసంత్, ప్రకాష్ రాజ్, రంగాయణ రఘు, అచ్యుత్ కుమార్, గరుడ రామ్, తదితరులు. సాంకేతిక సిబ్బంది: నిర్మాత: విజయ్ కిరగందూర్, బ్యానర్: హోంబలే ఫిల్మ్స్, కథ: ప్రశాంత్ నీల్, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్, దర్శకత్వం: డాక్టర్ సూరి, తెలుగు రిలీజ్: ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్ ఎల్ఎల్‌పి, డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ: ఎకె శెట్టి, సంగీతం: బి.అజనీష్ లోక్‌నాథ్, ఎడిటర్: ప్రణవ్ శ్రీ ప్రసాద్, యాక్షన్: చేతన్ డి సౌజా, ఆర్ట్ డైరెక్టర్: రవి సతేహక్లు, పిఆర్‌వో: వంశీ–శేఖర్.



## వాణి భోజన్ నయా లుక్



# నవంబరు 8న 'జాతర'

ప్రస్తుతం కొత్త తరం ఇండస్ట్రీలోకి వచ్చి బాక్సాఫీస్ వద్ద మ్యాజిక్‌ను క్రియేట్ చేస్తున్నారు. మల్టీ టాలెంట్‌తో వస్తున్న యూత్ ఇండస్ట్రీలోకి కొత్త మేకింగ్, టేకింగ్‌ను తీసుకొస్తున్నారు. దర్శకత్వం, రచయిత, హీరోగా తమ తమ టాలెంట్‌లను చాటుకుంటున్న ఈ చిత్రంలో జాతర అనే చిత్రంతో మరో కొత్త టీం ఇండస్ట్రీలోకి రాబోతోంది. గల్లా మంజునాథ్ సమర్పణలో మూవీటెక్ ఎల్ఎల్‌సితో కలిసి రాధాకృష్ణ ప్రొడక్షన్ కంపెనీ పతాకంపై రాధాకృష్ణారెడ్డి, శివశంకర్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. సతీష్ బాబు రాటకొండ నటిస్తూ, దర్శకత్వం వహించిన జాతర చిత్రానికి సంబంధించి ఇది వరకు రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ అందరినీ ఆకట్టుకుంది. ఇంతవరకు ఎవ్వరూ టచ్ చేయని పాయింట్‌తో రగ్డ్‌గా, ఇంటెన్స్ డ్రామాతో జాతర చిత్రం రాబోతోంది. చిత్తూరు జిల్లా బ్యాక్ డ్రాప్‌లో జరిగే జాతర నేపథ్యంలో ఈ సినిమా నవంబర్ 8న థియేటర్లలోకి రాబోతోంది. ఈచిత్రంలో దీయా రాజ్ కథానాయికగా నటించగా, ఆర్.కె.పిన్న పాల, గోపాల్ రెడ్డి, మహబూబ్ బాషా, సాయి విక్రాంత్ సహాయక పాత్రల్లో నటించారు. కె.వి.ప్రసాద్ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తుండగా, శ్రీజిత్ ఎడవణ సంగీతం అందిస్తున్నారు. ఈ మూవీ నవంబర్ 8న భారీ ఎత్తున రిలీజ్ కాబోతోంది. తారాగణం: సతీష్ బాబు రాటకొండ, దీయా రాజ్, ఆర్.కె.పిన్న పాల, గోపాల్ రెడ్డి, మహబూబ్ బాషా, సాయి విక్రాంత్. సాంకేతిక బృందం: సమర్పణ: గల్లా మంజునాథ్, నిర్మాతలు: రాధాకృష్ణారెడ్డి, శివశంకర్ రెడ్డి, బ్యానర్లు: రాధాకృష్ణ ప్రొడక్షన్ కంపెనీ, మూవీటెక్ ఎల్ఎల్‌సి, రచన, దర్శకత్వం: సతీష్ బాబు రాటకొండ, కెమెరామెన్: కె.వి.ప్రసాద్, సంగీతం: శ్రీజిత్ ఎడవణ, పిఆర్‌వో:సాయి సతీష్.



# బ్లాక్ అండ్ వైట్ మెరుపులో శ్రియ

బ్లాక్ అండ్ వైట్ మెరుపు శారీ ధరించింది శ్రియ. ఆ శారీపై మ్యాచింగ్



నలుపు రంగు రవికలో తనదైన మార్క్ క్లీవేజ్ బ్యూటీని హైలైట్ చేసింది. అమ్మడి మేకప్ అలంకరణ ప్రతీది శ్రియని మరింత అందంగా తీర్చిదిద్దాయి. గులాబీ రంగు లిప్‌స్టిక్.. మ్యాచింగ్ ఐలైనర్.. చెవిపోగులు.. చేతికి ధరించిన గాజులు ప్రతీ యాక్సరీస్ శ్రియ బ్యూటీని మరింత ఫోకస్ చేస్తున్నాయి. పాల నురుగుల శరీర సౌందర్యంతో బ్యూటీ ధగధగలాడిపోతుంది. వివిధ భంగిమల్లో కెమెరాకి ఫోజులిచ్చింది. ప్రస్తుతం ఈఫొటో నెట్టింట వైరల్‌గా మారింది. మహేష్ మేనల్లుడి మూవీ రంగంలోకి ఆసంస్థ ఈ మధ్య కాలంలో శ్రియ ఇలా కనిపించింది లేదు. ఎక్కవగా స్విమ్ షూట్‌లోనే దర్శనమిస్తుంది. డిజైనర్ దుస్తులకు దూరంగా ఉంటుంది. ఈ నేపథ్యంలో చీరందంలో నెటిజనుల్ని మరింత ఆక ర్షిస్తుంది. దీంతో అభిమానులు తమదైన శైలి కామెంట్ల తో హీటెక్కిస్తున్నారు. శ్రియా బ్యూటీని ఇలా మెయింటెన్ చేసినంత కాలం అమ్మడు సినిమాలు చేయపోయినా ఫర్వాలేదు. సోషల్ మీడియాలో భారీగా ఫాలోయింగ్ ఉన్న నటి. నాటి జనరేషన్ నుంచి నేటి జనరేషన్ అభిమానుల్ని సంపాదించుకోవడం శ్రియకే చెల్లింది అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. కెరీర్‌పరంగా ఇప్పుడంత యాక్టివ్‌గాసినిమాలు చేయలేదు.

ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్, బ్రిలియంట్ డైరెక్టర్ సుకుమార్ సెన్సేషనల్ కాంబినేషన్‌లో రూపొందుతున్న ఇండియన్ ఫిలిం 'పుష్ప–2. ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రేమికులు ఎదురు చూస్తున్న ఈ చిత్రాన్ని భారతదేశ ప్రముఖ నిర్మాణ సంస్థలో ఒకటైన మైత్రీ మూవీ మేకర్స్‌పై అభిరుచి గల నిర్మాతలు నవీన్‌ఎర్నేని, ప్రేమికులు ఎదురు చేస్తున్న ఈ చిత్రాన్ని భారతదేశ ప్రముఖ నిర్మాణ సంస్థలో ఒకటైన మైత్రీ మూవీ మేకర్స్‌పై అభిరుచి గల నిర్మాతలు నవీన్‌ఎర్నేని, రవిశంకర్.వై లు సుకుమార్ రైటింగ్స్ అసోసియేషన్‌తో నిర్మిస్తున్నారు. రోజు రోజుకు పుష్ప–2 చిత్రంపై అంచనాలు పెరుగుతూ వస్తున్నాయి. ఇప్పటి వరకు ఈ చిత్రం నుంచి వచ్చిన అప్‌డేట్‌తో పాటు ప్రమోషనల్ కంటెంట్ కూడా ఇందుకు కారణంగా చెప్పుకోవచ్చు. విడుదలైన టీజర్, రెండు పాటలు ఎంతటి సెన్సేషన్స్ సాధించాయో చెప్పాల్సిన అవసరం లేదు. డిసెంబరు 5న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నట్లు ఇటీవల జరిగిన నేషనల్ ప్రెస్‌మీట్‌లో తెలియజేశారు నిర్మాతలు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన మరో సెన్సేషనల్ న్యూస్‌ను వెల్ల డించారు మేకర్స్. పుష్ప –2 చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఆరు

# 'పుష్ప -2' ది రూల్ సరికొత్త రికార్డు



భాషల్లో కలిపి 11,500 స్క్రీన్స్‌ల్లో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు మేకర్స్. ఇండియాలో 6500 స్క్రీన్స్‌ల్లో, ఓవర్సీస్‌లో 5000 స్క్రీన్స్‌ల్లో గ్రాండ్ విడుదకు ప్లాన్ చేస్తున్నామని తెలిపారు నిర్మాతలు. అయితే ఇది బెగ్గెస్ట్ రిలీజ్ ఇండి యన్ సినిమాగా ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటి వరకు ఏ ఇండియన్ సినిమాకు కూడా ఇలాంటిఘనత సాధించలేదని అంటున్నాయి. ఇండియన్ ఫిల్మ్ సర్కిల్స్. ఇక పుష్ప–2 బాక్సాఫీస్ రూల్‌లో కలెక్షన్ల పరంగా బాక్సాఫీస్ వద్ద ఎన్నో సంచనాలు కూడా సృష్టిస్తుందని అంటున్నాయి ట్రేడ్ విశ్లేషకులు.

# నవంబరు 14న 'దేవకి నందన వాసుదేవ'

సూపర్‌స్టార్ మనవడు, సూపర్‌స్టార్ మహేష్ మేనల్లుడు అశోక్ గల్లా తన సెకండ్ మూవీ 'దేవకి నందన వాసుదేవ'లో మాస్ యాక్షన్–ప్యాక్డ్ పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే మొదటి రెండు పాటలు సూపర్‌హిట్ అయ్యాయి. గుణ 369తో ఫేమ్ అర్జున్ జంధ్యాల దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని నల్లపనేని యామిని సమర్పణలో లలితాంబిక ప్రొడక్షన్స్ బ్యాన్‌పై సోమినేని బాలకృష్ణ నిర్మించారు. శంకర్ పిక్చర్స్ ఈ మూవీ వరల్డ్‌వైడ్ థియేట్రికల్ రైట్స్‌ను భారీ ధరకు దక్కించుకుని, బిగ్గర్ రిలీజ్‌కి ప్లాన్ చేస్తున్నారు. డివైన్ ఎలిమెంట్స్‌తో కూడిన ఈ యాక్షన్ ప్యాక్డ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో అశోక్‌గల్లా సరసన వారణాసి మానస కథానాయికగా నటించింది. ఈ చిత్రానికి హనుమాన్ ఫేమ్ క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ కథ అందించారు. సాయి మాధవ్ బుర్రా డైలాగ్స్ రాశారు. ఈ చిత్రానికి సంగీతం భీమ్స్ సిసిరోలియా అందించగా, సినిమాటోగ్రఫీని ప్రసాద్ మూరెళ్ల, రసూల్‌ఎల్లోర్ నిర్వహిస్తున్నారు. తమ్మిరాజు ఎడిటర్ దేవకి నందన వాసుదేవరా మూవీ నవంబర్ 14న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. నటీనటులు: అశోక్‌గల్లా, వారణాసి మానస. సాంకేతిక సిబ్బంది: కథ: ప్రశాంత్ వర్మ, దర్శకత్వం: అర్జున్ జంధ్యాల, నిర్మాత: సోమినేని బాలకృష్ణ, బ్యానర్: లలితాంబిక ప్రొడక్షన్స్, సమర్పణ: నల్లపనేని యామిని, సంగీతం: భీమ్స్ సిసిరోలియా, డీవోపీ: ప్రసాద్ మూరెళ్ల, రసూల్, ఎల్లోర్, ఎడిటర్: తమ్మిరాజు, డైలాగ్స్: బుర్రా సాయి మాధవ్, పబ్లిసిటీ డిజైనర్: ధని ఏలే, పీఆర్వో: వంశీ–శేఖర్.





బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవేర్నెస్ వాక్‌ను శనివారం ప్రారంభిస్తున్న మంత్రి రాజనర్సింహ

# కేన్సర్‌పై అవగాహన తప్పనిసరి: మంత్రి దామోదర రాజనర్సింహ

## బ్రెస్ట్ కేన్సర్‌పై అవేర్నెస్ వాక్

**హైదరాబాద్ (మెహిదీపట్నం), అక్టోబరు 26, ప్రభాతవార్త:** క్యాన్సర్‌పై ప్రతి ఒక్కరికి అవగాహన తప్పనిసరని, అవగాహన లేకపోవడం వలన అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆరోగ్య వైద్య, కుటుంబ సంక్షేమ, సైన్స్, టెక్నాలజీ శాఖమంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. శనివారం వివిధ కళాశాలల నర్సింగ్ విద్యార్థులతో కలిసి లుంబిని పార్క్ నుంచి ఎంఎన్‌జె క్యాన్సర్ ఆసుపత్రి వరకు బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవేర్నెస్ వాక్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ రొమ్ము క్యాన్సర్‌ను ప్రాథమిక స్థాయిలోనే గుర్తిస్తే తొందరగా నయం చేయవచ్చన్నారు. వైద్య పరీక్షల కోసం జిల్లాలో కూడా ప్రభుత్వ వైద్య సెంటర్లను ఏర్పాటు చేస్తున్నారు. రొమ్ము క్యాన్సర్‌పై ప్రతి ఒక్కరు కనీసం సంవత్సరానికి ఒకసారైనా పరీక్షలు చేయించుకోవాలని కోరారు. అక్టోబర్ నెలంతా అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ క్యాన్సర్ విషయంపై ఆసుపత్రిలో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో క్యాన్సర్ చికిత్సలు నిర్వహించుకున్న సుమారు 40మందికి నయమైనట్లు, వారి అనుభవాలు, బెస్ట్ క్యాన్సర్‌ను తొందరగా గుర్తిస్తూ నయంచేయవచ్చని, రాష్ట్రంలోని క్యాన్సర్ చికిత్స నిర్వహించుకునేందుకు వరంగల్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, ఆదిలాబాద్, కొత్తగూడెం వంటి ప్రాంతాలలో క్యాన్సర్ ఆసుపత్రులను నిర్మించేందుకు ప్రభుత్వానికి ప్రపోజల్ పంపించడం జరిగిందని ఎంఎన్‌జె ఆసుపత్రి డైరెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. కార్యక్రమంలో ఎంఎన్‌జె ఆసుపత్రి వైద్య సిబ్బంది, వివిధ కళాశాల నర్సింగ్ విద్యార్థులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# తండ్రీ కూతుళ్ల మధ్యే ఆహేరిలో పోటీ..



**నాగ్‌పూర్, అక్టోబరు 26:** మావోయిస్టు పీడిత గడ్చిరోలి జిల్లాలోని గిరిజన ప్రాంతంలో ఉన్న అహేరి నియోజకవర్గం అభ్యర్థుల పోటీ ఇపుడు ఉత్కంఠను కలిగిస్తోంది. సీనియర్ నాయకుడు ధర్మారావ్ బాబాపై స్వయంగా ఆయన కుమార్తె భాగ్యశ్రీ ఆత్రం హల్గేకర్‌పోటీచేస్తున్నారు. విచిత్రం ఏంటంటే ఇద్దరూ ఎన్సీపీ నుంచే పోటీచేయడం గమనార్హం. తండ్రి ఎన్సీపీ అజిత్‌పవర్ వర్గంనుంచి పోటీ చేస్తుంటే కుమార్తె ఎన్సీపీ శరద్‌పవార్ వర్గంనుంచి పోటీచేస్తున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే, ఎఫడిఎ మంత్రిగా కూడా ధర్మారావ్ బాబా పనిచేసారు. ఆయనక ఉమార్తె భాగ్యశీ మాజీ జిల్లాపరిషత్ అధ్యక్షురాలుగా కొనసాగారు. చీలిక వర్గాల్లో ఇపుడు ఈ నియోజకవర్గంలో తండ్రీ కూతుళ్ల పోటీ ఓటర్లను సందిగ్ధంలో పడేస్తోంది. ఈ పోటీకి తోడు ధర్మారావు బాబా మరో ట్విస్ట్ ఎదుర్కొంటున్నారు. ఆయన కుటుంబంనుంచే ఆయన మేనల్లుడు బిజెపిజిల్లా మాజీ మంత్రి అబరీష్ రావు స్వతంత్ర అభ్యర్థిగా ఇపుడు బరిలోకి దిగారు. ఇపుడు అహేరి రాయల్ ఎస్టేట్ ముక్కోణపు పోటీలోకి దిగింది. సీనియర్‌నేత ఆత్రం ఎన్సీపీ శరద్‌గ్రూప్ సుప్రీమోపై ధ్వజమెత్తారు. ఆయన రాజకీయ కెరీర్‌లో పార్టీలను చీల్చారని ఆరోపించారు. రాజకీయ చరమాంకంలో ఇపుడుకుటుంబాల్లో చిచ్చుపెడుతున్నా రని అన్నారు. అయితేతన ఎన్నికల అదృష్టాన్ని తన కుమార్తె ఎంతమాత్రం తసనకరించలేదని రాజకీయంగా ఆమెకు ఆత్మహత్యా సదృశమని పేర్కొన్నారు. తండ్రీ కూతుళ్ల చిచ్చుపై లోకం అంతా చర్చించుకుంటున్నదని అయితే ఆహేరి చరిత్ర రాష్ట్రప్రజలకు తెలుసునన్నారు. ఐదోసారి కూడా ఇక్కడినుంచి గెలిచేది తానే నన్నారు. ఎన్సీపీ గుర్తు గడియారంపైనే ఆయన పోటీచేస్తున్నారు. లడ్కీబహిన్ ప్రయోజనాలు అందరికీ చేర్చానని అహేరి అభివృద్ధిపనులే తనను గెలిపిస్తాయని తండ్రి చెపుతున్నారు. ఎలాంటి సెంటిమెంట్లు తనను వెనకడుగు వేయనీయ లేవని కుమార్తె భాగ్యశ్రీ చెపుతున్నారు. తనపై పోటీ ఎవరన్నది అసలు పట్టించుకోనని కేవలంప్రత్యర్థిపై మాత్రమే పోటీచేస్తున్నట్లు భావిస్తానని చెప్పారు. ఆరోగనయం, ఉపాధి, విద్య రంగాల్లో అందరికీ సేవలందిస్తానని ఆమె చెప్పారు. ఈ ఇద్దరిమధ్యలో మరో బంధువు అంబరీష్‌రావు వెనుకంజలో ఉన్నారు. ఆయనకు ఇంకా గుర్తుకానీ, పార్టీ మద్దతుకాని లభించలేదు. అదే ఎన్సీపీ అజిత్ అభ్యర్థి ధర్మారావు బాబా అయితే నాలుగునెలలుగా ప్రచారంచేసుకుంటున్నారు. ఇక భాగ్యశ్రీకి ఎంవియె కూటమి మద్దతు లభిస్తోంది. కాంగ్రెస్ మద్దతుదారులు ఆమెకు ప్రచారంచేస్తున్నారు. ఇక గడ్చిరోలి అసెంబ్లీలో అయితే సిట్టింగ్ ఎమ్మెల్యే డా.దేవ్‌రావ్ హోలి తన బలప్రదర్శనకోసం ర్యాలీ నిర్వహించారు. శివసేన ఏక్‌నాథ్‌షిండేగ్రూప్‌నేత హేమంత్ జాంబేవార్, ఆర్ఎస్ఎస్ దన్ను ఉనన మిలింద్ నరోతేలు కూడా పోటీలో ఉన్నారు. అయితే హోలీ ప్రచారంలో దూసుకుపోతున్నారు. మాజీ ఎంపి మారోత్‌రావక్ష కోవాసే, బిశ్వజీత్‌లలో ఎవరో ఒకరికి పేరు ఖరారవుతుంది. అయితే మాజీ ఎంపి కోవాసే కుమారుడుమనోహార్ పోరెట్టిపేరు ఎక్కువ వినిపిస్తోంది. ఇక ఆర్మోరి స్థానంలో అయితే మాజీ కార్పొరేటర్ మాధురి మాధవి ఉద్యోగానికి రాజీనామాచేసి రాజకీయాల్లోకి వచ్చారు. ఆమెకే కాంగ్రెస్ టికెట్ లభిస్తుందని అంచనా.

# కులగణనకు ముందే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి

## ప్రశ్నావళిలోని అంశాలను ప్రభుత్వం బహిర్గతం చేయాలి

## పబ్లిక్ హియరింగ్‌లో వివిధ కులసంఘాలు, మేధావుల డిమాండ్

**హైదరాబాద్, అక్టోబరు 26,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే ఇంటింటి సమగ్ర కులసర్వేకు సంబంధించిన ప్రశ్నావళిలో ఉండే అంశాలను బహిర్గతం చేసి అఖిలపక్ష కులసంఘాలతో చర్చించి సమగ్ర వివరాల సేకరణకు ప్రభుత్వం ముందుకు రావాలని వివిధ కులసంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో పీపుల్స్ కమిటీ ఆన్ క్యాస్ట్ సెన్సెస్, తెలంగాణ బిసి ఉద్యోగుల ఫెడరేషన్‌లు సంయుక్తంగా కులగణనపై పబ్లిక్ హియరింగ్ కార్యక్రమాన్ని చేపట్టాయి. ఈప్యానల్‌కు జ్యూరీగా జస్టిస్ వి.చంద్ర కుమార్, బిసి కమిషన్ పూర్వ చైర్మన్ డా.వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, ఉస్మానియా జర్నలిజం శాఖ పూర్వ ప్రొఫెసర్ బిఎల్ విశ్వేశ్వర్‌రావులు వ్యవహరించారు. ఈకార్యక్రమానికి ప్రధాన సమన్వయ కర్తలుగా ప్రొఫెసర్ మురళీమనోహార్, దేవుళ్ల సమ్మయ్యలు వ్యవహరించారు. ఈసందర్భంగా రాష్ట్రంలోని బిసి,ఎస్సీ,ఎస్టీ తదితర కులాల ప్రతినిధులు పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కులసర్వే నిర్వహించడానికన్నా ముందే సమగ్రంగా అన్ని పక్షాలతో రాష్ట్ర ప్రభుత్వం చర్చలు, సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వం ఎలాంటి ప్రమాణిక పద్ధతులను అవలంభిస్తుందో ప్రజలకు వివరించాలని కోరారు. బిహార్‌లో అక్కడి ప్రభుత్వం రాత్రింబవళ్లు కష్టపడి సమగ్ర కులసర్వే నిర్వహించడం జరిగిందని అయితే పలు నిర్దిష్ట విధానాలను అవలంభించకపోవడం వల్ల పాట్నా హైకోర్టు అక్కడి రిజర్వేషన్ల పెంపు చట్టంను కొట్టివేసిం దని అలాంటి ఇబ్బందికరమైన పరిస్థితులు రాష్ట్రంలో తలెత్తకుండా ముందస్తుగానే అన్ని పద్ధతులను సమగ్రంగా అచరణలో పెట్టడం అవసరమని పలువురు సామాజికవేత్తలు,న్యాయ నిపుణులు సూచించారు.



శనివారం ప్రెస్‌క్లబ్‌లో జరిగిన పబ్లిక్ హియరింగ్‌లో జస్టిజ్ చంద్రకుమార్, బిసి కమిషన్ మాజీ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్, ప్రొఫెసర్ బిఎల్ విశేశ్వర్‌రావు

బిహార్‌లో జిఏడీ ద్వారా కులగణన నిర్వహించడం వల్ల విమర్శలు, న్యాపరమైన ఇబ్బందులు,ఆరాష్ట్ర ప్రభుత్వం ఎదుర్కొందని పలువురు న్యాయవాదులు అన్నారు. ఈనేపథ్యంలో స్వయం ప్రతిపత్తి గలిగిన కులసర్వే కమిషన్‌ను నియమిం చాలని అందుకు అందుబాటులో ఉన్న కమిషన్ ఆఫ్ ఎంక్వైరీ చట్టం 1952 ద్వారా సాధ్యమవుతుందని అన్నారు. పబ్లిక్ హియరింగ్‌లో వ్యక్తమైన అన్ని అభిప్రాయాలను ఒక నివేదిక రూపల్పన చేసి ,ప్రభుత్వానికి అందజేయనున్నట్లు సభకు అధ్యక్షత వహించిన దేవళ్ల సమ్మయ్య, సమన్వయకర్త కె.మురళీమనోహార్‌లు తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రొఫెసర్ సుదర్శన్‌రావు, ప్రొఫెసర్ బాగయ్య, డాక్టర్ పృథ్వీ రాజ్ యాదవ్, సతీష్ కొట్టె, వినోద్‌కుర్వ, వేణు యాదవ్, తుల్జారాంసింగ్, విజయ్‌కుమార్, నరహరి, వీరన్న, శంకర్‌గౌడ్, పొన్నం దేవరాజ్ గౌడ్‌లతో పాటు 150కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉత్పత్తి పెరిగితేనే సంస్థ భవిష్యత్

## వచ్చే ఐదేళ్లలో 100 మిలియన్ టన్నుల లక్ష్యం

## సింగరేణి సంస్థ సిఎండి బలరాం

**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** ఉత్పత్తి పెరిగితేనే సింగరేణికి భవిష్యత్ ఉంటుందని ఆ సంస్థ సిఎండి ఎన్ బలరాం అన్నారు. ఇందుకు ఐదేళ్లలో 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు చెప్పారు. హైదరాబాద్‌లోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్‌లో సింగరేణి మానవ వనరుల అభివృద్ధి విభాగం ఆధ్వర్యంలో నాలుగు రోజుల పాటు జరిగిన కార్మిక సంఘాల నేతల శిక్షణ కార్యక్రమంలో ముగింపు సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ సింగరేణి సంస్థలో ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుదలతో పాటు, కంపెనీ చేపడుతున్న వ్యాపార విస్తరణ చర్యలకు కార్మిక నేతల సహకారం ఎంతో అవసరమన్నారు. ఉద్యోగులు పూర్తి పని గంటలు సద్వినియోగం చేస్తూ యంత్రాలను పూర్తి స్థాయిలో వినియోగించేలా చూడలంలో కూడా తోడ్పాటు అందించాలని సూచించారు. ఈ ఏడాది నిర్దేశించిన 720 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించేందుకు కృషి చేయాలన్నారు. అలాగే వ్యాపార విస్తరణలో భాగంగా సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపట్టామని వివరించారు. బొగ్గు ఉత్పత్తి గనియాయనూ పెంచిన పక్షంలో ఆధునిక టెక్నాలజీ, ఉత్పాదకత పెంపుదల వంటి అంశాలపై పరిశీలించేందుకు కార్మిక సంఘాల నేతలను విదేశీ పర్యటనకు పంపించేందుకు ఆలోచన చేస్తామని పేర్కొన్నారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లను బలరామ్ అంద చేశారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ డైరెక్టర్ రామేశ్వరరావు, సింగరేణి జిఎం ఎస్‌డిఎం సుభాని, రవి ప్రసాద్, కవితానాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం విచారణలో హరీశ్‌రావు ప్రస్తావన

## మూడుసార్లు ఆయన పేరు చెప్పిన సీఈ సుధాకర్‌రెడ్డి

## ప్రశ్నల వర్షం కురిపించిన కమిషన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబరు26:** కాళేశ్వరం ప్రాజెక్టులో నెలకొన్న అవకతవకలపై ఏర్పాటైన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ బహిరంగ విచారణ కొనసాగుతున్నది. శనివారం జరిగిన విచారణ సందర్భంగా అప్పటి నీటి పారుదలశాఖ మంత్రి హరీశ్‌రావు పేరు ప్రస్తావనకు రావడం గమనార్హం, నిన్నటి వరకు కెసిఆర్ పేరు మాత్రమే విచారణ సందర్భంగా పలువురు ఇంజినీర్లు ప్రస్తావించారు. అయితే శనివారం సీఈ సుధాకర్‌రెడ్డి హాజరయ్యారు. తనిఖీలు లేకుండానే మేడిగడ్డ బ్యారేజీకి సబ్‌స్టాన్షియల్ పత్రం ఇచ్చినట్లు సుధాకర్‌రెడ్డి అంగీకరించారు. డీపీఆర్ ప్రకారం కాఫర్ డ్యామ్‌కు డబ్బులు ఇచ్చినట్లు తెలిపారు. మేడిగడ్డ డిజైన్ ఖరారు సమయంలో ఎల్ అండ్ టీని సంప్రదించినట్లు వివరించారు. ఈ విచారణ సందర్భంగా మాజీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు పేరు మూడు సార్లు ప్రస్తావనకు వచ్చింది. అప్పటి ఇరిగేషన్ మంత్రి ఎవరని కమిషన్ ప్రశ్నించగా... హరీశ్‌రావు అంటూ సుధాకర్ సమాధానం ఇచ్చారు. హరీశ్‌రావు ఇరిగేషన్ మినిస్టర్‌గా ఉన్న సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టు టెండర్ల ప్రాసెస్ జరిగిందా? అని అడగ్గా,,, అప్పుడు ప్రాసెస్ జరగలేదని ఈసీ సుధాకర్‌రెడ్డి బదులిచ్చారు. హరీశ్‌రావు మంత్రిగా ఉన్న సమయంలో ఫీల్డ్‌లో జరిగిన టెస్ట్‌ల రికార్డులను వ్యాప్కోస్ సంస్థకు నామినేషన్ పద్ధతిపై ఇవ్వాలని ఆదేశించారని చెప్పారు. మేడిగడ్డ,అన్నారం,సుందిళ్ల ఫైనల్ బిల్లులు ఎందుకు ఆసల్యమయ్యాయని కమిషన్ ప్రశించింది. అన్నారం,సుందిళ్ల ఫైనల్ బిల్లులను నిర్మాణ సంస్థలు ఇచ్చాయని మేడిగడ్డ బ్యారేజీ ఫైనల్ బిల్లులు ఇంకా సబ్మిట్ చేయలేదని చెప్పారు. ఆ తర్వాత కాఫర్ డ్యామ్ ఎత్తు పెంపులో భాగంగా మంత్రి, ఈఎన్సీ సైట్‌న పరిశీలించి రివైజ్డ్ చెల్లింపులకు ఆదేశించారని సీఈ సమాధానం ఇచ్చారు. పనులు పరిశీలించకుండా ఎవరో వచ్చి చెబితే సబ్‌స్టాన్షియల్ కంప్లీషన్ సర్టిఫికేట్ ఎందుకు ఇచ్చారని ప్రశ్నించింది. పనులు పూర్తయి యూజ్ చేసుకునే వీలుంటే ఇవ్వొవచ్చని అందుకే ఇచ్చామని వివరించారు.కనీసం చెక్ చేయకుండా సర్టిఫికేట్ జారీ చేస్తే ఎలా? అని కమిషన్ ప్రశ్నించింది. కాళేశ్వరం కార్పొరేషన్‌కు ఎలాంటి ఆదాయం లేదని చెప్పిన సుధాకర్‌రెడ్డి వరద వేగాన్ని అంచనా వేయకపోవడం వల్లే బ్లాకులు దెబ్బతిన్నాయన్నారు.

# అటవీ అనుమతుల జాప్యంతో ముందుకు సాగని రహదారుల నిర్మాణం

## అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కొండా సురేఖ

**హైదరాబాద్, అక్టోబరు 26 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రగతికి రహదారుల నిర్మాణం కీలకం, అయితే అటవీ అనుమతులు లేక ఆగిపోతే అది రాష్ట్ర ప్రజల అభివృద్ధికి, జీవన ప్రమాణాల పెంపుకు ఆటకంగా మారుతుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం సచివాలయంలో మంత్రి తన చాంబర్‌లో అటవీశాఖ మంత్రి కొండా సురేఖతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో అటవీ అనుమతుల ఆలస్యంపై ఇద్దరు మంత్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఐదు సంవత్సరాలుగా ఏడు ప్రాజెక్టు పనులు, నాలుగు సంవత్సరాలుగా ఒక ప్రాజెక్టు, మూడు సంవత్సరాలుగా 20 ప్రాజెక్టులు, సంవత్సరకాలంగా 31 ప్రాజెక్టులు అనుమతులు లేక ఆగిపోయాయయని, దీని కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రహదారులు అటవీ అనుమతులు లేక ఆగిపోవడం బాధకరం అంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విచారం వ్యక్తం చేశారు. ఐదు సంవత్సరాలుగా అనుమతులు పెండింగ్‌లో ఉంటే ఇరు శాఖల అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. గత ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి రాష్ట్ర ప్రగతికి ప్రతిబంధకంగా మారడం దారుణం అని మంత్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు.అటవీ అనుమతుల సాధనకు పర్యవేక్షించేందుకు ఆర్అండ్ బి శాఖ పరిధిలో ఎస్ఈ స్థాయి అధికారిని ప్రత్యేకంగా నియమిస్తామని తెలిపారు. కేంద్రం నుంచి అనేక రోడ్లకు అనుమతులు సాధించినప్పటికీ అటవీ అనుమతులు లేక ఆగిపోవడంతో కొత్త రోడ్ల మంజూరి గురించి అడగటం ఇబ్బందిగా మారిందన్నారు. రాష్ట్రానికి మరిన్ని జాతీయ రహదారులను మంజూరు చేయాలంటే


శనివారం సచివాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న మంత్రులు కోమటిరెడ్డి. కొండా సురేఖ

ముందు మంజూరికి అయిన రహదారులను నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు.

మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ డిఎఫ్ఓ స్థాయిలో ఉన్న 11 అటవీ అనుమతులు ఫైళ్ల ఆలస్యంపై ప్రశ్నించారు. ఫైల్ల క్లియరెన్స్‌లో అనవసర ఆలస్యం లేకుండా ఫాస్ట్ ట్రాక్ పద్దతిలో పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటానని మంత్రి కోమటిరెడ్డికి హామి ఇచ్చారు. రాష్ట్రానికి అనేక రహదారులను మంజూరు చేయిస్తున్నారని, ఈక్రమంలో తమ వంతు బాధ్యతలను నెరవేర్చాలన్నారు. అటవీ అనుమతులు వేగంగా సాధించేందుకు ఉమ్మడి జిల్లాల వారీగా పర్యవేక్షణాధికారులను నియమించాలని ప్రిన్సిపల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్, పిసిసిఎఫ్ డోబ్రియాల్‌ను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్ అండ్ బి అనుమతులను కో ఆర్డినేట్ చేసేందుకు అటవీశాఖ నుంచి ఒక ప్రత్యేకాధికారిని నియమించడంతో పాటు ఫైళ్ల క్లియరెన్స్ ఆలస్యం కావడానికి గల కారణాలను డిఎఫ్ఓల నుంచి వివరణ తీసుకోవాలని ఆదేశించారు. తన కార్యాలయంలో ఉన్న నాలుగు రహదారుల ఫైళ్లను తక్షణమే క్లియరెన్స్ చేస్తానన్నారు. రాష్ట్రానికి సంబంధించిన రహదారుల ప్రాజెక్టుల అటవీ అనుమతులను పర్యవేక్షించే కేంద్ర ప్రభుత్వ పర్యావరణ, అటవీశాఖ రీజినల్ అధికారి త్రినాథ రావు రాష్ట్రానికి సంబంధించిన అటవీ అనుమతుల ఫైళ్లను చిన్నచిన్న అంశాలపై వివరణలు అడుగుతూ కావాలని కాలయాపన చేయడంపై ఇద్దరు మంత్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతకుముందు ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్‌పై జరిగిన సమీక్షంలో డిసెంబర్ చివరికల్లా ఒక స్లాబ్‌ను పూర్తిచేయాలని మోర్త్ ఆర్ఓ కృష్ణ ప్రసాద్, ఎస్ఈ ధర్మారెడ్డికి సూచించారు. ఈ సమావేశంలో పాల్గొన్న గాయత్రి యాజమాన్యం కూడా మంత్రి ఆదేశాలను పాటిస్తామన్నారు. ఈ సమావేశంలో ఆర్అండ్ బి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్, అటవీశాఖ ప్రధానకార్యదర్శి అమ్మద్ నదీమ్,ఆర్ అండ్ బి ప్రత్యేక కార్యదర్శి హరిచందర్, ప్రత్యేకకార్యదర్శి రెవెన్యూ హారీష్, పిసిసిఎఫ్ డోబ్రియాల్,ఈఎస్‌సి, సిఈలతో పాటు మోర్త్ ఆర్ఓ కృష్ణ ప్రసాద్‌తో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ఇంటివద్దకే ఆర్‌టీసీ కార్గో సేవలు

## త్వరలో రాష్ట్రవ్యాప్తంగా హోం డెలివరీ సేవలు

## ప్రారంభం: రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** తెలంగాణ ఆర్‌టీసీ మరో కొత్త కార్గో సర్వీస్‌ను ప్రారంభించనుంది. ఇకపై ఇంటి వద్దకే టీజీఎస్‌ఆర్‌టీసీ కార్గో సేవలను తీసుకెళ్లాలని నిర్ణయించింది. తమ ప్రత్యామ్నాయ ఆదాయాన్ని పెంచుకునేందుకు గాను లాజిస్టిక్స్(కార్గో) సేవలను టీజీఎస్‌ఆర్‌టీసీ మరింతగా విస్తరిస్తోందని రవాణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అందులో భాగంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో వేగవంతమైన సేవలను అందించేందుకు హోం డెలివరీ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్టు మంత్రి పేర్కొన్నారు. ఈ సేవలను నేటి(ఆదివారం) నుంచే హైదరాబాద్‌లోని 31 ప్రాంతాల నుంచి హోం డెలివరీ సేవలు అందుబాటులో ఉంటాయని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఆర్‌టీసీ లాజిస్టిక్స్ నుంచి హైదరాబాద్‌లో ఎక్కడికైనా హోం డెలివరీ చేయవచ్చని చెప్పారు. రాబోయే రోజుల్లో ఇంటి నుంచి ఇంటి వరకు సేవలు అందించేలా లాజిస్టిక్స్ విభాగాన్ని టీజీఎస్‌ఆర్‌టీసీ అభివృద్ధి చేస్తోందని మంత్రి తెలిపారు. ప్రజలందరూ హోం డెలివరీ సదుపాయాన్ని ఉపయోగించుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకరన తెలిపారు. కేజీలోపు బరువున్న పార్సిల్స్‌కి రూ. 50గా నిర్ణయించగా కేజీ నుంచి 5 కేజీల వరకు రూ. 60, 5 నుంచి 10 కేజీలకు రూ. 65, 10 నుంచి 20 కేజీలకి రూ. 70, 20 నుంచి 30 కేజీల వరకు రూ. 75గా 30 కేజీల కంటే ఎక్కువగా ఉంటే పైన పేర్కొన్న స్లాబ్‌ల ఆధారంగా ధరలు ఉంటాయని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.



# మంత్రి పొంగులేటి మాటల మర్మం అదేనా?

## బిఆర్ఎస్‌లో టెన్షన్..ముఖ్య నేతల అరెస్ట్‌కు ముహూర్తం ఫిక్స్..

## రేవంత్ హిట్ లిస్టులో ఎవరున్నారు?



**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:** మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇటీవల విదేశి పర్యటనలో భాగంగా అక్కడ జాతీయ మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దీపావళికి ముందే పొలిటికల్ బాంబులు పేలతాయని చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కలకలం రేపుతోంది. నిక్కచ్చిగా రాజకీయాలపై స్పష్టంగా నిర్ధారిస్తూ మంత్రి పొంగులేటి చేసిన వ్యాఖ్యలను బట్టి ఫోన్‌టాపింగ్, ధరణి, కాళేశ్వరం ఆయా ప్రాజెక్టులకు సంబందించి చేసినటువంటి విచారణలు బీఆర్ఎస్ నేతలకు షాక్ ఇవ్వనుందని తెలుస్తోంది. ముఖ్యంగా ఫోన్ టాపింగ్ వ్యవహారం హైదరాబాద్ కేంద్రంగా జరిగినప్పటికి ఖమ్మంజిల్లా నేలకొండపల్లి మండలంలోని ఓ మామిడితోటలో బస ఏర్పాటు చేసుకొని అక్కడ నుంచి నాడు ఖమ్మం జిల్లా టిఆర్ఎస్, కాంగ్రెస్‌లో ఉంటున్న కొందరు నాయకుల ఫోన్లు టాప్ చేస్తూ అడ్డంగా బుక్ అయిన విషయం తెలిసిందే. దీనికి సంబంధించి విచారణ పూర్తిగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేసిన వ్యాఖ్యలను బట్టి ఖమ్మంజిల్లాలో ప్రకంపనలు రేపుతోంది. ఇదే క్రమంలో శుక్రవారం మాజీ మంత్రి కేటీఆర్ తాను త్వరలో అరెస్టు అవుతానని, ఇది ఖాయం అంటూచేసిన వ్యాఖ్యలు పొంగులేటి చేసిన వ్యాఖ్యలకు కొనసాగింపుగా ఉండటం తో ప్రస్తుతం రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి.

బీఆర్ఎస్ నేతలపై రేవంత్ సర్కార్ గురి. కీలక నేతల అరెస్టులు ఉంటాయంటూ పొలిటికల్ సర్కిల్స్‌లో ప్రచారం, తాజాగా మంత్రి పొంగులేటి చేసిన వ్యాఖ్యలతో తెలంగాణ రాజకీయం కొత్త టర్న్ తీసుకుంది. గత ప్రభుత్వ హాయంలో జరిగిన అక్రమాలపైన పూర్తి ఆధారాలతో బాధ్యులపైన చర్యలు ఉంటాయని ప్రభుత్వంలోని కీలకనేతలు చెబుతున్నారు. ఇందుకు ముహూర్తం సైతం ఫిక్స్‌చేశారు. దీంతో ఇప్పుడు సీఎం రేవంత్ హిట్ లిస్టులో ఉన్నదెవరు. ఏం జరగబోతుంది. తెలంగాణలో సంచలన రాజకీయ పరిణామాలు చోటు చేసుకునే అవకాశం కనిపిస్తోంది. బీఆర్ఎస్ ముఖ్యుల అక్రమాలపై ఫైళ్లు సిద్ధం చేసినట్లు సమాచారం. ప్రభుత్వ లిస్టులో నాటి ప్రభుత్వంలో కీలక నేతలు ఉన్నట్లు తెలుస్తోంది. నవంబర్ తొలివారంలో వరుస పరిణామాలు ఉంటాయని ముఖ్యనేతలు లీకులు ఇస్తున్నారు. దీంతో ప్రస్తుతం గులాబీ పార్టీలో టెన్షన్ మొదలైంది. మంత్రి పొంగులేటి త్వరలోనే బాంబులు పేలతాయంటూ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా కలకలం రేపుతున్నాయి.అన్నింటికి పక్కా ఆధారాలున్నాయని ఎవరినీ వదిలిపెట్టబోమని మంత్రి స్పష్టం చేశారు. దీంతో గత ప్రభుత్వంపై సీఎం రేవంత్ గతంలో చేసిన ఆరోపణలు. అంశాలపైన చర్చ మొదలైంది. ఫోన్ ట్యాపింగ్, ధరణి, భూ అక్రమాలపైన కాంగ్రెస్ నేతలు పెద్ద ఎత్తున ఆరోపణలు చేశారు. వీటిలో కుంభకోణాలు జరిగాయని రేవంత్‌తో సహా పార్టీ నేతలు ఆరోపించారు. పొంగులేటి చెప్పిన మాటల్లో వాస్తవం ఎంత అనేది బీఆర్ఎస్ నేతలు ఆరా తీస్తున్నారు

**గులాబీ పార్టీలో పెరుగుతున్న ఉత్కంఠ:** చట్టాలు ఉల్లంఘించి చేసిన పనుల రికార్డులను సిద్ధం చేశామని.. రెండు రోజుల్లో ఏం జరుగుతుందో మీరే చూస్తారని మంత్రి మరింత ఉత్కంఠ పెంచారు. ఎవరూ తప్పించుకోకుండా పక్కా ఆధారాలతో ముందుకెళ్తున్నామని వెల్లడించారు. ధరణి-భూముల అక్రమాలు సంబంధించిన అంశాలనే వెలుగులోకి తెచ్చి కేసులు పెడతారని చెబుతున్నారు. ధరణి వ్యవహారాలను ఒక ప్రైవేటు సంస్థ టెరాసిస్‌కు ఇచ్చి దాన్ని అడ్డుపెట్టుకొని కూడా కొన్ని లావాదేవిలు అక్రమంగా చేశారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో ప్రభుత్వం నుంచి తీసుకునే నిర్ణయాలపైన బీఆర్ఎస్ క్యాంపులో ఉత్కంఠ పెంచుతోంది. తెలంగాణ రాజకీయం త్వరలో మరింత రసవత్తరంగా మలుపులు తీసుకునే చాన్స్ కన్పిస్తోంది. ఈ పరిణామాలు రాష్ట్రంలో కొత్త కలకలం సృష్టించే పరిస్థితి కన్పిస్తోంది. బీఆర్ఎస్ నేతలపై రేవంత్ సర్కార్ గురిపెట్టినట్టు అవగతమవుతోంది. కీలక నేతల అరెస్టులు ఉంటాయంటూ పొలిటికల్ సర్కిల్స్ ప్రచారం జరుగుతోంది. తాజాగా మంత్రి పొంగులేటి చేసిన వ్యాఖ్యలతో తెలంగాణ రాజకీయం కొత్త టర్న్ తీసుకుంటుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య దశాబ్దాల వైరం.. ఉలిక్కిపడిన పశ్చిమాసియా

**జెరూసలేం, అక్టోబరు 26:** పశ్చిమాసియా మళ్లీ ఉలిక్కిపడింది. ఇన్నాళ్లూ ఇజ్రాయెల్-హమాస్-హెజ్‌బొల్లా మధ్య కొనసాగుతున్న యుద్ధం ఇప్పుడు ఇరాన్‌కు పూర్తిస్థాయిలో విస్తరించింది. హెజ్‌బొల్లా ఛీఫ్ హసన్ నస్రల్లాను ఇజ్రాయెల్ మట్టుపెట్టడంతో.. ఆగ్రహంతో ఊగిపోయిన ఇరాన్.. ఇటీవల ఇజ్రాయెల్‌పై క్షిపణి దాడులు చేసింది. అయితే, సరైన సమయం కోసం వేచిచూసిన టెల్‌అవీవ్ తాజాగా ఇరాన్ సైనిక స్థావరాలు, క్షిపణి తయారీ కేంద్రాలే లక్ష్యంగా వైమానిక దాడులకు దిగింది. అయితే, ఈ రెండు దేశాల మధ్య శత్రుత్వం ఇప్పటిది కాదని, కొన్ని దశాబ్దాల కాలంగా నివురుగప్పిన నిప్పులా రాజుకుంటూనే ఉందని చరిత్ర చెబుతోంది. తమ దేశానికి ముప్పుగా భావించే ఇరాన్ సైన్యానికి చెందిన కీలక అధికారులతోపాటు, అక్కడ ఆశ్రయం పొందుతున్న ఉగ్ర నేతలను పక్కా ప్రణాళిక ప్రకారం ఇజ్రాయెల్ మట్టుబెడుతూ వస్తోంది.

**ఇరాన్ రెవల్యూషనరీ గార్డులే లక్ష్యంగా..** ఇరాన్ నుంచి ముప్పు పొంచి ఉందని ముందే గ్రహించిన ఇజ్రాయెల్ పక్కా ప్రణాళిక ప్రకారం వ్యవహరిస్తోంది. ఆ దేశానికి వెలుపల ఉన్న రెవల్యూషనరీ గార్డ్స్ దళంలోని కీలక వ్యక్తులను వ్యూహాత్మకంగా మట్టుపెడుతోంది. ఇదే విషయాన్ని ఇరాన్ కూడా పదేపదే చెబుతోంది. సెప్టెంబరు 27న లెబనాన్ రాజధాని బీరూట్‌లో దాడులు జరిపి హెజ్‌బొల్లా చీఫ్ నస్రల్లాను కాల్చి చంపడం కూడా ఇందులో భాగమేనని చెబుతోంది. గతంలోనూ రెవల్యూషనరీ గార్డులే లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులు చేసినట్లు ఆరోపణలున్నాయి. ఈ యేడాది ఏప్రిల్ 1న డెమాస్కస్‌లోని ఇరాన్ కాన్సులేట్ భవనంపై జరిగిన దాడిలో ఏడుగురు రెవల్యూషనరీ గార్డులు ప్రాణాలు కోల్పోయారు. అందులో ఇద్దరు టాప్ ర్యాంకు అధికారులు కూడా ఉన్నారు. 2023 డిసెంబరులో



సిరియాలో జరిగిన దాడిలో ఇరాన్‌కు చెందిన ఓ కమాండర్ మృతి చెందాడు. అంతకుముందు కల్నల్ స్థాయి అధికారి ఒకరు ప్రాణాలు కోల్పోయారు. మే 2022లో టెహ్రాన్‌లో కుద్స్ ఫోర్స్‌కు చెందిన సయ్యద్ ఖోదేయ్ అనే ఉన్నతాధికారి తన ఇంటికి వెళ్తుండగా ఇద్దరు దుండగులు మోటార్‌సైకిల్‌పై వచ్చి కాల్పులు జరిపి పారిపోయారు. అప్పట్లో ఈ ఘటన సంచలనం సృష్టించింది. దీని వెనక ఇజ్రాయెల్ హస్తమున్నట్లు న్యూయార్క్ టైమ్స్ కథనం వెలువరించింది. ఆ తర్వాత ఈ దాడి తామే చేసినట్లు ఇజ్రాయెల్ ప్రకటించింది. ఇరాన్ ఆయుధ వ్యవహారాలను పర్యవేక్షించే జనరల్ హసన్ మోగ్దమ్‌ను నవంబరు 2011న టెహ్రాన్ సమీపంలో దుండగులు హత్య చేశారు. దీని వెనక అమెరికాతోపాటు ఇజ్రాయెల్ హస్తం ఉన్నట్లు అప్పట్లో ఇరాన్ ఆరోపించింది.

**న్యూక్లియర్ ముప్పు ఉందని ముందే పసిగట్టి..**

ఇరాన్ నుంచి న్యూక్లియర్ ముప్పు ఉందని ముందే పసిగట్టిన ఇజ్రాయెల్ శత్రు వ్యూహాలను మొగ్గలోనే తుంచేసే ప్రయత్నం చేస్తోంది. టెహ్రాన్ న్యూక్లియర్ విభాగానికి చెందిన కీలక అధికారులను పక్కా వ్యూహంతో హతమారుస్తోంది. ఈ క్రమంలోనే నవంబరు 2020లో మోసిన్ ఫక్రిజాదేహ్ అనే శాస్త్రవేత్తను హతమార్చింది. తర్వాతి కాలంలో నటాంజ్ న్యూక్లియర్ కేంద్రంలో పనిచేసిన మొస్తఫా రోషన్‌తోపాటు ఇరాన్ న్యూక్లియర్ సొసైటీ వ్యవస్థాపకుడు మజిద్, ప్రొఫెసర్ ఆలీ మహమ్మది లాంటి కీలక వ్యక్తులను ఇజ్రాయెల్ హతమార్చింది.

దక్షిణ టెహ్రాన్‌లోని నటాంజ్ న్యూక్లియర్ కాంప్లెక్స్‌పై పలు మార్లు విధ్వంసానికి పాల్పడినట్లు ఇజ్రాయెల్‌పై ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలోనే 2021 ఏప్రిల్ 11 ఇక్కడ చిన్నపాటి పేలుడు సంభవించినట్లు ఇరాన్ చెబుతోంది. అంతేకాకుండా జూలై 2020, సెప్టెంబరు 2010లోనూ ఇజ్రాయెల్ విధ్వంసం సృష్టించేందుకు ప్రయత్నించినట్లు ఇరాన్ ఆరోపిస్తోంది.

**చమురు రవాణా నౌకలే లక్ష్యంగా..**

చమురు ఎగుమతులు ఇరాన్‌కు ప్రధాన వాణిజ్యం. ఆ దేశాభివృద్ధిలో ఇదే కీలకం. దానిని దెబ్బతీసేందుకు ఇజ్రాయెల్ పలుమార్లు ప్రయత్నించినట్లు ఆరోపణలు ఉన్నాయి. 2019లో సిరాయాకు వెళ్తున్న పదులకొద్దీ రవాణా నౌకలను ధ్వంసం చేసేందుకు సముద్ర గర్భంలో ఇజ్రాయెల్ మందుపాతరలు అమర్చినట్లు ఇరాన్ ఆరోపించింది. అయితే, ముందే గుర్తించడంతో భారీ ప్రమాదం తప్పిందని అప్పట్లో వెల్లడించింది. దీనిపై 2021 మార్చిలో వాల్‌స్ట్రీట్ జర్నల్‌లో కథనం కూడా ప్రచురితమైంది. ఆ తర్వాత నావికా విధ్వంసాలకు పాల్పడుతోంది మీరంటే మీరేనంటూ ఇజ్రాయెల్,ఇరాన్ పరస్పరం విమర్శలు గుప్పించుకున్నాయి.

**ప్రత్యక్ష యుద్ధం ప్రారంభం..** ఇరుదేశాల మధ్య ఎంత శత్రుత్వమున్నప్పటికీ.. ఇప్పటి వరకు ఈ రెండు దేశాలు ప్రత్యక్ష యుద్ధంలోకి అడుగుపెట్టలేదు. తాజాగా పరస్పరం కవ్వింపు చర్యలకు పాల్పడం వైమానిక దాడులకు దిగడంతో పశ్చిమాసియాలో భయానక పరిస్థితులు నెలకొన్నాయి. తమ దేశంపై ఇరాన్ తొలుత క్షిపణి దాడులకు దిగడం వల్లే.. వైమానిక దాడులు చేశామని ఇజ్రాయెల్ చెబుతోంది.

# ఐదుగురు ప్లేయర్లకు షాక్




## షమీ నుండి దూబే వరకూ ఔట్

## ఆస్ట్రేలియా టూర్‌కు టీమిండియా ఖరారు

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా టూర్‌లు టీమిండియా ప్లేయర్ల పీకకు చుట్టుకుంది. ఈ టూర్‌లో పాల్గొనే టీమిండియాలో పలువురు స్టార్లకు సైతం స్థానం దక్కలేదు. ఈ విధంగా ఆస్ట్రేలియా సిరీస్, దక్షిణాఫ్రికాతో జరిగే టీ20 సిరీస్‌కు టూర్‌లో పాల్గొనే భారత్ జట్టులో 5 గురు ప్లేయర్లను తొలగించి, వారి స్థానంలో యువ ఆటగాళ్లకు అవకాశం కల్పిస్తూ భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. ఈ రెండు జట్లలోనూ కొందరు కీలక ఆటగాళ్లకు అవకాశం ఇవ్వలేదు.

ప్రస్తుతం మహ్మద్ షమీ నుండి శివమ్ దూబే వరకూ ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికాతో తలపడే జట్లలో స్థానం కల్పించకుండా పక్కనపెట్టింది. స్టార్ బౌలర్ మహ్మద్ షమీ ఆస్ట్రేలియా టూర్‌కు వస్తాడని అనుకున్నారు. అయితే టీమిండియా జట్టులో షమీ దూరమయ్యాడు. మోకాలి గాయంపై సెలక్టర్లు ఎలాంటి రిస్క్ తీసుకోలేదు. ఏడాది పాటు టీమిండియాకు దూరంగా ఉన్నాడు. ఆయన స్థానంలో ప్రసిద్ కృష్ణకు అవకాశం దక్కింది. అలాగే కుల్దీప్ యాదవ్ ఆస్ట్రేలియా పర్యటన కోసం టీమిండియా జట్టులో భాగం కాలేకపోయాడు. న్యూజిలాండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో అద్భుత ప్రదర్శన చేశాడు.

న్యూజిలాండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్ ముగిసిన తర్వాత ఎడమకాలు పైభాగంలో సమస్య తలెత్తింది. ఇది దీర్ఘకాలికంగా కొనసాగుతూనే ఉంది. ఈ నేపథ్యంలో అతడిని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌కు సూచించడంతో ఆస్ట్రేలియా పర్యటనకు ఎంపిక చేయడానికి కుల్దీప్ అందుబాటులో రాలేదు. ఇక దక్షిణాఫ్రికాతో జరిగే టీ20 సిరీస్‌కు తుఫాన్ ఆల్ రౌండర్ శివమ్ దూబే ఔటయ్యాడు. గాయం కారణంగా బంగ్లాదేశ్‌తో జరిగిన టీ20 సిరీస్‌కు కూడా దూరమయ్యాడు. దూబే ఇంకా పూర్తి ఫిట్‌గా లేదు.

అలాగే యువ బ్యాట్స్‌మెన్ రియాన్ పరాగ్ కూడా దక్షిణాఫ్రికాతో జరగనున్న టీ20 సిరీస్‌లో స్థానం దక్కలేదు. భుజం గాయం కారణంగా భారత్ క్రికెట్ బోర్డు అతడిని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌కు సిఫార్సు చేసింది. ఇక టీమిండియా ఫాస్ట్ బౌలర్ మయాంక్‌యాదవ్ కూడా గాయం కారణంగా సిరీస్ నుండి వైదొలగాడు. బంగ్లాదేశ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో మయాంక్ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. కానీ గాయం కారణంగా ఈ అకాశాన్ని కోల్పోయాడు.

**ఆస్ట్రేలియా సిరీస్‌లో పాల్గొనే టీమిండియా**

రోహిత్‌శర్మ (కెప్టెన్), జస్ప్రిత్ బుమ్రా (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, అభిమన్యు ఈశ్వరన్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, కెఎల్ రాహుల్, రిషబ్ పంత్ (వికెట్ కీపర్), సర్ఫరాజ్ ఖాన్, ధృవ్ జురెల్ (వికెట్ కీపర్), ఆర్ అశ్విన్, ఆర్ జడేజా, మహ్మద్ సిరాజ్, ఆకాష్ దీప్, ప్రసిద్ధ్ కృష్ణ, హర్షిత్ రాణా, నితీస్ కుమార్‌రెడ్డి, వాషింగ్టన్ సుందర్.

**దక్షిణాఫ్రికా టీ20కు భారత్ జట్టు**

సూర్య కుమార్‌యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజు శాంసన్ (వికెట్ కీపర్), రింకూ సింగ్, తిలక్ వర్మ, జితేష్ శర్మ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, రమణదీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్, అర్షదీప్ షింగ్, విజయకుమార్ వైషాక్, అవేష్, యష్ దయాళ్.




## టీమిండియా ఘోర పరాజయం

### 113 పరుగుల తేడాతో ఓటమి

### టెస్ట్ సిరీస్ న్యూజిలాండ్ సొంతం

**న్యూఢిల్లీ:** స్వంతగడ్డ మీద టీమిండియాకు న్యూజిలాండ్ చేతిలో ఘోర పరాజయం ఎదురైంది. పుణే వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన రెండో టెస్టులో 113 పరుగుల తేడాతో టీమిండియా ఓటమి పాలైంది. దీంతో మరో మ్యాచ్ మిగిలి ఉండగానే మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 2-0 తేడాతో భారత్ కోల్పోయి, న్యూజిలాండ్ సొంతం చేసుకుంది. 359 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా 245 పరుగులకే ఆలౌట్ అయింది. మరోసారి న్యూజిలాండ్ స్పిన్నర్లు టీమిండియా బ్యాటర్లకు చుక్కలు చూపించారు. ముఖ్యంగా మిచెల్ శాంట్నర్ రెండో ఇన్నింగ్స్‌లో కూడా 6 వికెట్లు పడగొట్టి టీమిండియా పతనాన్ని శాసించాడు అతడితో పాటు, అజాజ్ పటేల్ 2 వికెట్లు, ఫిలిఫ్స్ 1 వికెట్‌ను దక్కించుకున్నారు. భారత్ బ్యాటర్లలో యశస్వి జైస్వాల్ 77 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. మిగిలిన బ్యాటర్లంతా దారుణంగా విఫమయ్యారు. అంతకు ముందుకు న్యూజిలాండ్ తమ రెండో ఇన్నింగ్స్‌లో 232 పరుగలకు ఆటౌట్ అయింది. న్యూజిలాండ్ సెకండ్ ఇన్నింగ్స్‌లో కెప్టెన్ టామ్ లాథమ్ 86 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో తొలి ఇన్నింగ్స్‌లో లభించిన 103 పరుగుల ఆధిక్యాన్ని జోడించి భారత్ ముందు 359 పరుగుల లక్ష్యాన్ని న్యూజిలాండ్ ఉంచింది ఈ భారీ లక్ష్యాన్ని ఛేదించడంలో రోహిత్ శర్మ సేన చతికిలపడింది. కాగా ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో భారత్ బ్యాటర్లు దారుణ ప్రదర్శన కనపరిచారు. మొదటి ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ స్పిన్నర్ల ధాటికి టీమిండియా కేవలం 156 పరుగులకే కుప్పకూలింఇ. తొలి ఇన్నింగ్స్‌లో శాంట్నర్ 7 వికెట్లతో సత్తా చాటాడు. ఓవరాల్‌గా పుణే టెస్టులో 13 వికెట్లు పడగొట్టిన శాంట్నర్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. కాగా ఈ రెండో టెస్టు మ్యాచ్‌కు సంబంధించి న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 259 పరుగులు చేయగా, టీమిండియా 156 పరుగులు చేసింది. రెండో ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ 255 పరుగులు చేయగా, టీమిండియా 245 పరుగులు చేసింది. ఫలితంగా 113 పరుగుల తేడాతో టీమిండియా ఓటమి పాలైంది. ఇక ఇరు జట్ల మధ్య మూడో టెస్టు నవంబరు 1వ తేదీ నుండి వాంఖడే సేడియం వేదికగా జరగనుంది.

## ఎమర్జింగ్ ఆసియా కప్‌లో.. ముగిసిన భారత్ ప్రయాణం

### అఫ్ఘాన్ చేతిలో 20 పరుగుల తేడాతో ఓటమి

**న్యూఢిల్లీ:** ఎమర్జింగ్ ఆసియా కప్-2024లో భారత్ జట్టు ప్రయాణం ముగిసింది. అల్‌ఎమరత్ వేదికగా ఆఫ్ఘనిస్థాన్-ఎతో జరిగిన రెండో సెమీ ఫైనల్లో 20 పరుగుల తేడాతో భార్-ఎ జట్టు ఓటమిని చవిచూసింది. 207 పరుగులు భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 186 పరుగులు మాత్రమే చేయగలిగింది. భారత్ బ్యాటర్లలో రమణ్‌దీప్ సింగ్ 64 పరుగులతో ఆఖరి వరకూ పోరాడినప్పటికీ జట్టును మాత్రం గెలిపించలేకపోయాడు. రమణ్‌దీప్, బదోని 31 పరుగులు చేయడం మినహా మిగిలినవారెవరూ చెప్పుకోదగ్గ ప్రదర్శన చేయలేకపోయారు. ఆఫ్ఘనిస్థాన్ బౌలర్లలో ముజన్‌ఫర్ 2 వికెట్లు, రహమన్ 2 వికెట్లు దక్కించుకున్నారు. ఇక తొలుత బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘనిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 206 పరుగుల భారీ స్కోర్ సాధించింది. ఆఫ్ఘనిస్థాన్ బ్యాటర్లలో సెదిఖుల్లా 52 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్స్‌లతో 83 పరుగులు, జుబైద్ 41 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్స్‌లతో 64 పరుగలు చేసి అద్భుతమైన హాఫ్ సెంచరీలతో చెలరేగారు. భారత్ బౌలర్లలో రసిఖ్‌దార్ సలామ్ 3 వికెట్టు పడగొట్టగా, అకిబ్ ఖాన్ ఒక వికెట్ సాధించాడు.

## పాకిస్థాన్‌కే టెస్ట్ సిరీస్




### 9 వికెట్ల తేడాతో ఇంగ్లండ్ ఓటమి


**న్యూఢిల్లీ:** స్వదేశంలో ఇంగ్లండ్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌ను పాకిస్థాన్ 2-1 తేడాతో కైవసం చేసుకుంది. రావల్పిండి వేదికగా జరిగిన నిర్ణయాత్మక మూడో టెస్టులో పాకిస్థాన్ 9 వికెట్ల తేడాతో పర్యాటక జట్టుపై ఘన విజయం సాధించింది. పాక్ గెలుపులో ఆ జట్టు స్పిన్నర్లు ప్రధాన పాత్ర పోషించారు. ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ కోల్పోయిన 20 వికెట్లను పాక్ స్పిన్నర్లే పడగొట్టారు. పాక్ స్పిన్నర్లలో సాజిద్ ఖాన్ 10 వికెట్లు పడగొట్టగా, నౌమన్ అలీ 9 వికెట్లు, జహీద్ మెహీద్ మెహమూద్ 1 వికెట్ దక్కించుకున్నాడు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 267 పరుగులకు ఆలౌట్ అయింది. బెన్ డకెట్ 52 పరుగులు, జేమీ స్మిత్ 89 పరుగులతో అర్ధ సెంచరీలు చేసి రాణించారు. అనంతరం బరిలోకి దిగిన పాకిస్తాన్ తొలి ఇన్నింగ్స్‌లో 344 పరుగులకు ఆలౌట్ అయింది. సౌద్ షకీల్‌సూపర్ సెంచరీతో 134 పరుగులు చేసి పాకిస్థాన్‌కు గౌరవప్రదమైన స్కోరు అందించాడు. ఆఖర్లో నౌమన్ అలీ 45 పరుగులు, సాజిత్ ఖాన్ 48 పరుగులతో నాటౌట్‌గా ఓ మోస్తరు ఇన్నింగ్స్‌లతో ఆకట్టుకున్నారు. ఇంగ్లండ్ బౌలర్లలో రెహాన్ అహ్మద్ 4 వికెట్లు, షోయబ్ బషీర్ 3 వికెట్లు, అడ్కిన్సన్ 2 వికెట్లు, జాక్ లీచ్ 1 వికెట్ పడగొట్టారు. 77 పరుగులు వెనకబడి రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్ నౌమన్ అలీ 6/42, సాజిద్ ఖాన్ 4/69 దెబ్బకు 112 పరుగులకే కుప్పకూలింది. ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లో జో రూట్ 33 పరుగులు చేసి టాప్ స్కోర్‌గా నిలిచాడు. అనంతరం 36 పరుగుల నామమాత్రపు లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన పాకిస్థాన్ 3.1 ఓవర్లలో వికెట్ మాత్రమే కోల్పోయి విజయతీరాలకు చేరింది.

## టెన్నిస్ టోర్నీలో భారత్ ఓటమి

**న్యూఢిల్లీ:** స్విస్ ఇండోర్స్ ఓపెన్ అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఎటిపి)-500 టెన్నిస్ టోర్నీలో భారత్‌కు నిరాశేఎదురైంది. ఈ టెన్నిస్ టోర్నీలో భారత్‌కు చెందిన యూకీ బాంబ్రీ-ఫ్రాన్స్‌కు చెందిన అల్బానో ఒలివెట్టి జోడీ కథముగిసింది. పురుషుల డబుల్స్ క్వార్టర్ ఫైనల్లో కూకీ బాంబ్రీ-ఒలివెట్టి ద్వయం 6-4, 5-7, 6-10తో బ్రిన్‌కు చెందిన జేమీ ముర్రే-ఆస్ట్రేలియాకు చెందిన జాన్ పీర్స్ జంట చేతిలో పోరాడి ఓటమిపాలైంది. యూకీ-ఒలివెట్టి జోడీకి 19,765 యూరోల (భారత్ కరెన్సీలో 18 లక్షల రూపాయలు) ప్రైజ్‌మనీతో పాటు, 90 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి. తొలి రౌండ్‌లో మొత్తం 7 గ్రాండ్ స్లామ్ డబుల్స్ టైటిల్స్ నెగ్గిన నెదర్లాండ్స్‌కు చెందిన జీన్ జూలియన్ రోజర్-బ్రిటన్‌కు చెందిన జో సాలిస్‌బరీ జంటను బోల్తా కొట్టించిన యూకీ-ఒలివెట్టి ద్వయం క్వార్టర్ ఫైనల్లో మరో సంచలనం సృషించే అవకాశాన్ని చేజార్చుకుంది. 93 నిముషాల పాటు జరిగిన క్వార్టర్ ఫైనల్లో యూకీ-ఒలివెలివెట్టి 14 ఎస్‌లు సంధించి, మూడు డబుల్ ఫాల్ట్‌లు చేశారు. రెండు జోడీలు తమ సర్వీస్‌లను ఒక్కోసారి కోల్పోయాయి. నిర్ణయాక సూపర్ ట్రైబ్రేక్‌లో మాత్రం అపార అనుభవజ్ఞులైన జేమీ ముర్ర-జాన్ ముర్రే పీర్స్ పైచేయి సాధించి విజయాన్ని ఖరారు చేసుకున్నారు. డబుల్స్‌లో ప్రపంచ మాజీ నంబర్ వన్ అయిన 38 ఏళ్ల జెమీ ముర్రే మొత్తం 32 టైటిల్స్ సాధించాడు.

## క్రిప్టోలతో ఆర్థిక స్థిరత్వానికి గండం: శక్తికాంత దాస్

**న్యూఢిల్లీ, అక్టోబరు 26:** క్రిప్టో కరెన్సీపై రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్ ఆందోళన వ్యక్తం చేశారు. క్రిప్టోలతో ఆర్థిక స్థిరత్వానికి పెను ముప్పు ఉందన్నారు. 'పీటర్సన్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఇంటర్నేషనల్ ఎకనామిక్స్' థింక్ ట్యాంక్‌కు హాజరైన ఆయన క్రిప్టోల గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. క్రిప్టోలతో ద్రవ్య లభ్యత, ఆర్థిక స్థిరత్వానికి భారీ ప్రమాదం పొంచిఉందని దాస్ అన్నారు. దీని కారణంగా ఆర్థిక వ్యవస్థలో ద్రవ్య సరఫరాపై కేంద్ర బ్యాంకు నియంత్రణ కోల్పోయే అవకాశం ఉందన్నారు. క్రిప్టోలు ఆర్థిక వ్యవస్థపై ఆధిపత్యాన్ని చెలాయించకూడదని తాను అభిప్రాయ పడుతున్నట్లు చెప్పారు. అందుకే క్రిప్టోను ప్రమాదకరంగా భావిస్తున్నట్లు ఆయన వివరించారు. క్రిప్టోతో కలిగే భారీ నష్టాలను దృష్టిలో ఉంచుకొని ఈ సమస్యపై అంతర్జాతీయ అవగాహన ఉండాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న సెంట్రల్ బ్యాంకులకు ఇది ప్రధాన ఆందోళన అని దాస్ తెలిపారు. క్రిప్టో కరెన్సీల గురించి ప్రశ్నల్ని లేవనెత్తిన మొదటి దేశం భారత్ అని దాస్ పేర్కొన్నారు. భారత్ అధ్యక్షతన జరిగిన జి20 శిఖరాగ్ర సదస్సులో క్రిప్టోపై ఎలా వ్యవహరించాలనే అంశంపై అంతర్జాతీయ అవగాహనను పెంపొందించేందుకు ఒప్పందం జరిగిందని గుర్తుకు తెచ్చారు. క్రిప్టోపై ఆందోళన వ్యక్తం చేసిన మొదటి సెంట్రల్ బ్యాంకుల్లో తమ బ్యాంకు కూడా ఒకటన్నారు. ఆర్థిక వ్యవస్థలో క్రిప్టో ఆధిపత్యం చెలాయిస్తే సెంట్రల్ బ్యాంకు ద్రవ్య వ్యవస్థపై నియంత్రణ కోల్పోతుంది. ఇది ద్రవ్య వ్యవస్థలో అస్థిరతకు దారితీస్తుంది. అంతేకాకుండా ఆర్థిక రంగంపై ప్రభావం చూపుతుంది అని ఆయన అన్నారు. అందుకే ఈ విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు.



## మూరత్ ట్రేడింగ్ టాప్ స్టాక్స్ ఇవే

**ముంబై, అక్టోబరు 26:** దీపావళి పండుగ రాబోతోంది. ఈ రోజున భారతీయులు ఏదైనా కొంటే ముఖ్యంగా బంగారం కొనుగోలు చేస్తే మంచి జరుగుతుందని భావిస్తుంటారు. సాధారణంగా దీపావళి పండుగ నాడు ఏదైనా పని ప్రారంభిస్తే, విజయం వరిస్తుందని భారతీయులు నమ్ముతుంటారు. ఈ క్రమంలోనే స్టాక్ మార్కెట్లో ఆ రోజు ట్రేడింగ్ చేస్తే వచ్చే దీపావళి వరకు లాభాల పంట పడుతుందని విశ్వసిస్తుంటారు. అందుకే దీపావళి పండుగను పురస్కరించుకొని స్టాక్ ఎక్ఛేంజీలు, మూరత్ ట్రేడింగ్ నిర్వహిస్తుంటాయి. ఇది ప్రత్యేక సెషన్ అని చెప్పొచ్చు. ఈ దీపావళి పండుగకు నవంబరు ఒకటో తేదీన మూరత్ ట్రేడింగ్ నిర్వహిస్తామని నేషనల్ స్టాక్ ఎక్ఛేంజీ వెల్లడించింది. ఈ మూరత్ ట్రేడింగ్ సాయంత్రం గంట పాటు జరుగుతుంది. సాధారణంగా మూరత్ ట్రేడింగ్ గంటసేపే ఉన్నప్పటికీ, ఇక్కడ ఫ్లక్చ్యువేషన్స్ తీవ్రంగా ఉంటాయి. లాభనష్టాల మధ్య సూచీలు ఊగిసలాడుతుంటాయి. ఎక్కువగా మూరత్ ట్రేడింగ్‌లో చాలా వరకు కొనుగోళ్లు జరుగుతాయి. కాబట్టి ఎక్కువగా లాభాలే వస్తుంటాయి. ప్రస్తుతం పశ్చిమాసియా దేశాల్లో రాజకీయ, భౌగోళిక ఉద్రిక్తతల నేపథ్యంలో మార్కెట్ ఎలా కదలాడుతోందో చూడాలి. ఇక్కడ గంట సేపు ట్రేడింగ్ ఉన్నా, ఇంట్రాడే 15 నిమిషాల ముందే ముగుస్తుంది. సాయంత్రం 6 గంటలకు సెషన్ ప్రారంభమై 7 గంటల వరకు జరుగుతుంది. ఓపెనింగ్ సెషన్ 5.45-6 మధ్య నిర్వహిస్తారు. కళ్యాణ్ జ్యుయెలర్స్ లిమిటెడ్: బై ప్రైస్ రూ.676, టార్గెట్ ప్రైస్ రూ.846 అంటే ఇక్కడి ధరతో పోలిస్తే యేడాదిలో దాదాపు 25 శాతం లాభాలిస్తుందని అంచనా వేసింది. సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ లిమిటెడ్ బై ప్రైస్ రూ.1461, టార్గెట్ ధర రూ.1845 అంటే ప్రస్తుత ధర కంటే దాదాపు 26శాతం పెరుగుతుందని పేర్కొంది. జెఎస్‌డబ్ల్యూ ఎనర్జీ లిమిటెడ్ బై ప్రైస్ రూ.670, టార్గెట్ ధర రూ.825 ప్రస్తుత ధర కంటే 23శాతం అధికం. ఫెడరల్ బ్యాంకు లిమిటెడ్ బై ప్రైస్ రూ.189, టార్గెట్ ధర రూ.325, ప్రస్తుత ధరతో పోలిస్తే 24శాతం ఎక్కువ. మ్యాన్‌కైండ్ ఫార్మాలిమిటెడ్ బై ప్రైస్ రూ.2,566, టార్గెట్‌ధరరూ.3,158, ప్రస్తుత ధర కంటే 23శాతం అధికం.



## ఆనంద్ గ్రూప్ ఫౌండర్ కన్నుమూత




**ముంబై, అక్టోబరు 26:** ఆనంద్‌గ్రూప్ వ్యవస్థాపకుడు దీప్ సి ఆనంద్ కన్నుమూశారు. 91 యేళ్ల వయసులో శుక్రవారం ఆయన తుది శ్వాస విడిచారు. అక్టోబరు 27న హౌజ్ ఖాన్‌లోనికంపెనీ ప్రధాన కార్యాలయంలో అంతిమ ప్రార్థనలు నిర్వహించనున్నారు. ఆనంద్ సిమ్లాలోని బిషప్ కాటన్ స్కూల్‌లో చదువుకున్నారు. యూకేలోని చిపెన్‌హామ్ కాలేజ్ ఆఫ్‌టెక్నాలజీ నుంచి మెకానికల్ ఇంజినీరింగ్ పట్టా అందుకున్నారు. ముంబైలోని మహీంద్రా అండ్ మహీంద్రాలో ప్లాంట్ మేనేజర్‌గా 1954లో తన కెరీర్‌ను ప్రారంభించారు. ఆనంద్ 27యేళ్ల వయసులో తన మొదటి వ్యాపార వెంచర్, గ్రూప్ ఫ్లాగ్‌షిప్ కంపెనీ గాబ్రియేట్ ఇండియాను ప్రారంభించారు. షాక్ అబ్జార్బర్‌లను తయారు చేసే ఈ కంపెనీని అమెరికాకు చెందిన మేర్‌మాంట్‌కార్పొరేషన్‌తో కలిసిఆయన స్థాపించారు. తర్వాతి దశాబ్దాలలో వివిధ దేశాలకు చెందిన అగ్ర ఆటోమోటివ్ సంస్థలు ఎన్నింటితోనో వ్యాపార సంబంధాలు ఏర్పరచుకున్నారు. ఆనంద్ గ్రూప్ భారతదేశంలోని అనేకసంస్థలకు విస్తృతశ్రేణి ఆటోమోటివ్ భాగాలనుసరఫరా చేస్తుంది. అలాగే తమ ఉత్పత్తులలో ప్రపంచవ్యాప్తంగా ఎగుమతి చేస్తుంది. 2017లో టర్నోవర్ రూ.9వేల కోట్లు.

## ఐపిఒల్లో పెట్టుబడుల వెల్లువ

**ముంబై, అక్టోబరు 26:** దీపావళి 2023 నుంచి 2024 వరకు భారతీయ ప్రైమరీ మార్కెట్‌లో విశేషమైన పెట్టుబడులు వచ్చాయి. సంవత్ 2080 సమయంలో 82 కంపెనీలు ఆకట్టుకునేలా రూ.1.08 లక్షల కోట్లను సమీకరించాయి. ముఖ్యంగా బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు సంబంధించిన ఐపిఒ అధిక స్పందనను పొందింది. బజాజ్ ఫైనాన్స్ రూ.3.2 లక్షల కోట్ల బిడ్‌లను ఆకర్షించింది. సంవత్ 2080 భారతీయ ప్రైమరీ మార్కెట్‌కు బ్లాక్‌బస్టర్ ఇయర్‌గా ఉద్భవించింది. సంవత్సరం ముగిసేలోపు అనేక ప్రారంభ పబ్లిక్ ఆఫర్‌లు సబ్‌స్క్రిప్షన్ కోసం అందుబాటులో ఉన్నందున ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. దక్షిణ కొరియాకు చెందిన వాహన తయారీ సంస్థ హ్యుండాయ్ మోటార్స్ రూ.27వేల కోట్ల పెట్టుబడితో అందరి దృష్టిని ఆకర్షించింది. అదే సమయంలో బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ రూ.6,560 కోట్ల ఆఫర్‌కు బిడ్‌లలో రూ.3.2లక్షల కోట్లను ఆకర్షించింది. ఈ ఐపిఒకు దాదాపు 9 మిలియన్ల దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తుల విషయంలో టాటా టెక్నాలజీస్ పేరిట ఉన్న మునుపటి రికార్డును బద్దలు కొట్టింది. భారతీ హెక్సాకామ్, ఇండియన్ రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (ఐఆర్‌ఇడిఎ), గో డిజిట్ జనరల్ ఇన్సూరెన్స్, బ్రెయిన్‌బీస్ సొల్యూషన్స్ (ఫస్ట్‌క్రై), ఓలా ఎలక్ట్రిక్ మొబిలిటీ, ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్, ప్రీమియర్ ఎనర్జీస్ ఈ యేడాది పబ్లిక్‌కు పెట్టుబడికి అందుబాటులోకి వచ్చాయి. అలాగే అదనంగా వొడాఫోన్ ఐడియా రూ.18వేల కోట్ల విలువైన ఫాలో-ఆన్ పబ్లిక్ ఆఫర్‌ను నిర్వహించింది. నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్, నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ, విశాల్ మెగా మార్ట్, ఎన్‌టిపిసి గ్రీన్ ఎనర్జీ, ఒఎన్‌జిసి గ్రీన్ ఎనర్జీ, సత్లుజ్ జల్ విద్యుత్ నిగమ్, స్విగ్గీ నుంచి ఆశించిన రాబోయే పబ్లిక్ ఆఫర్‌లున్నాయి. అంతేకాకుండా పబ్లిక్ ఆఫర్ల ద్వారా సుమారు రూ.49,889 కోట్లను సమీకరించేందుకు 28 కంపెనీలు ఇప్పటికే సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా నుంచి అనుమతి పొందాయి. ఇదిలా ఉండగా, ప్రైమ్ డేటాబేస్ నుంచి వచ్చిన డేటా ప్రకారం దాదాపు 63 కంపెనీలు ఐపిఒల ద్వారా దాదాపు రూ.90,608 కోట్లను సమీకరించడానికి రెగ్యులేటరీ అనుమతి కోసం వేచి ఉన్నాయి.




## వాణిజ్యం

## రిలయన్స్ బోనస్ షేర్ల రికార్డు తేదీ ప్రకటన

**ముంబై, అక్టోబరు 26:** దేశంలోని ప్రముఖ కంపెనీల్లో ఒకటిగా పేరున్న రిలయన్స్ ఇండస్ట్రీస్ ఏడేళ్ల తర్వాత తన ఇన్వెస్టర్లకు గుడ్‌న్యూస్ చెప్పింది. ఈ దీపావళి పండుగ నేపథ్యంలో ధన్‌తేరాస్‌కు ముందు అక్టోబరు 28న బోనస్ షేర్ల రికార్డు తేదీని ప్రకటించింది. గత ఏడేళ్ల నుంచి కంపెనీ ఎలాంటి బోనస్ షేర్లను ప్రకటించకపోవడంతో ఇన్వెస్టర్లు కొంత నిరాశతో ఉన్నారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్ ధర ఇటీవల భారీగా పడిపోయింది. కేవలం ఈ కంపెనీ అనే కాదు, మార్కెట్ సూచీలు భారీగా నష్టాల బాటపట్టాయి. అక్టోబరు 25తో ముగిసిన ట్రేడింగ్‌లో రిలయన్స్ ఇండస్ట్రీస్ షేరు ధర రూ.2,655.45గా ఉంది. తాజాగా కంపెనీ 1:1 బోనస్ ప్రకటించింది. అంటే డీమ్యాట్‌లో ఒక షేర్ ఉంటే అదంగా మరో షేర్ జమ అవుతుంది. అందుకు అనుగుణంగా షేర్ ధర కూడా సమానంగా డివైడ్ అవుతుంది. ఫలితంగా ధర తగ్గినట్లు కనిపిస్తుంది. ఈ బోనస్‌కు అక్టోబర్ 28న రికార్డు తేదీగా నిర్ణయించారు. ఆ తేదీ లోపు డీమ్యాట్ ఖాతాలో కంపెనీ షేర్లు ఉంటే ఈ బోనస్‌కు అర్హులుగా పరిగణిస్తారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఫార్చ్యూన్ 500కంపెనీ. ఇది ఎనర్జీ, పెట్రోకెమికల్స్, టెక్స్‌టైల్స్, రిటైల్, టెలికమ్యూనికేషన్స్, పునరుత్పాదక ఇంధనం, ఎంటర్‌టైన్‌మెంట్ అండ్ మీడియావంటి విభిన్న రంగాల్లో సేవలందిస్తోంది. 2023-24లో రూ.80వేల కోట్ల ఆదాయం సంపాదించింది. 2024 నాటికి కంపెనీ మార్కెట్ విలువ రూ.17,55,986 కోట్లుగా ఉంది.



## ఐసిఐసిఐ లాభం రూ.11,746 కోట్లు

**ముంబై, అక్టోబరు 26:** ప్రైవేట్ రంగానికి చెందిన ఐసిఐసిఐ బ్యాంకు త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో స్టాండలోన్ పద్ధతిలో బ్యాంకు లాభం రూ.11,746 కోట్లుగా నమోదైంది. గతేడాది ఇదే సమయంలో నమోదైన రూ.10,261 కోట్లతో పోలిస్తే 14.5శాతం వృద్ధి చెందింది. మొత్తం ఆదాయం రూ.40,697 కోట్ల నుంచి రూ.47,714 కోట్లకు చేరినట్లు బ్యాంకు తెలిపింది. సమీక్షా త్రైమాసికంలో వడ్డీ ద్వారా వచ్చే ఆదాయం రూ.34,920 కోట్ల నుంచి రూ.40,537 కోట్లకు చేరింది. ఇక నికర వడ్డీ ఆదాయం 9.5శాతం పెరిగి రూ.18,308 కోట్ల నుంచి రూ.20,048 కోట్లకు చేరినట్లు ఐసిఐసిఐ బ్యాంకు తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. స్థూల నిరర్ధక ఆస్తులు 1.97 శాతానికి తగ్గాయని పేర్కొంది. గతేడాది ఇదే త్రైమాసికంలో ఈ ఆస్తులు 2.48శాతంగా ఉండేవి. నికర నిరర్ధక ఆస్తులు 0.43శాతం నుంచి 0.42శాతానికి చేరాయని వెల్లడించింది.

## రాధికా గుప్తాకు షాకిచ్చిన సెబి

**ముంబై, అక్టోబరు 26:** ఎడెల్వీస్ అసెట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ సిఇఒ రాధికా గుప్తాకు మార్కెట్స్ రెగ్యులేటర్ సెబి షాకిచ్చింది. మ్యూచువల్ ఫండ్ నిబంధనలను ఉల్లంఘించినందుకు కంపెనీతో పాటు దాని సిఇఒ రాధికా గుప్తా, ఫండ్ మేనేజర్ త్రిదీప్ భట్టాచార్యపై మొత్తం రూ.16 లక్షల జరిమానా విధించింది. సెబి విడుదల చేసిన ఆదేశాల ప్రకారం, మొత్తం రూ.16 లక్షల జరిమానాలో విడిగా ఎడెల్వీస్ అసెట్ మేనేజ్‌మెంట్‌పై రూ.8 లక్షలు, సిఇఒ రాధికా గుప్తా, ఫండ్ మేనేజర్ భట్టాచార్యలకు చెరో రూ.4లక్షలు చొప్పున జరిమానా విధించింది. ఈ పెనాల్టీలను 45 రోజుల్లోగా చెల్లించాలని సెబి ఆదేశించింది. ఫోకస్డ్ ఫండ్స్ స్పష్టంగా ఉంటున్నాయా, లేదా అనే దానిపై సెబి పరిశ్రమ వ్యాప్త సమీక్ష చేపట్టింది. ఇందులో ఎడెల్వీస్ ఫోకస్డ్ ఈక్విటీ ఫండ్ 88 రోజులలో గరిష్టంగా 30 స్టాక్‌లలో పెట్టుబడి పెట్టే ఓపెన్ ఎండెడ్ ఈక్విటీ పథకం నిబంధనను ఉల్లంఘించినట్లు సెబి గుర్తించింది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.